19-5Pg1exHMNWJQE.qxd:19-5Pg1exHMNWJQE.qxd 01/01/01 7:25 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
Published from Guntur,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
19-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 109 పేజీలు: 10+2 వెల: 8.00

**హర్యానాలో బస్సు దగ్ధం 10 మంది మృతి**

**కొత్త ఎంపీల స్వాగతానికి పార్లమెంటులో ఏర్పాట్లు**

5లో

# వడివడిగా సిట్ దర్యాప్తు

## క్షేత్రస్థాయికి తరలి వెళ్లిన టీమ్ సభ్యులు

## పోల్ అల్లర్లపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, సిసి టివి ఫుటేజీల పరిశీలన

## డిజిపితో సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ భేటీ

## రెండు రోజుల్లో పురోగతి సాధిస్తాం: బ్రిజ్‌లాల్



**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఎన్నికల పోలింగ్ తరువాత రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చెలరేగిన అల్లర్లు, హింసాకాండలపై దర్యాప్తు చేయడానికి నియమించిన సిట్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభించింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో శుక్రవారం రాత్రి సమయంలో వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. శనివారం ఉదయం కమిటీలోని 13 మంది అధికారులు సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్‌కు రిపోర్టు చేశారు. దర్యాప్తుపై సమీక్ష నిర్వహించిన తరువాత మూడు బృందాలుగా విడిపోయి మాచర్ల, తిరుపతి, తాడిపత్రికి తరలివెళ్లాయి. అనంతరం సిట్ చీఫ్ బ్రిజ్‌లాల్ రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్తతో భేటీ అయ్యారు. ఎన్నికల సమయంలోను, ఆ తరువాత జరిగిన ఘటన గురంచి సుధీర్ఘంగా చర్చించారు.

దర్యాప్తు కొనసాగించే విధానం, ఏయే అంశాలపై దృష్టి సారించాలి అన్న అంశాలపై ప్రధానంగా సమీక్షించారు. ఒక పథకం ప్రకారం ఈ దాడులు జరిగాయని, ఇందులో కీలక వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వెంటనే అరెస్టులు చేయాలని సిట్ చీఫ్ బ్రిజ్‌లాల్‌కు డిజిపి గుప్తా ఆదేశించారు. ఇందులో పోలీసుల వైఫల్యంపై కూడా సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక అందించాలని సూచించారు. కాగా ఎప్పటికప్పుడు దర్యాప్తుకు సంబంధించిన నివేదికలను ఎన్నికల కమిషన్‌కు ఇవ్వడానికి రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బ్రిజ్‌లాల్ మాట్లాడుతూ సిట్ అధికారులు క్లూస్ టీమ్, ఇతర ప్రత్యేక బృందాల సహకారం తీసుకుని దర్యాప్తు చేస్తారని వివరించారు. ఘటనలకు సంబంధించి ఆయా పోలీసు స్టేషన్లలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను పరిశీలించడంతో పాటు అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో ఉన్న సిసి టివిలు ఫుటేజీలను సేకరించి నిందితులను గుర్తిస్తామని ఆయనఅన్నారు. రెండు రోజుల్లోగా ఈ అల్లర్లకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించి డిజిపికి, ఎన్నికల కమిషన్‌కు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి అల్లర్లు జరిగిన ప్రాంతాలకు తరలివెళ్లారని ఆయన వివరించారు.

సిట్ అధికారులు తాడిపత్రి, మాచర్ల, గురజాల, నరసరావుపేట, సత్తెనపల్లి, తిరుపతి, కారంపూడి తదితర ప్రాంతాలకు తరలివెళ్లారు. ఆయా జిల్లా ఉన్నతాధికారులతో సమావేశమై ప్రాథమిక వివరాలు సేకరించారు. ముఖ్యంగా అల్లర్ల సమయంలో నమోదైన ఎఫ్ఐఆర్‌లను పరి

>>2



శనివారం విశాఖలో ఇవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న సిఇఒ ముకేష్‌కుమార్ మీనా

## స్ట్రాంగ్‌రూంల వద్ద భద్రతను

# పరిశీలించిన సిఇఒ

## కలెక్టర్, పోలీసు కమిషనర్‌తో కలిసి తనిఖీలు

**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త:** ఇవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఎయు ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాట్లు చేసిన ఇవిఎంల స్ట్రాంగ్‌రూమ్‌లను జిల్లా ఎన్నికల

>>2



లట్కర్ శ్రీకేశ్ బాలాజీ



హర్షవర్ధన్



గౌతమిశాలిని



మల్లికా గార్గ్

## కొత్త కలెక్టర్, ఎస్పీలను

# నియమించిన ఇసి

## పల్నాడు కలెక్టర్ : లట్కర్ శ్రీకేశ్ బాలాజీ

## తిరుపతి, అనంతపురం, పల్నాడు ఎస్పీలుగా హర్షవర్ధన్, గౌతమి శాలిని, మల్లికా గార్గ్

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బదిలీ అయిన ఐఎఎస్.ఐపిఎస్ అధికారుల స్థానే కొత్తవారు నియమితులయ్యారు. ఎపిలో ఎన్నికల పోలింగ్ అనంతరం చోటు చేసుకున్న అవాంఛనీయ పరిస్థితులు నియంత్రించడంలో విఫలమయ్యారనే అభియోగంపై పల్నాడు జిల్లా కలెక్టర్‌తో తిరుపతి, అనంతపురం.పల్నాడు కలెక్టర్లును వారి విధులకు దూరంగా పెట్టింది.వారి స్థానే కొత్త వారిని నియమించేందుకు ప్రతిపాదనలను పంపాలను ఎపి ప్రభుత్వాన్ని ఇసి ఆదేశించింది.

ప్రభుత్వం ప్రతిపాదించిన ఫ్యానల్స్‌ను పరిశీలించిన తరువాత పల్నాడు జిల్లా కలెక్టరుగా లట్కర్‌శ్రీకేశ్ బాలాజీని, పల్నాడు ఎస్పీగా మల్లికా గార్గ్, తిరుపతి ఎస్పీగా హర్షవర్దన్, అనంతపురం ఎస్పీగా గౌతమి సాలిని నియమించింది.ఏపీలో పోలింగ్ రోజు,ఆ తరువాతి రోజుల్లో చెలరేగిన హింసాత్మక అంశాలను కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా తప్పుబట్టింది. అసహనం వ్యక్తం చేసింది. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి. డిజిపి హరీష్‌కుమార్ గుప్తాలతో బేటీ తరువాత వారి నివేదికలను అనుసరించి మూడు జిల్లాల ఉన్నతాధికారులను బదిలీ చేసి,వారిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది.

ఇక బదిలీ చేసిన పలువురు డీఎస్పీ, డిసిపి, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల స్థానే కొత్త వారి నియామకానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది.ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ కావాల్సి ఉంది.



## లండన్‌లో

# సిఎం జగన్

## విజయవాడ ఎయిర్‌పోర్టులో అనుమానాస్పదుని అరెస్టు

**విజయవాడ,మే 18, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ ముగియడంతో విదేశీ పర్యటనకు వెళ్లారు వైఎస్సార్సీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిన్న అర్ధరాత్రి కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ (గన్నవరం ఎయిర్‌పోర్ట్) నుంచి బయల్దేరి వెళ్లారు. ఆయన ఇప్పటికే లండన్ చేరుకున్నారు.ఆయనకు అక్కడి ఎన్‌ఆర్ఐ వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.అయితే లండన్ పర్యటనకు వెళ్తున్న సిఎం వైఎస్ జగన్‌కు గన్నవరం ఎయిర్ పోర్ట్‌లో మంత్రులు జోగి రమేష్, కొట్టు సత్య నారాయణ, ఎంపీ నందిగం సురేష్, చెవిరెడ్డి, సామినేని ఉదయభాను, మల్లాది విష్ణు తదితర వైఎస్సార్సీ నేతలు సెండాఫ్ ఇచ్చారు. ఈ నెల 31వ తేదీ తిరిగి

>>2

# అనుమానితులపై నిఘా

- ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో పాత నేరస్తులపై వల: డిజిపి
- విధిగా వాహనాల తనిఖీ
- ఇసి ఆదేశాలతో గట్టి చర్యలు తీసుకున్న పోలీసు యంత్రాంగం



**విజయవాడ, మే18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు,రౌడీ షీటర్లు,అనుమానితులపై నిఘా పెట్టాలని ఎపి డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేసారు.ప్రతి స్టేషను పరిధిలోను గత సార్వత్రిక ఎన్నికల సందర్భంలో నేరాలకు పాల్పడిన వారిని విచారించాలని ఆదేశించారు. అవసరం అనుకుంటే వారిని బైండోవర్ చేయడం, అదుపులోకి తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఎక్కడైనా ప్రజలను రెచ్చగొట్టేరీతిలో వ్యవహరిస్తున్నారనే అభియోగాలు వస్తే, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సామాజిక సున్నిత పరిస్థితులకు కారణమవుతారను కుంటే వారిని గృహనిర్భందం చేయాలని ఆదేశించారు.

ఎక్కడా గుంపులు,గుంపులు జనం కూడి వున్న అక్కడి నుంచి వారిని పంపించి వేయాలని ఆదేశించారు.నగరాలు,పట్టణాల్లో రద్దీగా ఉండే ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో గతంలో తారస పడని,అనుమానస్పద ప్రవర్తన కలిగిన వారు కన్పిస్తే వారిపై దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఎపిలో ఎన్నికల పోలింగ్ తేదీ.తరువాత రోజుల పరిణామాలపై ఎపి పోలీసు సీరియస్‌గా ఉంది.ఇప్పటికే ఇంచుమించు గత వారం రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వంపైన,పోలీసు వ్యవస్థపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలకు సమన్లు ఇచ్చింది.వారిని ఢిల్లీకి పిలిపించి ప్రత్యక్ష వివరణ తీసుకుంది. పల్నాడు,తిరుపతి జిల్లాల్లో ఐఎఎస్,ఐపిఎస్ అధికారులతో పాటు పలువురిపై చర్యలు తీసుకుంది.అంతేకాకుండా ఇసి ఆదేశాలకు అనుగుణంగా డిజిపి అల్లర్లపై సిట్‌ను నియమించారు.పల్నాడు జిల్లా 144వ ఐపిసి సెక్షన్ కొనసాగుతుంది. గురజాల నియోజకవర్గంలో 192 మందిపై కేసులు నమోదు చేసారు.

కేసునుపల్లి.నడికుడి,ఇరికెపల్లి,మాదినపాడు,దాచేపల్లి, ముత్యాలంపాడు గ్రామాల్లో గొడవలు జరిగాయి. దాచేపల్లిల్లో 70మందిపై కేసులు నమోదు చేసారు.గురజాల మండలంలోని చర్లగుడిపాడు, దైద గ్రామాల్లో గొడవలు జరిగాయి. మాచవరం మండలంలో 45 మంది మీద కేసులు నమోదయ్యాయి.పిడుగు రాళ్ల మండల పరిధిలోని పెద్ద అగ్రహారం, కరాలపాడు, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో మొత్తం 67మందిపై సెక్షన్ 307,324,323 కింద కేసులు నమోదు చేసారు. సత్తెనపల్లి నియోజకవర్గం పరిధిలో 34 మందివి కేసులు నమోదు చేసారు.

అనంతపురం జిల్లాల్లో అల్లరు అధికంగా జరిగాయి.ఈ పరిస్థితుల నడుమ డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఎక్కడిక్కడ పోలీసు భద్రతను పెంచుతున్నారు. ఇసి ఆదేశాల మేరకు డిజిపి నియమించిన వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యం లోని సిట్ తిరుపతిలో హింసాత్మక ఘటనలు జరిగిన చోట విచారణ ప్రారంభించింది. డిజిపి రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోను పోలీసు నిఘా,భద్రత చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రతి స్టేషన్ నుంచి ఎప్పటికప్పుడు నివేదికలుండాలని ఆదేశించారు. కొత్తగా తిరుగాడే వాహనాలు, అనుమానం అన్పించిన వాహనాలను తనిఖీచేయా లని డిజిపి ఆదేశించారు.వాహనాల తనిఖీ నిరంతర ప్రక్రియ సాగాలన్నారు.

## మరో నాలుగు రోజులు

# వర్ష సూచన

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాతావరణం చల్లబడింది. రాగల మూడు, నాలుగు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.రాయలసీమను ఆనుకుని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఛత్తీస్ గఢ్ నుంచి కొమోరిన్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి. ఏపీలో కొన్ని ప్రాంతాల్లో వాతావరణం చల్లబడింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి కారణంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తుండడమే అందుకు కారణం. ఇంచుమించు గత రెండు నెలల నుంచి మండుటెండలతో అల్లాడిపోయిన ప్రజలు, గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఓ మోస్తరు వర్షాలతో సేదదీరుతున్నారు. తాజాగా, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ(ఏపీఎస్డీఎంఏ) రాష్ట్రానికి వర్ష సూచన చేసింది. ఏపీలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించింది. రాయలసీమను ఆనుకుని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం కొనసాగుతోంది, అదే సమయంలో ఛత్తీస్ గఢ్ నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి ఉన్నట్టు తెలిపింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రేపు నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు, తిరుపతి, అనతంపురం, అన్నమయ్య, సత్యసాయి. చిత్తూరు, నంద్యాల, వైఎస్సార్ కడప, కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీఎస్డీఎంఏ వివరించింది. కోనసీమ, కృష్ణా, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట, పల్నాడు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# భారీ వర్షాలతో దాళ్వా ధాన్యానికి నష్టాలు

## పొలాల్లో తిరగబడుతున్న కోత మిషన్లు, సంచులు దొరక్క అగచాట్లు

2లో

# అందరి దృష్టి రాయ్‌బరేలిపైనే



శనివారం రాయ్‌బరేలీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ మంత్రి సీతక్క

## అక్కడే మకాంవేసిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు

## ఇంటింటి ప్రచారంలో మంత్రి సీతక్క, విహెచ్

## రాహుల్ నియోజకవర్గంలో రేపే ఎన్నిక

**హైదరాబాద్, మే 18,ప్రభాతవార్త:** దక్షిణ భారత భాషల ప్రభావం,ఉర్దూ,తెలుగు పదబంధాలతో ఉండే హైదరాబాద్ హిందీ అంటే ఉత్తరాది వారికి తెగ ముచ్చట ఇప్పుడు మనోళ్ల రాయబరేలీలో ప్రచారం చేస్తుండటంతో అక్కడి ప్రజలు మన యాసను హైదరాబాద్ బిర్యానీ తింటున్నట్లుగా తెగ ఎంజాయ్ చేస్తున్నారు. 'చిచా' ఇసితాహాను 'ఐసీస్', 'కిరాక్' 'పొట్టి''దేదే' 'నక్కో" వంటి విభిన్న పదబంధాలతో కూడిన వ్యాఖ్య నిర్మాణాలతో రాయ్ బరేలీలో రాహుల్‌గాంధీ ప్రచారంను పరుగులు పెట్టిస్తున్నారు మన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు. రాహుల్ కోసం కిరాక్ (అద్భుతమైన) ప్రచారం కొనసాగిస్తున్నారు. తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగిసినవెంటనే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న రాయబరేలీకి పరుగులు పెట్టి అక్కడ వీధుల్లో ప్రచారం చేస్తూ చెమటోడ్చి శ్రమిస్తున్నారు. రాహుల్‌గాంధీ మే 3న నామినేషన్‌దాఖలు చేయగా ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరైనారు. మే 20న రాయబరేలీలో దిగువసభ సభ్యుడిని ఎన్నుకోవడానికి

>>2



శనివారం గుత్తి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## ఘోర ప్రమాదం

## పెళ్లికొడుకు సహా

# ఆరుగురు దుర్మరణం

## లారీని ఢీకొన్న కారు

## పెళ్లిపనులకు హైదరాబాద్ వెళ్లివస్తుండగా గుత్తి శివారులో దుర్ఘటన

**గుత్తి, మే 18 ప్రభాతవార్త:** వివాహం నిశ్చయమై వచ్చే నెలలో పెళ్లి జరగాల్సి వుంది. పెళ్లి పనుల్లో భాగంగా హైదరాబాద్‌లో షాపింగ్ చేసుకుని ఒక గంటలోపు ఇంటికి చేరుకుంటామన్న ఆ కుటుంబీకులు రెప్పపాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మినహా కుటుంబం యావత్తు మృత్యుపాలైంది. పెళ్లిబాజాలు మోగాల్సిన ఆ ఇంట మృత్యుఘంటికలు మ్రోగాయి. అనంతపురం జిల్లా గుత్తి పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై హైదరాబాద్ నుండి అనంతపురం వస్తున్న కారు డ్రైవర్ నిద్రమత్తు కారణంగా హైదరాబాద్‌కు వెళుతున్న లారీని ఢీ కొనడంతో ఒకే కుటుంబానికి చెందిన అనంతపురం పట్టణవాసులు 6 మంది మృత్యువాతపడగా. డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు.

అనంతపురంకు చెందిన వారు హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కారు డివైడర్ ఎక్కి హైదరాబాద్ వెళుతున్న లారీని ఢీ కొంది. రెప్పపాటులోజరిగిన ఈ ప్రమాదం సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన

>>2




శనివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఇవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్‌రూంలను పరిశీలిస్తున్న సిఇఒ

# పరిశీలించిన సిఇఒ

>> అధికారి కలెక్టర్ డా ఎ మల్లికార్జున, పోలీసు కమిషనర్ డా. ఎ రవిశంకర్‌తో కలిసి శనివారం ఉదయం ఆయన పరిశీలించారు. విశాఖ పార్లమెంటుతో పాటు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను వాటికున్న సీళ్లను సునిశితంగా పరిశీలించారు. అన్ని చోట్ల సిసి కెమెరాలు ఉన్నాయా లేదా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం లాగ్ బుక్‌లో సంతకం చేశారు. మూడెంచల భద్రతను పాటించాలని ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్‌కి సూచించారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించరాదని చెప్పారు.

**శ్రీకాకుళంలో..**

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రత ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా ఆదేశించారు. శ్రీకాకుళంలోని శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్, జిల్లా ఎస్పీ జీఆర్ రాధికలతో కలిసి శనివారం పరిశీలించారు. శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గంతో పాటు ఎనిమిది శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. తలుపులకు వేసిన తాళాలు, తాళాలకున్న సీళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ వద్దని ఆయన ఈ సందర్భంగా జిల్లా అధికారులకు స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, టెక్కలి రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, డిపీవో వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వడివడిగా సిట్ దర్యాప్తు

>> శీలిస్తున్నారు. అల్లర్లకు కారకులైన వ్యక్తులపై ప్రధానంగా దృష్టి సారించారు. అల్లర్ల ప్రాంత స్థానిక పోలీసులు సహకరించారని ఆరోపణలు ఉండటంతో ఆ దిశగా కూడా పరిశీలిస్తున్నారు. స్థానిక పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగా అల్లర్ల సహకారం ఇస్తే వారి వివరాలతో మరో నివేదికను తయారు చేస్తున్నారు. ప్రాథమికంగా ఈ అల్లర్లు జరిగే సమయంలోనూ స్థానిక పోలీసు సకాలంలో స్పందించలేదన్న విషయం సిట్ అధికారుల దృష్టికి వచ్చింది. అదేవిధంగా అల్లర్లు, హింసాకాండ జరిగే పరిస్థితులు ఉన్నాయని ముందుగానే సమాచారం అందినప్పటికీ క్షేత్రస్థాయిలో సీరియస్‌గా తీసుకోలేదని, దీంతో అల్లర్ల కాస్తా హింసాకాండకు దారితీసిందన్న అభిప్రాయానికి సిట్ అధికారులు వచ్చారు. ఎన్నికల ఒక్క కౌంటింగ్ జరిగే వరకు కూడా ఉద్రిక్తతలు కొనసాగే పరిస్థితులు ఉన్నాయని నిఘా వర్గాలు హెచ్చరించడంతో అన్ని జిల్లాల ఎస్పీలకు డిజిపి అప్రమత్తం చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అల్లర్లు జరిగిన పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులను మెమోలు జారీ చేయాలని నిర్ణయించారు. ఈమేరకు కడప ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఇప్పటికే ఒక సిఐకు, ఇయిదుగురు ఎస్ఐలకు ఛార్జి మెమోలు జారీ చేశారు. అదేవిధంగా హింసాత్మక ఘటనలకు పాల్పడటానికి ప్రయత్నించిన రాజకీయ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలపై నిఘా పెంచారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో రెండవ టౌన్ పోలీసు స్టేషన్‌లో సిట్ బృందం దర్యాప్తు చేపట్టింది. స్థానిక పోలీసులతో ఘటనా వివరాలపై ఆరా తీయడంతో పాటు ఎఫ్‌ఐఆర్‌లను పరిశీలించారు. అదేవిధంగా తెలుగుదేశం, వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై కూడా సమీక్ష జరిపారు. అదేవిధంగా ఈ ఘటనల్లో గాయపడిన వారిని, ఘటనాస్థలంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులను విచారించే అవకాశం ఉంది. స్థానికంగా ఉన్న పరిస్థితులను బేరీజు వేయడం ద్వారా ఈ హింసాకాండ ఒక పథకం ప్రకారం జరిగాయా, లేక ఒక్కసారిగా చెలరేగిన ఉద్రిక్తతల వల్ల జరిగాయా అన్న అంశంపై కూడా సిట్ బృందాలు దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 12 మంది ఎమ్మెల్యేలు, కీలక నేతలు గృహనిర్బంధంలో ఉన్నారు. తిరుపతిలో జరిగిన ఘటనలో 13 మంది అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరికొందరిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు నేతలు పుదుచ్చేరికి వెళ్లిపోయినట్లు సమాచారం అందడంతో ప్రత్యేక బృందాలు తరలివెళ్లాయి. ఇప్పటి వరకు 29మంది అధికారులపై ఎన్నికల కమిషన్ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. కొందరిని సస్పెండ్ చేయగా, మరికొందరికి ఎటువంటి బాధ్యతలు కల్పించకుండా హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ప్రస్తుతం సిట్ బృందం క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి రెండు రోజుల్లో నివేదికను సమర్పించనుంది. ఈ నివేదికలో పొందు పరిచిన అంశాలను పరిశీలించిన తరువాత మరికొందరు అధికారులు, సిబ్బందిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



శనివారం ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# లండన్‌లో సిఎం జగన్

>> బెజవాడ చేరుకోనున్నారు సిఎం వైఎస్ జగన్. అయితే, సిఎం జగన్ లండన్ వెళ్లే సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తి అమెరికాలోని వాషింగ్టన్‌కు చెందిన డాక్టర్ తుళ్లూరు లోకేష్‌గా గుర్తించారు. లోకేష్ అమెరికన్ సిటిజన్ షిప్ ఉన్నట్టు కూడా నిర్ధారణకు వచ్చారు పోలీసులు. అయితే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విదేశీ పర్యటనకు సంబంధించిన కొన్ని మెసేజ్‌లు ముందుగానే లోకేష్ పెట్టినట్టు గుర్తించారు. సిఎం జగన్ వెళ్లే సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో లోకేష్ కనపడటంతో అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. అయితే, పోలీసులు గట్టిగా ప్రశ్నించడంతో గుండె పోటు వచ్చిందని లోకేష్ చెప్పినట్లుగా తెలుస్తుండగా ఆ వెంటనే లోకేష్‌ను ఆస్పత్రిలో చేర్చారు పోలీసులు. అయితే, సిఎం జగన్ విదేశీ పర్యటనకు లోకేష్ సంబంధం ఏంటి..ఆ సమయంలో ఎందుకు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చాడు...లోకేష్ సిఎం విదేశీ పర్యటనకు సంబంధించిన మెసేజ్‌లను ఎవరికి పెట్టాడు..తదితర అంశాలను తెలుసుకునే ప్రయత్నాల్లో పోలీసులు ఉన్నారు.

## భారీ వర్షాలతో దాళ్వా ధాన్యానికి నష్టాలు

### పొలాల్లో తిరగబడుతున్న కోత మిషన్లు, సంచులు దొరక్క అగచాట్లు

**ప్రభవార్త : నరసాపురం:** వేసవి సీజన్‌లో రోహిణీ కార్తెకు ముందు భారీ వర్షాలు కురవడంతో దాళ్వా ధాన్యానికి నష్టాలు ఎదురయ్యాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో ఏలూరు జిల్లాల్లో 15శాతం, పశ్చిమలో 20శాతం వరకు ధాన్యం ఇంకా రైతుల ప్రాంతానికి చేరాల్సివుంది కలవ శివారు ప్రాంతాలలో ఇంకా కోతలు కూడా పూర్తికాలేదు. ఆఖరున ఊడ్చిన చేలు కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఈ ఆయకట్టు రైతులు కూడా ధాన్యాన్ని గట్టుకు చేర్చలేక చేర్చిన ధాన్యాన్ని రవాణ చేయటానికి సంచులు అందక ఇబ్బందులు పడుతున్నారు. సగటున 45 నుండి 50 బస్తాలు దిగుబడి వచ్చింది ముందు ఊడ్చిన రైతులు బాగానే గట్టుకు చేరుకున్నారు వారికి ఎకౌంట్‌లోకి ధాన్యం డబ్బులు కూడా పడ్డాయి. ఎటువచ్చి ఆఖరి వరకు వున్నవారికే వర్షం కష్టాలు తెచ్చింది. ఇంతవరకు ఏలూరు జిల్లాలో 2,16,740 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేశారు. దాదాపు 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి రైస్‌మిల్లులకు సెలెక్ట్ చేసి పంపడం జరిగింది. రైతుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు 225.65 కోట్ల రూపాయలు జమచేశారు. భీమవరం జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొనివుంది అయితే ఈ జిల్లాల్లో గోదావరి, సముద్ర పరివాహక ప్రాంతాలలోని మండలాలలో మాత్రం ధాన్యం పూర్తిగా ఒబ్బిడికాలేదు.

వర్షం దెబ్బకు తడిచిన ధాన్యం, రంగు మారిన ధాన్యంతో రైతులు నష్టపోయారు. క్వింటాకు గ్రేడ్1 ధాన్యానికి రూ. 2203 లు గిట్టుబాటు ధరగా ప్రకటించిన పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. పశ్చిమలో 306 రైతు బరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఉపక్రమించారు. జూన్ మొదటి వారానికి గాని రబీలో పండిన ధాన్యం మొత్తం మిల్లులకు చేరదు అయితే అకస్మాత్తుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సతమతమవుతున్నారు.

# దేశంలో మోడీ వేవ్ కనిపిస్తోంది

### బిఆర్ఎస్ నాయకుడు వినోద్‌కుమార్ సంచలన వ్యాఖ్య

**ప్రభవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే18:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ వేళ బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపికి 272 సీట్లు రాకపోతే బిజెపి అగ్రనేతలే మోడీని ప్రధానమంత్రి పదవి దేవుడుకుండా చేస్తారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిన్న ఉత్తర ప్రదేశ్‌లో చేసిన ప్రసంగం చూస్తే మోదీలో ఉన్న ఫ్రస్టేషన్ కనిపిస్తోందని విమర్శించారు. రామ మందిరం కూల్చే దమ్ము ఎవరికైనా ఉంటుందా? అని మాట్లాడుతున్నారు. అంటే ఓడిపోతున్నారని అని తెలిసే మళ్లీ విద్వేశాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. మరోవైపు దేశంలో మోడీ వేవ్ కనిపిస్తోందని.... ఆ ప్రభావం తెలంగాణలో కూడా ఉన్నదని కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటింగ్ బిజెపికి షిఫ్ట్ అయింది. కావాలంటే కరీంనగర్ వచ్చి అడగండి అని సూచించారు. 2019లో పొన్నం ప్రభాకర్‌కు డిపాజిట్ రాలేదు. ఈసారి వెలిశాల రాజేందర్‌రావుకు కూడా డిపాజిట్ పోతుందని అన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులే బిజెపికి ఓటు వేయాలని చెప్పారు. నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని వినోద్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ సమావేశంలోనైనా రైతు సమస్యలను తీసుకోవాలని ఆయన కోరారు. రైతుబంధు పథకం గురించి సమావేశంలో చర్చించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని ప్రధానితో సహా చాలా మంది స్వాగతించారని తెలిపారు. పిఎం కిసాన్ పథకానికి స్ఫూర్తి ఇదే అని పేర్కొన్నారు. రోహిణి కార్తె సమయంలో రైతులు పెట్టుబడి కోసం తిరుగుతారని తెలిపారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పంట కోతల తర్వాత రైతుబంధు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న రైతు భరోసా ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు. రైతు భరోసా అమలు చేసి ఎకరాకు రూ.15వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరి పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇప్పటి వరకు అందించలేదని చెప్పారు.

# అందరి దృష్టి రాయ్‌బరేలిపైనే

>> పోలింగ్ జరగబోతున్నది. లోక్‌సభ ఎన్నికలలో ఓటు వేసిన వెంటనే మాజీ పిసిసి అధ్యక్షుడు వి హనుమంతరావు రాయబరేలీకి వెళ్ళి అక్కడి డిసిసి అధ్యక్షుడు పంకజ్ తివారితో కలిసి పనిచేయడం ప్రారంభించారు. రాయబరేలీలో ప్రియాంక గాంధీ, మల్లికార్జునఖర్గే పాల్గొనే బహిరంగసభ ఏర్పాట్లను మంగళవారం దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రియాంక వెంట బుధవారం ఉంచహార్, నూకడ్ సమావేశాల్లో హనుమంతారావు పాల్గొన్ని దేశానికి మతోన్మాద పార్టీల వల్ల ముప్పు ఉందని రాహుల్ నాయకత్వంకు ఓటు వేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రచారంలో రాయబరేలీ అభ్యర్థి అగ్రనేత రాహుల్ వెంటనే ఉంటున్నారని పనిలో పనిగా అగ్రనేతను ప్రసన్నం చేసుకోవచ్చని పార్టీవర్గాలు చర్చించుకుంటున్నాయి. పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకూడా బుధవారం రాయబరేలీ ప్రచారంకోసం లక్నోకు చేరుకోగా అక్కడి పార్టీ శ్రేణులు స్వాగతంపలికారు. ఆమె వెంటనే రాయబరేలీలో ప్రచారకార్యక్రమంలో నిమగ్నమైపోయారు. ఆమె అక్కడ ప్రచారం చేస్తూనే తెలంగాణలో అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ములుగు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులకు భరోసాను ఇచ్చారు. తడిచిన ప్రతి గింజను కొంటామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె రైతులలో మనోధైర్యం నింపారు. వరిధాన్యం కొనుగోలు వేగం చేయాలని రాయబరేలీ నుంచే అధికారులను ఆదేశించారు. మరోవైపు ఆమె మహిళలను పేదలను కలుస్తు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఆమె ప్రచారసరళి చూసి ఉత్తర ప్రదేశ్ నాయకులు ఆశ్చర్యపోతున్నారు. భావిభారత ప్రధాని రాహుల్‌గాంధీని రాయబరేలిలో గెలిపించడానికి నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లురవి, అచ్చంపేట శాసనసభ్యుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, వనపర్తిసభ్యులు మెగారెడ్డి, గద్వాల జడ్పీచైర్మన్ సరిత, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జీ మధుసూధన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ ఓబిసి నాయకుడు గిరి వర్ధన్‌గౌడ్ ,సీనియర్‌నాయకులు తిరుపతయ్య గురువారం నుంచి అక్కడే బసచేసి ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ సలహదారు ప్రోటోకాల్ ఇంచార్జీ హర్కవేణుగోపాల్ కూడా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయబరేలీ వీధుల్లో ఎక్కడ చూసినా హైదరాబాద్ హింది యాసలో మనోళ్ళు చేసే ప్రచారం ఆకట్టుకొంటున్నది.

# ఆరుగురు దుర్మరణం

>> 6 మంది మృతి చెందారు. వివరాలు ఇలా వున్నాయి. అనంతపురంలోని గుత్తి రోడ్డులో నివాసం వుంటూ, పామిడిలో గుజిరీ వ్యాపారం చేసుకుంటూ షేక్‌అలీసాహెబ్ జీవనం సాగిస్తున్నారు. తన కుమారుడు బ్యాంకు ఉద్యోగి అయిన ఫిరోజ్‌బాషకు వివాహం నిశ్చయమై వచ్చే నెల 26న వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో ఆయన తన కుటుంబసభ్యులతో కలిసి పెళ్లి సామాగ్రి కొనుగోలు కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా బాచుపల్లి శివారు ప్రాంతంలో డ్రైవర్ గౌస్ నిద్రమత్తుకు లోనై కనురెప్ప మూయడంతో వాహనం అదుపుతప్పి డివైడర్ దాటుకుని హైదరాబాద్ వైపు వెళుతున్న లారీని వేగంగా ఢీ కొంది. ఈ సంఘటనలో అలీసాహెబ్ (58)తో పాటు అతని సోదరుని భార్య రెహనాభాను (44), మనవళ్లు ఆహిల్ (6), ఆయాన్ (3), పెళ్లికుమారుడు ఫిరోజ్‌బాష (28)లు దుర్మరణం పాలయ్యారు. డ్రైవింగ్ చేస్తున్న కుటుంబసభ్యుడు మహమ్మద్‌గౌస్ గాయాలు పాలుకావడంతో చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. అతని కోడలు జాహిదా (36) తీవ్రంగా గాయపడి అనంతపురంలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఒకే కుటుంబానికి చెందిన వారు మృత్యుపాలు కావడంతో కుటుంబీకులు శోకసముద్రంలో మునిగిపోయారు. సంఘటనా స్థలాన్ని గుంతకల్లు డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ప్రమాదం సంఘటనపై సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రబీరసూల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**నిజాయితీ చాటుకున్న పోలీసులు :**

రోడ్డు ప్రమాదంలో నుజ్జు అయిన కారులో వున్న 73 వేల రూపాయల నగదు, మరికొన్ని బంగారు ఆభరణాలను పోలీసులు బాధిత కుటుంబానికి అందచేసి తమ నిజాయితీ చాటుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను అనంతపురంకు తరలించేందుకు సహకరించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి, మ.1.51
హస్త రా.3.15
వర్జ్యం ఉ.9.47-11.34
దు.సా.4.53-5.45
శుభసమయం ఉ.7.00-8.00
సా.6.50-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం :** నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభ సాటిగా సాగుతాయి.

**మిథునం:** మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం :** ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**సింహం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**తుల :** స్థిరాస్థి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు తీరతాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కుంభం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:18/05/24

| DAY - SINGAM SERIES Dr No:239 | DAY - KUIL SERIES Dr No:239 |
|---|---|
| 1st Prize Rs.100000/- 581178 | 1st Prize Rs.100000/- 376797 |
| 2nd Prize Rs.7000/- 01453 | 2nd Prize Rs.7000/- 11731 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19656 20377 23083 33767 36489 | 00228 04034 16749 21245 57262 |
| 50262 51949 54411 64161 69839 | 73269 86181 87661 93814 99223 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0947 1550 2294 3373 4043 4615 4948 | 1667 2293 3546 3782 4943 4985 5357 |
| 6976 7600 9137 | 7781 7865 8432 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0203 1166 2871 3522 5055 5988 6403 | 2252 3238 4542 4625 5477 7828 8028 |
| 6515 7167 8074 | 8127 8971 9067 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0170 2141 3620 4711 5640 7599 8630 | 0085 1739 2854 4204 6029 7044 8609 |
| 0231 2182 3663 4770 5654 7712 8650 | 0177 1759 2863 4229 6095 7122 8626 |
| 0256 2214 3784 4835 6912 7800 8723 | 0193 1818 2880 4266 6100 7205 8921 |
| 0330 2267 3848 4872 6968 7835 8941 | 0338 2000 3166 4357 6129 7362 8956 |
| 0360 2322 3850 5054 6993 7968 8965 | 0376 2008 3206 4635 6159 7393 8981 |
| 0618 2334 3918 5073 7228 7971 9142 | 0483 2141 3225 4755 6185 7605 9183 |
| 0824 2595 3954 5164 7230 7980 9294 | 0649 2225 3242 4975 6298 7920 9500 |
| 0867 2615 4211 5180 7293 7999 9361 | 0685 2416 3305 4980 6365 8025 9641 |
| 0986 2687 4313 5181 7424 8002 9444 | 0998 2426 3408 5115 6436 8145 9648 |
| 1187 3020 4321 5217 7431 8016 9726 | 1445 2570 3411 5118 6459 8157 9656 |
| 1475 3044 4363 5238 7480 8047 | 1483 2573 3439 5289 6569 8223 |
| 1547 3116 4506 5336 7539 8137 | 1495 2580 3516 5330 6811 8359 |
| 1858 3190 4588 5453 7549 8146 | 1523 2690 3683 5457 6846 8360 |
| 1895 3454 4597 5510 7564 8372 | 1642 2779 3746 5519 6862 8554 |
| 1965 3474 4647 5547 7590 8522 | 1699 2829 4060 5777 7002 8581 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:18/05/24

| DAY - ROSA SERIES Dr No:239 | DAY - DEAR SERIES Dr No:239 |
|---|---|
| 1st Prize Rs.100000/- 468526 | 1st Prize Rs.100000/- 133145 |
| 2nd Prize Rs.7000/- 72740 | 2nd Prize Rs.7000/- 89893 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19290 24385 34169 36904 40110 | 37667 42545 65159 73512 75101 |
| 54873 57735 73555 88486 90563 | 81853 90040 91247 97745 98499 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1798 1810 1870 3691 4363 5366 6883 | 0205 2550 3434 3833 4949 6006 6557 |
| 8003 9555 9593 | 9259 9475 9880 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1522 3111 4214 5451 5606 6833 7095 | 0070 0766 1063 1492 6643 6668 8022 |
| 9216 9518 9576 | 8596 8630 9775 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0135 1132 2799 4150 6311 7413 9299 | 0331 1662 3022 4872 6238 7337 9146 |
| 0139 1176 2881 4296 6339 7523 9402 | 0400 1712 3156 4992 6291 7557 9414 |
| 0172 1393 3020 4404 6405 7596 9418 | 0409 1854 3157 5058 6292 7592 9490 |
| 0327 1439 3097 4469 6448 7635 9472 | 0482 1901 3262 5100 6327 7868 9587 |
| 0495 1557 3128 4509 6460 7750 9489 | 0559 2104 3482 5201 6329 7944 9685 |
| 0554 1790 3271 4543 6605 7759 9559 | 0589 2174 3535 5244 6345 8186 9740 |
| 0812 1857 3338 5159 6707 7925 9678 | 0700 2181 3637 5477 6413 8443 9761 |
| 0821 1963 3427 5231 6728 8142 9752 | 0888 2411 3935 5575 6641 8465 9785 |
| 0828 1968 3440 5291 6828 8158 9813 | 0977 2501 3939 5599 6739 8566 9860 |
| 0859 2015 3686 5396 6959 8402 9893 | 1193 2522 3965 5739 6781 8583 9979 |
| 0872 2225 3759 5430 7006 8772 | 1213 2632 4046 5741 6837 8640 |
| 0880 2233 3774 5538 7046 8811 | 1220 2683 4393 5760 6885 8794 |
| 0972 2298 3800 5716 7051 8842 | 1475 2714 4496 5785 7101 8819 |
| 1100 2373 4073 6041 7331 8901 | 1494 2765 4532 5942 7296 9005 |
| 1131 2650 4145 6093 7341 9289 | 1595 2891 4570 5943 7328 9132 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:18/05/24

| DAY - THANGAM SERIES Dr No:239 | DAY - VAIRAM SERIES Dr No:98 |
|---|---|
| 1st Prize Rs.100000/- 247969 | 1st Prize Rs.50000/- 672334 |
| 2nd Prize Rs.7000/- 14734 | 2nd Prize Rs.7000/- 19677 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02178 15671 26230 27665 48017 | 21266 28068 35730 53554 54048 |
| 50172 52678 83205 85812 94213 | 60877 69684 82382 86622 93913 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2511 2545 3568 3737 3900 5627 8368 | 1099 2168 2774 3208 3315 3743 4342 |
| 8831 9048 9788 | 4945 6957 7346 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0263 0888 2657 3054 4588 5299 5970 | 0067 0273 2303 2617 3210 4574 5418 |
| 8367 9855 9996 | 6216 7314 9652 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1143 3083 4789 6321 7884 8966 | 0124 1728 2591 4619 6561 7776 9101 |
| 0063 1211 3120 4827 6383 8011 9056 | 0410 1756 2682 5021 6737 7878 9163 |
| 0223 1810 3202 5023 6436 8294 9188 | 0525 1775 2728 5029 6829 7976 9382 |
| 0333 1829 3334 5094 6474 8326 9476 | 0542 1808 2763 5062 6859 7988 9659 |
| 0400 1977 3390 5126 6497 8382 9480 | 0628 1885 2850 5211 6884 8011 9705 |
| 0408 2048 3739 5305 6797 8402 9482 | 0646 2113 3169 5375 6930 8097 9712 |
| 0418 2332 3759 5326 6805 8481 9596 | 0696 2132 3241 5433 7011 8265 9826 |
| 0526 2508 3795 5381 6869 8484 9630 | 0984 2140 3395 5554 7022 8289 9944 |
| 0533 2643 3847 5870 7041 8763 9834 | 1011 2150 3448 5566 7036 8342 9983 |
| 0549 2670 3931 5889 7067 8766 9871 | 1077 2175 3555 5626 7099 8528 9988 |
| 0658 2716 4032 5962 7134 8785 | 1107 2186 3786 6008 7109 8599 |
| 0816 2721 4196 6085 7326 8791 | 1232 2316 3807 6032 7225 8768 |
| 0856 2780 4383 6126 7352 8873 | 1329 2322 3918 6038 7600 8908 |
| 0868 2833 4505 6133 7465 8880 | 1511 2483 4309 6163 7605 8927 |
| 0985 3050 4652 6303 7700 8964 | 1682 2491 4370 6513 7717 8964 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:18/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:239 | DAY - MANI SERIES Dr No:98 |
|---|---|
| 1st Prize Rs.50000/- 415269 | 1st Prize Rs.50000/- 494981 |
| 2nd Prize Rs.7000/- 13188 | 2nd Prize Rs.7000/- 41021 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05197 06913 11160 26308 30152 | 26775 29560 51915 58506 63765 |
| 51601 58137 72429 72551 79187 | 68366 88247 89634 93254 93284 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0247 0270 1444 4778 6177 7904 9073 | 0701 1924 1975 3111 3185 3645 4576 |
| 9369 9410 9759 | 8532 8976 9767 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0624 1426 2589 2706 3309 3666 4151 | 1881 5627 6490 7469 7741 7967 8079 |
| 4911 8183 8336 | 8691 9262 9855 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0091 2210 3297 4912 6318 7577 8999 | 0271 1565 2869 4091 5806 7509 9243 |
| 0143 2561 3487 4916 6420 7659 9058 | 0394 1601 2926 4363 5992 7951 9441 |
| 0317 2679 3538 4969 6443 7829 9189 | 0734 1632 2956 4443 6054 8045 9532 |
| 0337 2707 3578 5144 6598 7837 9346 | 0753 1703 3026 4528 6097 8046 9555 |
| 0795 2722 3670 5169 6600 7941 9453 | 0833 1747 3053 4585 6107 8139 9601 |
| 1081 2742 3741 5234 6645 8039 9504 | 0950 1778 3155 4618 6196 8188 9658 |
| 1355 2782 3766 5281 6698 8060 9579 | 0962 1897 3162 4636 6253 8297 9668 |
| 1472 2913 3919 5298 6720 8072 9601 | 1031 1972 3163 4853 6304 8312 9745 |
| 1534 2953 4055 5420 7021 8193 9745 | 1037 1987 3203 5079 6329 8375 9779 |
| 1745 2956 4206 5559 7026 8601 9815 | 1082 2069 3282 5136 6489 8496 9936 |
| 1787 3026 4627 5728 7089 8612 | 1134 2101 3572 5199 6587 8545 |
| 1806 3125 4669 5755 7140 8619 | 1174 2199 3649 5274 6625 8556 |
| 1839 3147 4790 6162 7330 8749 | 1269 2209 3757 5545 6793 8725 |
| 2117 3168 4848 6193 7424 8838 | 1361 2250 3828 5547 6857 8761 |
| 2144 3274 4892 6221 7512 8966 | 1469 2334 3895 5707 6878 9049 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:18/05/24

| DAY - KUMARAN SERIES Dr No:239 | DAY - VISHNU SERIES Dr No:239 |
|---|---|
| 1st Prize Rs.50000/- 847613 | 1st Prize Rs.50000/- 763629 |
| 2nd Prize Rs.7000/- 38337 | 2nd Prize Rs.7000/- 54972 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15420 23992 29264 43678 44105 | 08711 11127 14653 24356 45593 |
| 52394 58103 63414 63731 93734 | 58845 59387 68610 78086 90647 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1670 1758 2105 3525 3539 4584 5335 | 0033 0098 0870 1214 4735 5090 5171 |
| 6456 8733 8937 | 6222 6491 7452 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0599 0741 1005 2944 4138 6384 7434 | 1649 2812 3845 3952 4464 5076 7063 |
| 9176 9262 9782 | 7411 9229 9913 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 1262 2947 3854 5452 7616 9059 | 0026 0943 2687 4665 6114 7475 9066 |
| 0140 1299 3029 3962 5595 7663 9147 | 0106 0958 2895 4713 6183 7509 9153 |
| 0142 1458 3154 4005 5737 7777 9259 | 0107 0998 2978 4773 6188 7559 9386 |
| 0189 1619 3289 4093 5887 7830 9376 | 0166 1178 3268 5021 6279 7644 9429 |
| 0207 1623 3358 4375 5892 7989 9381 | 0316 1386 3289 5320 6358 7841 9565 |
| 0299 1639 3379 4397 6009 8126 9382 | 0321 1494 3499 5335 6436 7850 9706 |
| 0427 1914 3477 4449 6182 8200 9417 | 0400 1503 3537 5355 6471 8142 9757 |
| 0545 2095 3554 4462 6421 8292 9667 | 0569 1626 3617 5371 6575 8190 9793 |
| 0553 2152 3580 4574 6555 8486 9750 | 0595 1827 3624 5409 6685 8290 9860 |
| 0615 2266 3604 4579 6652 8492 9813 | 0624 1849 3813 5482 6875 8561 9979 |
| 0682 2294 3621 4611 6938 8508 | 0679 2095 3855 5662 6935 8584 |
| 0697 2295 3651 5072 7303 8549 | 0744 2369 3963 5718 6987 8755 |
| 0855 2569 3679 5100 7304 8709 | 0784 2373 4092 5825 7062 8778 |
| 1141 2674 3758 5372 7405 8768 | 0797 2401 4254 5914 7182 8864 |
| 1214 2863 3795 5378 7516 8845 | 0901 2603 4502 6015 7369 8924 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:18/05/24

| SWARNALAXMI SERIES Dr No:239 | DAY - LION SERIES Dr No:98 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638906 | 1st Prize Rs.50000/- 126555 |
| 2nd Prize Rs.7000/- 62999 | 2nd Prize Rs.7000/- 83415 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16362 27179 38359 49800 51779 | 15254 26259 26889 37343 48660 |
| 62544 73522 84242 84761 95624 | 59481 59680 61501 72935 94132 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1700 2964 3987 4927 4935 7972 8296 | 0373 2568 4607 4823 6177 6462 7354 |
| 8813 9129 9686 | 7662 7796 9145 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2327 2728 2850 3413 4149 4608 5492 | 0262 1468 1808 1928 2104 2509 3400 |
| 6596 8356 9163 | 3846 4413 6087 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0128 1737 3667 4686 6284 8363 9418 | 0187 1388 3039 4027 5757 6988 8529 |
| 0583 1870 3862 4858 6290 8366 9487 | 0195 1452 3071 4170 5886 7004 8562 |
| 0591 2029 3997 4957 6370 8577 9535 | 0269 1462 3140 4186 5965 7124 8804 |
| 0643 2139 4007 5114 6404 8681 9601 | 0272 1592 3145 4363 5996 7132 8870 |
| 0669 2212 4020 5142 6498 8733 9638 | 0288 1618 3199 4408 6001 7252 9173 |
| 0788 2269 4070 5226 6555 8838 9671 | 0371 1890 3293 4592 6011 7405 9336 |
| 0823 2812 4206 5412 6921 8846 9744 | 0455 1893 3354 4620 6053 7552 9354 |
| 0844 3002 4263 5419 7464 8875 9748 | 0527 1969 3395 4669 6125 7666 9545 |
| 1128 3123 4316 5512 7498 8916 9822 | 0586 2059 3700 4728 6286 7692 9594 |
| 1450 3383 4347 5539 7529 8980 9848 | 0724 2129 3791 5166 6563 7720 9882 |
| 1490 3416 4396 5604 7761 9049 | 0815 2473 3888 5277 6585 7727 |
| 1522 3425 4425 5742 7917 9147 | 0848 2548 3935 5559 6630 7748 |
| 1530 3556 4600 5795 7977 9242 | 0945 2588 3946 5565 6686 7819 |
| 1578 3564 4624 5854 8144 9364 | 1022 2754 3975 5575 6852 7825 |
| 1665 3610 4636 6224 8339 9403 | 1294 2817 3998 5697 6935 8384 |

## సీమ రైల్వే డివిజన్‌లో రైలు మార్గం పనులు

# పలు రైళ్ల రద్దు, ఇంకొన్ని పాక్షిక రద్దు

### మరిన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, మే 18 ప్రభాతవార్త:** రాయల సీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిదిలో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గం మీదుగా తిరిగే అనేక రైళ్లనురద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. ఇంకొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య తిరిగే రైలు సర్వీసు నెంబర్07581, 07660,చ 07659, 07582, 06417, 06418 సర్వీసులను ఈ నెంబర్ 27 నుంచి 30 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :** ఈ నెల 28, 30 తేదీల్లో క ఓయంబత్తూరు నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22616 ఎక్స్‌ప్రెస్‌తోపాటు, తిరుపతి నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22617 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27, 29 తేదీల్లో బెంగుళూరు నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22618 ఎక్స్‌ప్రెస్‌ను, తిరుపతి నుంచి కోయంబత్తూరు బయల్దేరే నెంబర్ 22615 ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 29, 30 తేదీల్లో విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల నుంచి బయల్దేరే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే ఈ నెల 28, 30 తేదీల్లో బెంగుళూరు నుంచి హరియాకు బయల్దేరే నెంబర్ 12836 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27న, బెంగుళూరు నుంచి టాటానగర్‌కు బయల్దేరే నెంబర్ 12890 ఎక్స్‌ప్రెస్‌లను కాట్పాడి-మెల్పక్కం-రేణిగుంటల మీదుగా మళ్లించారు. ఈ నెల 27న, కాచిగూడ నుంచి మదురైకు బయల్దేరే నెంబర్ 07191 ఎక్స్‌ప్రెస్‌ను డోన్, గుత్తి, రేణిగుంటల మీదుగా, ఈ నెల 28న, న్యూ ఢిల్లీ నుంచి తిరువనంతపురంకు బయల్దేరే నెంబర్ 12626 కేరళ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29న కాకినాడ టౌన్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 17210శేషాద్రిఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28న, ఓఖా నుంచి రామేశ్వరంకు బయల్దేరే నెంబర్ 16734ఎక్స ప్రెస్‌ను రేణిగుంట, మెల్పక్కం, కాట్పాడిల మీదుగా మళ్లించామన్నారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, మే 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ నాగేశ్వరరావు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 25వేల మందిపైగా భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావతం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విశేషాలంకారాలు

దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ నాగేశ్వరరావు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీఏర్పడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓలు, ధనపాల్,సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# పురందేశ్వరి వల్లే హింసాత్మక ఘటనలు: లక్ష్మీపార్వతి

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో హింసాత్మక ఘటనలు అధికారుల బదిలీల్లో పురందేశ్వరి పాత్రఉందని వైకాంగ్రెస్ పార్టీ నాయకురాలు,దివంగత నందమూరి తారకరామారావు సతీమణి లక్ష్మీపార్వతి ఆరోపించారు. పాత అధికారులు వెళ్లిపోయిన చోటే ఘటనలు జరిగాయని ఆరోపించారు. చంద్రబాబు, పురందేశ్వరి ఇద్దరూ నేరపూరిత ఆలోచన ఉన్నవారేనన్నారు. ఏపీలో పోలింగ్ అనంతరం జరుగుతున్న పరిణామాలపై లక్ష్మీపార్వతి స్పందించారు. ఆ మేరకు మీడియాకు ప్రకటన విడుదల చేసారు. చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగానే జరిగిందన్నారు. తాడిపత్రి వంటి చోట్ల ఇబ్బంది పెట్టారని, పల్నాడులో అయితే ముందు నుంచే గొడవలు ప్రారంభించారని తెలిపారు. ఎప్పుడైతే వీళ్లు (విపక్ష నేతలు) ఇచ్చిన జాబితా ప్రకారం అధికారులను మార్చారో, ఆ అధికారులు వెళ్లిపోయిన చోటే గొడవలు జరి



గాయి అని లక్ష్మీపార్వతి అభిప్రాయపడ్డారు. కొత్తగా వచ్చిన పోలీసులు వాళ్లకు (విపక్షాలకు) సహకరించారని ఆరోపించారు. ఎన్నికలు అయిపోయాక దారుణ ఘటనలు జరిగాయి. మనం లైవ్‌లో చూస్తున్నాం కదా..కర్రలు, కత్తులు తీసుకుని ఇళ్ల మీదకు వెళ్లి దొరికిన వాళ్లను దొరికినట్టు కొట్టారు. ఇళ్లు ధ్వంసం చేయడం, కార్లు తగలబెట్టడం ఇంత దారుణంగా ఏపీలో ఎప్పుడూ జరగలేదు. ఏపీలోనే ఇలా లా అండ్ ఆర్డర్ దెబ్బతినడంతో ఈ విషయం ఈసీ దృష్టికి వెళ్లింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టయింది. ఈ జాగ్రత్త ముందే ఉంటే బాగుండేది. మంచి అధికారులను తీసేసీ వృత్తికి ద్రోహం చేసే వారిని పెడితే ఇలాగే జరుగుతుంది. కొందరు అధికారులను మార్చాలంటూ టీడీపీ వాళ్లు పురందేశ్వరికి లిస్టు అందజేశారు. గతంలో ఎప్పుడూ లేనట్టుగా, తమకు ఏ అధికారులు కావాలో కూడా జాబితా ఇచ్చారు. రాష్ట్రంలో ఈ విధమైన లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చింది. చంద్రబాబు, అతడికి వంతపాడుతున్న పురందేశ్వరి ఇద్దరూ కూడా నా దృష్టిలో హంతకులే. వీళ్లు ఎంత త్వరగా రాష్ట్రం నుంచి వెళ్లిపోతే అంత మంచిది అంటూ లక్ష్మీపార్వతి వ్యాఖ్యానించారు.

# లారీని ఢీకొన్న కారు: ముగ్గురి పరిస్థితి విషమం



**కొడవలూరు (నెల్లూరు) మే 18 ప్రభాతవార్త :** కొడవలూరు మండలం, టపాతోపు వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రపాదం చోటు చేసుకొంది. ఈ ప్రమాదం ముందు వెళుతున్న లారీ హఠాత్తుగా ఆగటంతో, వెనుక వస్తున్న కారు ఢీకొనడం జరిగిందని కోడవలూరు పోలీ సులు తెలిపారు. వారి వివరాలు మేరకు బాప ట్లజిల్లా పిట్టలవారిపాలెంకు చెందిన 8మంది మారుతి ఎర్టిగా కారులో బ్రహ్మంగారిమఠం, ఒంటి మిట్టా రామాలయాలను దర్శించుకొని తిరిగి స్వాగ్రామానికి వెళుతుండగా, టపాతోపు క్రాస్‌రొడ్డు వద్ద కారు వేగంగా వస్తుండగా, ముందు వెళుతున్న లారీ హఠాత్తుగా ఆగి రోడ్డు పక్కన ఆపేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. అదే సమయంలో వెనుక వస్తున్న కారు వేగం అదుపు కాక, లారీ వెనుక భాగాన ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న అట్ల ఏడుకొండల రెడ్డి, గుడివాడ దుర్గారావు, అన్నం కోదండ రామిరెడ్డి, అసోదియా మల్లారెడ్డిలకు తీవ్రగాయాలయ్యాయి, మల్లారెడ్డి పరిస్థితి కాస్తమెరుగా ఉందని, మిగిలిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో, వెంటిలేటర్‌పై అత్య వసర చికిత్స అందిస్తున్నారు. కారులో ఉన్న మరో నలుగురు సురక్షతంగా బయట పడ్డారు. వీరంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడం, బాగా పరిచయస్తులు కావడంతో ప్రత్యేకకారులో దైవదర్శనానికి బయలు దేరినట్లు బాధితులు తెలిపారు.

**మానవత్వం చాటుకొన్న వైద్య విద్యార్థిని**

ప్రమా దం జరిగిన సమయంలో అటుగా వెళుతున్న వైద్య విద్యార్థిని సుకన్య మానవత్వం చాటు కున్నారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే సం ఘటన స్థాలానికి చేరుకొని కారులో ఉన్న ప్రమాద భాదితులను స్థానికుల సహాయంతో కారులో నుండి వెలికి తీయడంతో పాటు వారం దరికి ఆమె ప్రథమ చికిత్స అందించారు. అంతేకాక 108 వాహనానికి సమాచారం ఇచ్చి వారి వైద్యం నిమిత్తం హాస్పెటల్‌కు తరలించడంలో చొరవ చూపారు.

# పెళ్లికి ఒప్పుకోలేదని తల్లి, కుమార్తెపై హత్యాయత్నం

**నెల్లూరు, మే 18, ప్రభాతవార్త - వైద్యం:** ప్రేమ పేరుతో వెంటపడి వేధించి పెళ్లికి ఒప్పుకోలేదనే కారణంతో తల్లీ,కూతుళ్లపై హత్యాయత్నం చేసిన క్రూరుడు నాగరాజుని సమాజంలో తిరగనీయకూడదని, అలాంటి వ్యక్తికి ఉరిశిక్ష పడాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అన్నారు. ప్రకాశం జిల్లా పామూరు మండలం కొత్తపల్లికి చెందిన బంధువు నాగరాజు తనను ప్రేమించలేదని కోపంతో శుక్రవారం కొబ్బరి బొండాలు నరికే కత్తితో వింజమూరు వైశ్యబజారుకు చెందిన సంక్రాంతి పూజిత, ఆమె తల్లి కాంతమ్మపై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. దాడిలో తీవ్రంగా గాయపడి నెల్లూరులోని ఎనెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పూజితను, ఆమె తల్లి కాంతమ్మను శనివారం మహిళా కమిషన్ రాష్ట్ర చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పరామర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడఉతూ పూజితకి తండ్రి లేరన్నారు. తల్లి కూడా ఒక చేయికి దివ్యాంగత్వం (వికలాంగురాలు) ఉందన్నారు. ఒంటరిగా బిడ్డతో తల్లి వింజమూరులో నివసిస్తున్నారన్నారు. అయితే పూజిత చదువు కోసం నాగరాజు వద్ద కాంతమ్మ అప్పు చేశారన్నారు. అప్పుకు వడ్డీ చెల్లించారని, అసల్లో కూడా కొంత నగదు ఇచ్చారన్నారు. త్వరలోనే మిగతా నగదు ఇస్తామని చెప్పారన్నారు. అయితే ఇదే అదునుగా తీసుకున్న నాగరాజు తనకు పూజితను ఇచ్చి పెళ్లి చేయాలని కాంతమ్మపై ఒత్తిడి తెచ్చారన్నారు. కాంతమ్మ ఒప్పుకోలేదన్నారు. పూజిత కూడా పెళ్లికి ఒప్పుకోకపోవడంతో ఒంటరిగా ఉంటున్న



బాధిత మహిళలను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న రాష్ట్ర మహిళాకమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి

వారిని ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో కత్తితో దాడి చేశాడన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని ఇరుగు, పొరుగువారు స్థానిక ఆసుపత్రిలో వైద్యం కోసం చేర్పించారన్నారు. విషయం తెలిసిన వెంటనే తాను ఎస్పితో మాట్లాడానన్నారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించాలని సూచించారన్నారు. ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం చేయాలని ఆసుపత్రి వారికి ఆదేశాలిచ్చామన్నారు.బాధితులు కోలుకునే వరకు అండగా ఉండి తర్వాత వన్‌స్టాప్ సెంటర్‌లో వారికి కౌన్సిలింగ్ ఇస్తామ న్నారు. అనంతరం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా ప్రాంగణంలో ఉంచి వారికి పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామన్నారు. తాను ఎస్పితో మాట్లాడానని నిందితుడి నాగరాజుని 24 గంటల్లో పట్టుకుంటారన్నారు.

**బాధితురాలిని ఆర్థికంగా ఆదుకుంటాం:** దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుని ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వెంకటలక్ష్మి అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. సహజంగా ఇలాంటి ఉన్మాదుల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సమాచారం ఇస్తే పోలీసులు బాధితులను కాపాడతారన్నారు. అనంతరం దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణంలో ఉన్న వన్‌స్టాఫ్ సఖి సెంటర్‌ను సం దర్శించారు. అక్కడ రికార్డులు పరిశీలించారు. వన్ స్టాఫ్ సఖి సెంటర్ ద్వారా నిరాదరణకు గురైన బాలికల, మహిళల సమస్యలన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చి వారికి మంచి జీవితం అందేలా సహకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి పల్లెం విమల, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయ నిర్మల, రాజ్యలక్ష్మి, అధికార ప్రతినిధి సుప్రియలు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణం పేరిట నిరుపేదల భూముల ఆక్రమణ

### తిరగబడ్డ వ్యక్తిని కిడ్నాప్ చేసి బెదిరించిన వైనం

### రాజకీయ అండతో జిడినెల్లూరు మండలం ఆగరమంగళంలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత నిర్వాకం

**గంగాధరనెల్లూరు, మే 18 ప్రభాతవార్త:** సాధారణ జీవితం గడుపుతున్న తనకు అదృష్టం నక్కతోక తొక్కినట్లు తొక్కడంతో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత తనకు అదృష్టం వరించిన ప్రదేశంలో పదిహేను ఎకరాల విస్తీర్ణంలో పెద్ద దేవాలయం నిర్మించడానికి సిద్దమయ్యాడు. అయితే తనకు అదృష్టం వరించి గొప్ప వ్యక్తి అవుతావని గురి చెప్పిన వ్యక్తే అతని భూమి ఇవ్వడానికి నిరాకరించడంతో సాఫ్ట్‌వేర్ అధినేత ఆ వ్యక్తిని కిడ్నాప్ చేసి అతనిని బెదిరించి భూమిని లాక్కోవడానికి చేసిన ప్రయతం బెడిసికొట్టింది. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడం, సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేతతో పాటు అతని ముఖ్య అనుచరుడు మురుగన్‌తో సహా మరో 10 మందిపై కేసులు నమోదు అయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి. గంగాధరనెల్లూరు మండలం అగరమంగళం గ్రామ పరిసరాల్లో రామచంద్రన్ అనే ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి ప్రజలకు జోస్యం(గురి) చెప్పు జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో రామచంద్రన్ గురి చెప్పడంలో ఆరితేరిన వ్యక్తి అని చుట్టు ప్రక్కల ప్రసిద్ధి చెందడంతో ఇతని వద్దకు జోస్యం చెప్పించుకోవడానికి పెనుమూరు మండలం గొడుగుమానుపల్లి గ్రామంకు చెందిన దీపక్ అనే వ్యక్తి వచ్చాడు. రామచంద్రన్ చెప్పిన గురితో దీపక్ దశ తిరిగింది. దీపక్‌కు అదృష్టం నక్కతోక తొక్కినట్లు తొక్కడంతో అనతి కాలంలోనే ఆర్థికంగా ఎదిగాడు. బెంగళూరులో సాఫ్‌వేర్ కంపెనీకి అధినేతగా వుంటూ పలువురు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి అక్కడే స్థిరపడ్డాడు. ఈ క్రమంలో తనకు అదృష్టం ప్రసాదించిన ప్రదేశం పరిసరాల్లో ఒక



గుడి నిర్మాణం కోసం ఆక్రమించిన స్థలం,నిర్మాణంలో వున్న గుడిపనులు, ట్రస్ట్ నిర్వాహకులు దీపక్, రామచంద్రన్‌ను కిడ్నాప్ చేసిన మురుగన్, గురి చెప్పి ప్రాణాలమీదికి తెచ్చుకొని తిప్పలు పడుతున్న రామచంద్రన్

దేవాలయం నిర్మించి అభివృద్ధి చేయాలని దీపక్ భావించాడు. ఈ మేరకు నిర్ణయించిన దీపక్ తన వద్ద వున్న ఆర్థిక బలంలో ముందుగా జిడినెల్లూరు మండలం అగరమంగళం చేరుకొని అక్కడ ఒక వ్యక్తి నుండి 3 ఎకరాల స్థలంను కొనుగోలు చేశాడు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రఖ్యాతి చెందేలా దేవాలయం నిర్మించాలంటే కనీసం 15 ఎకరాల విస్తీర్ణంలో భూమి వుండాలని భావించి మిగిలిన భూమి కోసం దీపక్ ప్రయత్నాలు ప్రారంభించాడు. ఈ క్రమంలో తనకు జోస్యం చెప్పిన రామచంద్రన్‌కు చెందిన 3 ఎకరాల స్థలం వుండటంబతో ఇతనితో చర్చించి ఇద్దరం కలిసి ఇక్కడ ప్రతిష్టాత్మకంగా దేవాలయం నిర్మిద్దామని చెప్పి శ్రీశ్రీశ్రీ గుర్రప్ప అంకాల పరమేశ్వరీ దేవస్థానం డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఏర్పాటు చేసి దీపక్ దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభించాడు. అయితే దీపక్ ఏర్పాటు చేసిన ట్రస్టబోర్డు కార్యవర్గంలో రామచంద్రన్ పేరు లేకపోవడం, దేవాలయ నిర్మాణ పనులు మొత్తం దీపక్ పర్యవేక్షిస్తుండటం, అందులో తనకు ఎలాంటి పాత్ర లేకపోవడంతో తాను మోసపోయినట్లు రామచంద్రన్ భావించాడు. ఈ మేరకు తాను తన స్థలంను ఇవ్వడం లేదని తన స్థలం మళ్ళీ తనకు ఇవ్వాలని దీపక్‌ను రామచంద్రన్ పలుమార్లు అడిగాడు. అయితే దీపక్ ఈ విషయం పట్టించుకోకుండా తనకు వున్న రాజకీయ బలం చూపడంతో రామచంద్రన్ చివరికి కోర్టును ఆశ్రయించాడు. రామచంద్రన్, దీపక్‌ల మధ్య కోర్టులో కేసు నడుస్తుండగానే దీపక్ దేవాలయ నిర్మాణ స్థల పరిసరాల్లోని ఎస్సీ, ఎస్టీ, బిసీలకు చెందిన మరో 6 ఎకరాల భూమిని ఆక్రమించుకొన్నాడు. ఈ క్రమంలో రామచంద్రన్ కోర్టులో కేసు గెలుపొందడం, తనకు చెందిన భూమి కచ్చితంగా ఇవ్వాల్సిందేనని రామచంద్రన్ భీష్మించాడు. ఇది తెలిసిన దీపక్ ఎలాగైనా రామచంద్రన్ నుండి భూమిని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించి తనకు నమ్మినబంటుగా వుంటున్న మురుగన్‌తో ఒప్పందం చేసుకొని రామచంద్రన్‌ను కిడ్నాప్ చేసి భూమిని ట్రస్ట్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఒప్పందం కుదుర్చుకొన్నాడు. ఈ మేరకు మురుగన్ స్థానికంగా అగరమంగళంకు చెందిన పవన్‌కుమార్, శరత్‌బాబులతో పరిచయం పెంచుకొని రామచంద్రన్ వివరాలు సేకరించి అతనిని కిడ్నాప్ చేశారు. రామచంద్రన్‌ను కిడ్నాప్ చేసిన మురుగేష్ అతని స్నేహితులు రామచంద్రన్‌ను తమిళనాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో త్రిప్పుతూ భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని బెదిరించేవారు. గ్రామం నుండి మాయం అయిన రామచంద్రన్ ఆచూకీ కోసం కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు రామచంద్రన్ తమిళనాడు రాష్ట్రంలో వున్నాడని గుర్తించి అక్కడికి వెళ్ళి కిడ్నాపర్లతో పాటు రామచంద్రన్‌ను ఇక్కడికి తీసుకువచ్చారు. ఈ ఘటనలో కొంతమంది కిడ్నాపర్లు పోలీసుల నుండి తప్పించుకుపోగా కొందరిని మాత్రం పోలీసులు పట్టుకొన్నారు.

# తిరుమల సమాచారం

## అశ్వవాహనంపై కల్యాణవేదికకు వెంకన్న

### పల్లకీపై దేవేరులుతో నారాయణగిరి కళకళ

**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** భూలోకంలో కొన్ని దశాబ్ధాల క్రిందట జరిగిన పద్మావతి శ్రీనివాసుడు పరిణయోత్సవాన్ని తలపింపజేస్తూ కలియుగవైకుంఠం తిరుమలలో మూడురోజులు నిర్వహించే పద్మావతిపరిణయోత్సవాల్లో రెండవ రోజు శనివారం శాస్త్రోక్తంగా వేడుకలు చేశారు. శనివారం సాయంత్రం యధావిధిగా మలయప్ప స్వామి అశ్వవాహనంపై, శ్రీదేవిభూదేవి అమ్మవార్లు పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికకు వేంచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణఘట్టాన్ని నిర్వహించి, యధాతథంగా రెండవరోజు పూలబంతులాట,నూతన వస్త్రధారణతో తంతు ముగిసింది. అనంతరం ప్రసాద నివేదన చేశారు. అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ భూసమేత మలయప్పస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ



డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్ ,తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.





### వేసవిసెలవులు...వారాంతం

## భక్తజనసంద్రంగా తిరుమలకొండ

### వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,మే 18 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శనివారం కూడా తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల రెండు కిలోమీటర్లవరకు చేరాయి. శిలాతోరణం వరకు భక్తులు బారులుతీరారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్నభక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకొంటున్నారు. వైకుంఠంకంపార్టుమెంట్లలో ఉన్నభక్తులకు అన్న ప్రసాదాలు, పాలు,మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారంసాయంత్రంవరకు 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.తిరుమలేశునికిఎంతోముఖ్యమైన శనివారం స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. శనివారం పెరిగిన భక్తుల విపరీత రద్దీతో తిరుమలలో క్యూలైన్లను టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ తనిఖీ చేసి భక్తులకు అందుతున్న సౌకర్యాలను గమనించారు.

## బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించే శక్తినివ్వమని వేడుకున్నా

### దేవుని ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి: సుధా నారాయణమూర్తి

**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** తన పని తీరు, సేవానిరతిని గుర్తించి రాజ్యసభ ఎంపిగా బాధ్యతలు అప్పగించడం సంతోషకరమని, తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించే శక్తిని ఇవ్వమని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఎంపి, ఇన్ఫోసిస్ అధినేత సుధానారాయణమూర్తి తెలిపారు. దేవుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఎంపిగా బాధ్యతలు చేపట్టిన ఆమె శనివారం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనంలో ఆమె ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజ స్తంభం మొక్కిన ఆమె ఆనందనిలయంలోని వేంకటేశ్వంస్వామిని దర్శించుకున్నారు. ఆశీస్సు లందుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మం



డపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణలో ఆర్టీసి సేవలు భేష్

### ఉద్యోగులు, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత: టిఎస్‌ఆర్టీసి ఎండి సజ్జనార్




**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మకంగా అమలుచేసిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సురవాణా ఎంతో మేలు జరిగింది. ఈ పథకం ద్వారా రోజుకు 50లక్షలమంది వరకు మహిళలు వినియోగించుకుంటున్నారు. దీనివల్ల ప్రజారవాణా వ్యవస్థకు మంచిజరగడంతోబాటు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినా ఉద్యోగులు సంయమనంతో సేవలందిస్తున్నారన్నారు. సంస్థకు ఏదేని నష్టం జరిగినా ఉపేక్షించేదిలేదని, సంబంధిత వ్యక్తుల నుండి రికవరీ చేస్తామన్నారు. టిఎస్‌ఆర్టీసి ఎండిగా ఉన్న సజ్జనార్ కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవదేవుని దర్శనం ఆనందం కలిగించిందన్నారు.

## గోదావరిలో ముగ్గురు యువకులు గల్లంతు

### ఇరువురి మృతదేహాలు లభ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 18, ప్రభాతవార్త :** గోదావరి స్నానానికి వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం ఐదుగురు విద్యార్థులు రావులపాలెం గౌతమి గోదావరి పాత వంతెన సమీపంలో గల గోదావరి పాయలోకి స్నానానికి వెళ్లినట్లు తెలిపారు. గోదావరి లోతును గుర్తించలేని నలుగురు యువకులు ఆడుతూ లోనికి వెళ్లి నీటిలో మునిగిపోయారు. వీరిలో ఒక విద్యార్థికి ఈత రావడంతో ఈదుకుంటూ పైకి చేరుకోగా రావులపాలెంకు చెందిన సబ్బెల ఈశ్వర్‌రెడ్డి (20), సత్తి సంపత్‌రెడ్డి (16), పెంట జయకుమర్(17) ముగ్గురు విద్యార్థులు గోదావరి లో మునిగిపోయారు. ఇంకొక విద్యార్థి గట్టుమీద ఉండి కేకలు వేయడంతో సంఘటన గురి ంచిన స్థానికులు రావులపాలెం పోలీసులకు సమాచా రం అందించారు. హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి. వలలతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రానికి మృతదేహాలు లభ్యమవ్వడంతో పోస్టుమార్టంనిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రావులపాలెం పోలీసులు తెలిపారు. సంఘటనస్థలం వద్ద మృతుల కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు అందర్నీ కలచివేశాయి. ఈ సంఘటనతో రావులపాలెంలో



19-5pg4.qxd:19-5pg4.qxd 01/01/01 6:17 AM Page 1



అకాల వర్షాలు అన్నదాతలకు కష్టాలు తెచ్చి పెట్టాయి. వడగళ్లతో పొలంలోనే కంకి నుంచి ధాన్యం గింజలు రాలిపోవడం, భారీవర్షాలకు కళ్లముందే కష్టం కొట్టుకుపోతుంటే ఆ రైతన్నలు కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు అన్నీఇన్నీ కావు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు, ఈదురు గాలులు ఆగమాగం చేశాయి. నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, నల్లగొండ తదితర జిల్లాల్లో వర్షాలు, వడగండ్ల వానలు కురిశాయి. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతోపాటు, ఈదురు గాలులు వీచాయి. ఈ వర్షాలకు వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, మామిడి తదితర పంటలకు నష్టంవాటిల్లింది. కల్లాలు, మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలవద్ద ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. ఈ అకాల వర్షాలతో అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. వరి. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలకు నష్టంవాటిల్లింది. మరోపక్క రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద అన్నదాత గోస మనసు కలిచివేస్తుంది. పండిన పంటను తరలించడానికి లారీల కొరత, తీరా మార్కెట్‌కు వస్తే రోజుల తరబడివాటిని కొనే అవకాశం లేకుండా పోతోంది. గాలి దుమారం, అకాలవర్షాలు, వడగండ్ల వానలువస్తే చేతి కంది వచ్చిన పంటకాపాడుకోలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. క్వింటాలు ధాన్యానికి దాదాపు 6నుండి 8కిలోల వరకూ తేమపేరుతో తరుగు, హమాలీలు లేక రైతులే హమాలీలుగా మారి పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి. ఎక్కడ చూసినా గన్నీ బ్యాగ్‌ల కొరత కూడా రైతులను వేధిస్తోంది. కొనుగోలు కేంద్రాలు, కల్లాలు, రోడ్ల మీద ఆరబోసిన ధాన్యం తడిసి మొలకెత్తుతోంది. అసలే కొనుగోళ్ల ఆలస్యం కావడం, దానికి తగినట్లుగా కొనుగోళ్ల సజావుగా జరగకపోవడంతో రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. అకాల వర్షాలతో ధాన్యంలో తేమశాతం పెరుగుతోంది. 17శాతం కన్నా ఎక్కువతేమ ఉంటే ఆ ధాన్యాన్ని కొనలేమని కొందరు, రైతులు ఇలాంటి దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

# రైతులకు అకాల కష్ట నష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఆన్ని ఆటుపోట్లను తట్టుకుని పంట పండించి మార్కెట్‌కు తీసుకువచ్చిన రైతులు అక్కడి పరిస్థితులకు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఇక అసలే ఇబ్బందుల్లో ఉన్నారంటే ఆ సమస్యలకు తోడు అకాల వర్షాలు రైతులను దుఃఖ సాగరంలో ముంచుతున్నాయి. ఇటీవల తెలంగాణలో కురిసిన, కురుస్తున్న అకాల వర్షాల దెబ్బకు రైతులు కుదేలవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. అదే విధంగా కోతకు వచ్చిన వరి చేలు ఈదురు గాలులకు నేలకొరిగాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వాతావరణ శాఖ వర్షాల హెచ్చరికలు చేసినప్పటికీ వాటిని అధికారులు పట్టించుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టడం లేదు. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత రైతులను అప్రమత్తం చేస్తున్నారు. అకాల వర్షాలు వస్తే రైతులకు నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ, వ్యవసాయ శాఖతోపాటు, మార్కెటింగ్, సివిల్ సప్లై శాఖ అధికారులు అప్రమత్తంగా లేకపోవడం రైతులపాలిట శాపంగా పరిణమించింది. అకాల వర్షాలువస్తే వరి, మొక్కజొన్న తదితర వ్యవసాయ పంటలు దెబ్బతిని రైతులకు నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ అధికారులు వాటిని పట్టించుకోకపోవడం సర్వసాధారణమైంది. వర్షం వస్తే ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు ముందుగానే రైతులకు ఇవ్వాల్సిన అధికారులు దాన్ని విస్మరిస్తున్నారు. ఒకటి రెండు సార్లు నష్టపోయిన తర్వాత కాని మేలుకోవడం లేదు. వర్షాలు కురియకుండానే తేమ శాతం, తాలు శాతం అధికంగా ఉందని కొనుగోలు కేంద్రాల్లో సవాలక్ష కొర్రీలు పెడుతున్న అధికారులు, మిల్లర్లు, వ్యాపారులు ఇక వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఏ మేరకు కొనుగోలు చేస్తారనేది బహిరంగ రహస్యమే అవుతుంది. అలాగే తెలంగాణలో ఎప్పుడు అకాల వర్షాలు, వడగండ్ల వానలు పడతాయోననే భయంతో రైతాంగం బిక్కుబిక్కు మంటున్నారు. ప్రధానంగా రాష్ట్రంలో టార్పాలిన్ల కొరతతో రైతులకు కష్ట, నష్టాలు తప్పడం లేదు. టార్పాలిన్ల కొరత కారణంగా అకాల వర్షాల సమయంలో కల్లాలు, రోడ్ల మీద, వ్యవసాయ మార్కెట్లు తదితర ప్రాంతాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోతోందని రైతులు ఆందోళన వ్యక్తమవుతోంది. అంతేకాకుండా అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం సైతం వర్షాలకు తడిసి ముద్దవడంతో వాటిపై కప్పేందుకు టార్పాలిన్లు లేక రైతులు భారీగా నష్టపోతున్నారు. మరికొందరు రైతులు అయితే తగినన్ని టార్పాలిన్లు లేకపోవడంతో ఆరబోసిన ధాన్యాన్ని కుప్పగా వేస్తున్న రైతులు అవి తడిసి పోకుండా వాటిపై ఫ్లెక్సీలు, పాత చీరలు కప్పి వాటిని రక్షించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మాత్రం తడిసిన ప్రతీ గింజనూ కొనుగోలు చేస్తామని, కోత లేకుండా చర్యలు తీసుకుంటామని



చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో అవి అమలు కాక, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. మరోవైపు రైతుల అమాయకత్వాని ఆసరాగా చేసుకుని యధేచ్ఛగా వారిని నిలువుదోపిడీ చేస్తున్నారు. ఒక పక్క వర్షాలు కురుస్తుండటం, దీనికి తగినట్లుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం కారణంగా అధిక శాతం మంది రైతులు ప్రైవేటు వ్యాపారులకే అగ్గువకు అమ్ముకుంటున్నారు. ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉందన్న సాకుతో తరుగు కింద క్వింటాలుకు 6 నుండి 8 కిలోలకు పైగా తరుగు కింద కోతపెడుతున్నారు. వాస్తవానికి ధాన్యం 41 కిలోలు ఉంటే 40 కిలోలకు రైతుల ఖాతాలో డబ్బు పడాలి. కిలో ధాన్యం తరుగు కిందపోతుంది. అయితే వివిధ ప్రాంతాల్లో క్వింటాలు ధాన్యంలో ఏకంగా 8 కిలోల వరకూ తరుగు తీస్తున్నారు. కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలే బేరాల అడ్డగా మారుతున్నాయి. మరి కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్దకు లారీలు వెళ్లిన తర్వాత తరుగుతప్పదని చెప్పడంతో చేసేది ఏమీ లేక రైతులు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. దీనికి తగినట్లుగా ఇటీవల కురిసిన అకాల వర్షాలను సాకుగా చూపి కొందరు మిల్లర్లు భారీగా కోత పెడుతూ రైతులను దోచుకుంటున్నారు. తూర్పారబట్టిన ధాన్యాన్ని బాగా ఎండబెట్టి తెస్తేనే తీసుకుంటామని కొర్రీలు పెడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కూడా కొనుగోలు చేసిన ధాన్యం లోడులను క్వింటాలుకు 6 నుండి 8 కేజీలవరకూ తరుగు తీస్తేనే దింపుకుంటామని చెబుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లాలోని ఒక సహకార సంఘం నుండి సమీపంలోని మిల్లుకు ధాన్యాన్ని కేటాయింపులు జరిపారు. తేమ శాతం, కుచించిన ధాన్యం ఎక్కువగా ఉందంటూ వత్తిడి తేవడంతో పాటు, లారీలోని ధాన్యాన్ని దింపకుండా రిజెక్ట్ చేశారు. చివరకు 7 కేజీల వరకూ తరుగు తీసుకునేందుకు అంగీకరించంతో అప్పుడు రైస్ మిల్లరు ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకున్నారు. దీనికి తగినట్లుగా గత రెండు సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలు ఇంకా మిల్లుల్లో ఉండడం, సీఎంఆర్‌ను తీసుకునేందుకు భారత ఆహారసంస్థ కూడా గోదాములు ఖాళీ లేవంటూ జాప్యం చేస్తుండటం రైతులపాలిటశాపంగా పరిణమించింది. గత నెలలో రెండుసార్లు, ఈ నెలలో మరో రెండుసార్లు అకాల వర్షాలు, వడగండ్ల వానాలు, ఈదురు గాలులతో పంటలు దెబ్బతిన్నాయి. ఈస్థితిలో పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ విధంగా భారీగా తరుగు తీయడంతో పాటు, తక్కువ ధరకే ధాన్యం అమ్ముకుని నష్టాల పాలుకావాల్సి వస్తోంది. ఈవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు తేమ శాతం ఉందంటూ పలు కొనుగోలు కేంద్రాల్లో కొర్రీలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తుండటంతో వివిధ ప్రాంతాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రోడ్డెక్కుతున్నారు. ఇటువంటి అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకునే రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టాలు జరగకుండా సాగును ముందుకు జరిపే ప్రయత్నం చేసింది. నిజామాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు మినహా తెలంగాణలో ఖరీఫ్ (వానాకాలం) సీజనులో వివిధ కారణాలతో జూన్ రెండో వారం మొదలు ఆగస్టు రెండోవారం వరకూ వరి నాట్లువేస్తున్నారు. నారు, వరి నాట్ల సమయంలో వర్షాలు, సాగునీరు ఆలస్యం కావడం లేదా ఎక్కువ వర్షాలుకురిసి సాగుకు భూమి సిద్ధం కాకపోవడంతో ఆగస్టులో ఆలస్యంగా వేసిన పంట నవంబరు, డిసెంబరు నెలల్లో చేతికి వస్తోంది. ఆ తర్వాత రబీ (యాసంగి) సాగు కోసం జనవరిలో నాట్లు వేస్తుండటంతో పంట కాలం ఏప్రిల్, మే నెలవరకూ పోతోంది. ఇది అకాల వర్షాలు, వడగళ్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉండే కాలం. సాధారణంగా రబీ నవంబరు మొదటి, రెండోవారంలో వరి నారు పోసుకుంటే మార్చి చివరి వరకూ పంట నూర్పిడి అయిపోతుంది. దీంతో అకాల వర్షాల బారిన పడకుండా తక్కువ నూకతో నాణ్యమైన పంట వస్తుంది. సాగు నీరు ఉన్నవారు ఖరీఫ్‌ను త్వరగా ప్రారంభిస్తే రబీసాగు అంతే త్వరగా పూర్తిచేయవచ్చు. ఇక రబీలో ఆలస్యంగా వరివేసేవారు పంటకాలం తక్కువగా ఉండే మధ్యకాలిక, స్వల్పకాలిక విత్తనాలు వేయాలి. ఈదిశగా గత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఏదిఏమైనా అకాల వర్షాల కష్ట, నష్టాలనుండి రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

---

పశ్చిమబెంగాల్

# పారని పాచిక!

**ఎ.వి.వి ప్రసాద్**

అందరి లెక్కలు ఒకతీరు.. మమత లెక్కలు మరోతీరు. రాజకీయ విశ్లేషకులు తరచుగా అనే మాట ఇది. ఆమె అంచనాలు, అభిప్రాయాలు రకరకాలుగా మారిపోతుంటాయి. బెంగాల్ రాజకీయ దిశను మార్చిన నేతగా పేరున్నా, ఆమె విధానాలు, వ్యూహాలు మాత్రం ఒక దిశ అంటూ లేకుండా సాగుతుంటాయని కూడా వారు అంటూంటారు. ఇప్పుడు సాగుతున్న సార్వత్రిక ఎన్నికలలోకూడా ఆమె అలాగే వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నారు. దశాబ్దాల వామపక్షపాలన నుంచి పశ్చిమ బెంగాల్‌ను విముక్తం చేసిన రోజునే ఆమెలో ప్రధాని కావాలనే ఆశకూడా చిగురించింది. అదే ఆలోచన అప్పట్లో మరో ఇద్దరు అగ్రశ్రేణి మహిళా నాయకులు జయలలిత, మాయావతికి కూడా ఉండేది. కానీఆ ఆలోచన నెరవేరకుండానే వారిద్దరు రాజకీయాలలో వెనుకబడ్డారు. మమత ఇంకా వెనుకబడకపోయినా, తన ఆలోచనను మాత్రం ముందుకు తీసుకువెళ్లలేకపోతున్నారు. ఇప్పటి లోక్‌సభ ఎన్నికలలో కూడా ఆమెకు అందుకు భిన్నమైన పరిస్థితి కనిపించడం లేదనే చెప్పాలి. సొంత రాష్ట్రంలో రాజకీయ సమస్యలు పెరిగిపోవడం, పొరుగురాష్ట్రాలలో వృద్ధి చెందకపో వడం, జాతీయ రాజకీయాలలో తనకు ఎవరూ తగిన ప్రాధాన్యమివ్వకపోవడం బహుశా అందు కు కొన్ని కారణాలై ఉండవచ్చు. 'ఇండియా' కూటమిలో కూడా ఆమెకు తగిన ప్రాధాన్యం లభించకపోవడాన్ని బట్టి చూస్తే, ఈ ఎన్నికల తర్వాత కూడా మమత బెంగాల్‌ను దాటిఅడుగు ముందుకు వేయలేకపోవచ్చనే అనిపిస్తుంది. అయితే ఈ ఎన్నికల తర్వాత ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, దానిలో చక్రం తిప్పాలనే ఆమె అనుకుంటున్నట్లుగా కనిపిస్తున్నారు. ఉమ్మడి పౌరస్మృతి, జాతీయ పౌరపట్టిక (ఎన్ఆర్‌సి)లను తీవ్రంగా విమర్శించే మమత సందేశ్‌ఖలీ వంటి వివాదాల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీగాని, ఇతర బిజెపి నేతలు గాని చేస్తున్న ఆరోపణలకు ఆమె దీటైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. షాజహాన్ అనే నేరస్థుని రక్షించడానికి మమత ప్రభుత్వం ప్రయత్నించిందని ప్రధానే స్వయంగా విమర్శించినా, ఆమె తగిన సమాధానం ఇవ్వకపోవడాన్ని బట్టి వ్యూహపరంగా ఆమె చాలా బలహీనపడ్డారని కూడా అనిపిస్తుంది. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన నేరస్థుని దీదీ ఎలా రక్షణ కల్పించిందని బిజెపి వేస్తున్న ప్రశ్నలకు ఆమె దీటైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. అంతేగాక ఇండియా కూటమి విషయంలో ఆమె పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు. తాను ఆ కూటమిలో భాగమేనని ఒకసారి, కాదు..కూటమికి బయటినుండి మాత్రమేమద్దతు ఇస్తానని మరోసారి ప్రకటించడాన్ని బట్టి చూస్తే



మమతా బెనర్జీ

ఆమె ఒక స్పష్టమైన రాజకీయ విధానం అనుసరించలేకపోతున్నారనే విషయం స్పష్టమవుతుంది. పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తూ తరచుగా విధానాలను మార్చుకోవడంవల్ల ఇండియాకూటమి మద్దతు కూడా ఆమెకు లభించడం లేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. సందేశ్‌ఖలీలోని షాజహాన్ గుండాలు ఇడి బృందంపై ఎలా దాడిచేశారో దేశంమొత్తం చూసింది. మమత ప్రభుత్వం షాజహాన్‌ను అరెస్టు చేసి ఉంటే మహిళలపై అఘాయిత్యాలు, భూకబ్జా అంశాలు తెరపైకి వచ్చేవికావు. అందుకే షాజహాన్‌ను అరెస్టుచేయకుండా దాచడమే మమత చేసిన మొదటి తప్పు అనిచెప్పాలి. ఇటువంటి తప్పులు తర్వాత ఆమె మరికొన్నిటిని కూడాచేశారు. అందుకే నేమో! తాజా ఎన్నికలలో ఏ రాజకీయపార్టీ కూడా మమతను అంతగా పట్టించుకోవడం లేదనిపిస్తుంది. అందుకే ఎవరితోను పొత్తులేకుండా ఆమె నాయకత్వంలోని టిఎంసి ఒంటరిగా బరిలోకి దిగినట్లు కనిపిస్తుంది. ముస్లిం ఓట్లను ఆకర్షించేందుకే కాంగ్రెస్ 'న్యాయ్‌యాత్ర' సాగించిందనీ, అయితే రాహుల్‌గాని, ప్రియాంకగానికాంగ్రెస్‌కు పూర్వవైభవం తేలేరనీ చేసిన వివాదాస్పద ప్రకటన 'కూటమి'లో ఆమెకు తగినస్థానం లభించకుండా చేసిందనవచ్చు. అయితే తాను మాత్రం ఇండియా కూటమిలో కొనసాగుతానని ఒకసారి, కూటమికి వెలుపలినుంచి మద్దతిస్తానని మరోసారి ప్రకటించి తన విలువను తానే తగ్గించుకున్నారని కూడా అనిపిస్తుంది. ఎన్నికల అనంతరంకాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా రావని బిజెపి అంటుంటే, కాంగ్రెస్ నాయకత్వంలో కూటమిప్రభుత్వం ఏర్పడుతుందనీ, అయితే తమ టిఎంసి ఆ ప్రభుత్వంలో చేరబోదనీ, బయటనుంచి మద్దతు ఇస్తుందనీ ఆమె అంటున్నారు. ఇలా గడియాకో తీరుగా మమత వ్యవహరించడంఆమె నిబద్ధతపట్ల అందరిలో అనుమానాలు కలిగిస్తోంది. మూడున్నర దశాబ్దాల వామపక్ష కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపి 2011లో మమత నాయకత్వంలోని టిఎంసిఅధికారంలోకి వచ్చింది. అప్పటినుంచి ఆమెదృష్టి ప్రధానిసీటుపై పడింది. రాష్ట్రంలోని 42లోక్‌సభ సీట్లలో బిజెపి 2019లోనే 8సీట్లు సాధించింది. ఓట్లు కూడా బిజెపికి 40శాతం వరకు వచ్చాయి. ఆ ఎన్నికల్లో టిఎంసికి 22సీట్లు, 43శాతం ఓట్లు రావడంతో అప్పటినుంచి బిజెపిని చూసి వణుకుతూనేఉంది. 2021అసెంబ్లీ ఎన్నికల్లో టిఎంసి ప్రభావం మరికొంత తగ్గింది. 292అసెంబ్లీ సీట్లలో 77సీట్లు సాధించిన బిజెపి మమత అంచనాలు తలకిందులు చేసింది. తాజాగా జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సీట్లు18నుంచిపెరిగితే ఇండియా కూటమిలో కూడా మమతకు ఎటువంటి ప్రాధాన్యం లభించకపోవచ్చు. రాష్ట్రంలో శత్రు పక్షమైన సిపిఎం ఇండియా కూటమిలో భాగ స్వామికావడంతో మమత ఆ కూటమిలో ఇమడ లేకపోతున్నారు. ఆ కారణంగా ఈ ఎన్నికల్లో ఆమె ఒంటరిగానే బరిలోకి దిగవలసివచ్చింది. ఇండియా కూటమికి ఎన్ని సీట్లు వస్తాయో, అధికారంలోకి వస్తుందోరాదో తెలియనప్పుడు మమత ప్రధాని అయ్యేఅవకాశమే ఉండదు. అందువల్ల ఈసారి కూడా ఆమె ఆశలపై నీళ్ల చల్లినట్లే అనుకోవాలి. మూడోసారి బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మమత భవిష్యత్తుకూడా ప్రశ్నార్థకం అవుతుంది. తగ్గుతున్న ఓట్లశాతాన్ని నిలబెట్టుకోవడం ఆమెకు ముందు ముందు మరింత కష్టం కావచ్చు.

---

థాయిలాండ్

# ప్రధానికి పదవీగండం..!

**గన్ని మోహన్**

ఆగ్నేయాసియా దేశంలోనే అతి చిన్న దేశంగా ఉన్న థాయిలాండ్‌లో ప్రధాని పదవికి చట్టసభలోని ఎంపిలే ఎసరుపెడుతున్నారు. 1939 వరకూ సియామ్‌గా అభివర్ణించే ఈ దేశం రానురాను థాయిలాండ్ రాజ్యంగా మారింది. ప్రజాస్వామ్య బద్ధంగానే, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఎన్నికలు జరుపుకోవడం మెజార్టీ ఉన్న పాలకపక్షం ఈదేశంలో పాలనాపగ్గాలు చేపట్టడం రివాజుగా మారింది. కేవలం70మిలియన్ల జనాభా ఉన్న దేశం అందులోను 5.13లక్షల కిలోమీటర్ల వైశాల్యానికిమించి లేని ఈ దేశంలో రాజకీయ లుకలుకలు తక్కువేమీలేవు. విచిత్రపరిస్థితి ఏమిటంటే భారీ ఎత్తున అవినీతికి పాల్పడటం, అనుచిత లబ్ధిని ఆశించిన నాయకులకు ఉద్వాసన చెప్పడం అనేది ప్రపంచ దేశాల్లో కొనసాగుతున్న సాంప్రదాయం. ఆ ధోరణులకు భిన్నంగా ఆగ్నేయాసియాలో కేంద్రస్థానంలో ఉన్న అత్యంత చైతన్యవంతమైన దేశం థాయిలాండ్. ఇప్పుడు ఆ దేశంలో రాజకీయ అస్థిరత పతాకస్థాయికి చేరింది. ప్రధానమంత్రి శ్రెట్టా థావిసిన్‌ను తక్షణమే డిస్మిస్ చేయాలని కోరుతూ 40మంది సెనేటర్లు థాయిలాండ్‌లోని రాజ్యాంగ ధర్మాసనంలో పిటిషన్ దాఖలుచేయడంతో ఇప్పుడు థావిసిన్‌కు పదవీ సంక్షోభం ఎదురవుతోంది. రాజ్యాంగ నిబంధనలను అతిక్రమించి ఆయన ఇటీవల కేబినెట్ నియామకం చేసారని, అందులోనూ అవినీతిపరుడైన ఒక న్యాయవాదిని కేబినెట్‌లోకి తీసుకోవడం థాయిలాండ్ రాజ్యాంగానికే విరుద్ధమంటూ ఈ కేర్‌టేకర్ సెనేటర్లు రాజ్యాంగధర్మాసనంలో పిటిషన్ వేసారు. ప్రధాని శ్రెట్టా కేబినెనట్‌లోకి పిచిత్ చ్యూన్‌బాన్ అనే ఒక న్యాయవాదిని మంత్రిగా నియమించారు. గతనెలలో జరిగిన మంత్రివర్గ ప్రక్షాళనలో ప్రధాని తనకు విధేయుడైన ఈ మాజీ న్యాయవాదిని మంత్రిగా నియమించడాన్ని కేర్‌టేకర్ సెనేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. కొత్త మంత్రి2008లో ఆరునెలలపాటు జైలుశిక్ష అనుభవించారని, కోర్టుధిక్కార నేరం కింద ఈ శిక్ష పడిందని వాదించారు. అంతేకాకుండా కోర్టు అధికారులు సిబ్బందికి లంచం ఎరవేసి లోబరుచుకోవాలని చూసారని, రెండు మిలియన్‌ల థాయిలాండ్ కరెన్సీ బాత్‌లను ఒక కిరాణాసరుకులు తెచ్చే పేపర్ బ్యాగ్‌లో ఉంచి దాచిపెట్టారని ఈవ్యవహారం మొత్తం బయటపడటంతోనే పిచిత్‌కు ఆరునెలల జైలుశిక్ష పడిందని ఈ 40 మంది సెనేటర్లు వాదిస్తున్నారు. అంతేకాకుండా థాయిలాండ్ లాయర్స్ మండలిపిచిత్ లైసెన్సును ఐదేళ్లపాటు సస్పెండ్‌కూడా చేసిందని సెనేటర్లు ధర్మాసనానికి దాఖలుచేసిన పిటిషన్‌లో వివరించారు. మంత్రిగా నియమించిన పిచిత్‌కు జాతీయ భావం, నైతిక ప్రమాణాలున్నాయా అన్నది సందేహమేనని,



శ్రెట్టా థావిసిన్

రాజ్యాంగ నైతికతను పాటించే వ్యక్తులకు మాత్రమే అందించే మంత్రి పదవులను ఒక అవినీతి మరకపడిన వ్యక్తికి ఎలా అందిస్తారని ఈ సెనేటర్లు ధర్మాసనానికి నివేదించారు. పిచిత్ ఎంత మాత్రం మంత్రిగా అర్హుడు కాదని ఇలాంటి అనైతికరాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన ప్రధాని శ్రెట్టాను పదవినుంచి వెంటనే డిస్మిస్ చేయాలంటూ పట్టుబట్టారు. వాస్తవానికి శ్రెట్టా సెనేటర్లపై మంచిపట్టున్న నాయకుడే. అవసరమైన సమయాల్లో తనదారికి తెచ్చుకోగలిగే సమర్థత ఉన్న నాయకుడే. అయితే ఒకే ఒక్క చిన్న పొరపాటుతో ఇప్పుడు ఆయన తన పదవికి ఎసరు తెచ్చుకున్నారు. ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసిన ఈ సెనేటర్ల కాలపరిమితి తీరినా కూడా థాయిలాండ్ ప్రజాప్రాతినిధ్య నిబంధనల మేరకు కేర్‌టేకర్ సెనేటర్లుగా కొనసాగుతున్నారు. కొత్త ఎంపిక విధానం పూర్తయ్యేంతవరకూ వీరే కొనసాగుతారు. జులైలో ఈ కొత్త సభ్యుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు. 2014లో జరిగిన తిరుగుబాటులో మిలిటరీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఈ కొత్త విధానాలు అమలుకు వచ్చాయి. అప్పటివరకూ వీరంతా ఎగువసభలో కొనసాగుతారు. గత ఏడాది ఈ సెనేటర్లే మిలిటరీ మద్దతున్న పార్టీలు ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడే అవకాశం ఉందంటూ ధ్వజమెత్తారు. అంతేకాకుండా ఫార్వార్డ్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటును కూడా అడ్డగించినవారిలో ఈ 40 మంది సెనేటర్లు ఉన్నారు. అలాంటి వారే ఇప్పుడు కొత్తగా ఒకేఒక్క మంత్రి నియామకాన్ని వ్యతిరేకించారంటే ప్రధాని శ్రెట్టాను గద్దె దించాలన్న ఏకైక లక్ష్యంతోనే ఈపిటిషన్ దాఖలు చేసినట్లు స్పష్టం అవుతోంది. ఆగ్నేయాసియాలో కేంద్ర స్థానంగా ఉన్న థాయిలాండ్‌కు అటు లావోస్, ఇటు కాంబోడియాలు సరిహద్దులుగా ఉన్నాయి. దక్షిణాన గల్ఫ్‌ఆఫ్ థాయిలాండ్, మలేసియాలుంటే పశ్చిమాన మయన్మార్ దేశాలున్నాయి. మరికొంతభాగం లావోస్ మైన్మార్‌తోపంచుకుంటుంది. ప్రపంచంలోనే వైశాల్యం పరంగా 50వ అతిపెద్ద దేశంగా భాసిల్లుతున్న థాయిలాండ్‌లో రాజకీయ అస్థిరత కూడా ఎక్కువే. మిలిటరీ తిరుగుబాట్లు, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగినా మిలిటరీదే పెత్తనం వంటివి అక్కడ అమలవుతుంటాయి. ఆసియాలోనే అత్యంత సంపన్న దేశంగా నిలిచిన ఈదేశంలో రాజకీయ అస్థిరత ఉందంటే ఎవ్వరూ నమ్మే పరిస్థితిలేదు. కానీ ప్రస్తుత పరిస్థితిని చూస్తే ప్రధానికి పదవీ గండం ఎదురవుతోంది. అక్కడ ప్రజల తలసరి ఆదాయం 22,490 డాలర్లుగా ఉందంటే అభివృద్ధిచెందిన దేశంగా థాయిలాండ్ భాసిల్లుతోంది. ఇలాంటి కీలక ఆగ్నేయాసియా దేశంలో ప్రధాని చేపట్టిన ఒకే ఒక్క కేబినెట్ నియామకం ఇప్పుడు ఆయన పదవికి ఎసరు తెచ్చిపెట్టిందంటే ప్రజలు ఎంతటి చైతన్యవంతులో ఇట్టే తెలుసుకోవచ్చు. అలాగే చట్ట సభల సభ్యులు కూడా ఏ చిన్న తప్పునైనా సరే సులువుగా పట్టుకుని రాజ్యాంగ ధర్మాసనాలకు నివేదిస్తారు. ఇప్పుడు అదేక్రమంలో ప్రధాని ఉద్వాసనకు ఈ 40 మంది సెనేటర్లు ధర్మాసనంలో పిటిషన్ వేసారంటే థాయిలాండ్‌లో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడుతోందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

---

# అన్న వస్త్రాలే కాదు అణ్వాస్త్రాలు కూడా!

**డాక్టర్ కావలి చెన్నయ్య**

మనిషి మనుగడకు అన్న వస్త్రాలు నిత్యావసరాలు. వస్త్రాలు లేకున్నా మనిషి బతుకగలడేమో కానీ అన్నం లేదా ఆహారం లేకుండా భూమిపైన ఏ ప్రాణి కూడా బతకలేదు. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. కానీ నేడు అన్నమో రామచంద్ర అంటూ ఆకలితో అలమటించినా పర్వాలేదు కానీ అణ్వాస్త్రాలు మాత్రం తప్పకుండా కావలసిందే అని ప్రపంచ దేశాలు తహతహలాడుతున్నాయి. ఆకలినైనా భరిస్తాం కానీ అణ్వాస్త్రాలు మాత్రం తయారు చేస్తాం అంటున్నారు. అణ్వస్త్ర సముపార్జన కోసం ఎంతైనా ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదు. ఉదాహరణకు ఉత్తర కొరియా దేశాన్ని గ్రహించవచ్చు. ఎందుకంటే తన దేశ నిత్య అవసరాలను పక్కకు పెట్టి అణ్వస్త్రాల సముపార్జన కోసం బడ్జెట్లో భారీగా నిధులు కేటాయిస్తున్నది. ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా పట్టించుకోకుండా ఆయుధాలను తయారు చేసుకుంటూపోతూనే ఉన్నది. కారణం దానికి అమెరికా లాంటి దేశాలతో ఉన్న వైరం. ప్రపంచంలో ఒకదేశం నుండి మరో దేశానికి, ఒక కూటమి దేశాల సముదాయం నుండి మరో కూటమి దేశాల సముదాయానికి భద్రతాపరంగా ఎదురవుతున్న సవాళ్లు. ముఖ్యంగా అణ్వాయుధాలు కలిగిన దేశాల నుండి ఎదురవుతున్న సవాళ్లు కారణంగా భావించవచ్చు. ఇప్పుడు జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం, పాలస్తీనా హమాస్, ఇజ్రాయెల్ యుద్ధం. ఈ మధ్యనే ముగిసిన అజర్‌బైజాన్, ఆర్మేనియా యుద్ధాల నుండి చాలా దేశాలు గ్రహించిందేమిటంటే సైనిక సంపుష్టి ఉండాలనే ఆలోచన చేస్తున్నాయి. ఇదిలా ఉంటే ఆక్స్ఫార్మ్ అనే స్వచ్ఛంద సంస్థ 2021లో విడుదల చేసిన నివేదిక ప్రకారం కరోనా తర్వాత ఆకలి కారణంగా ప్రతి నిమిషానికి 11మంది ఆకలి చేత మరణిస్తున్నారు. ప్రపంచ జనాభాలో సుమారు 10 శాతం జనాభా పోషక ఆహార లోపంతో బాధపడుతుంది. 30శాతం జనాభాకు చాలీచాలని ఆహారమే దొరుకుతుంది. వీటికితోడు 11 శాతం జనాభా ఆకలికోరల్లో చిక్కుకున్నది. భారతదేశ విషయానికి వస్తే ఆహార ధాన్యాలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించిన పోషక ఆహారంతోబాధపడుతున్న వారిసంఖ్య 2018 సంవత్సరంలో 13.8శాతం ఉండగా అది 2020 సంవత్సరం నాటికి 15.3శాతానికి పెరిగింది. మనదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మిగులు సాధించినప్పటికీ నిరుద్యోగం, పేదరికం వల్ల ప్రజల కొనుగోలు శక్తి ఆశించిన మేరకు పెరగడం లేదు. గ్రహించాల్సిన విషయం ఏమిటంటే ఉత్పత్తి శ్రామిక నిమ్నజాతి ప్రజల కొనుగోలు శక్తి చాలా తక్కువగా ఉన్నది. ప్రపంచ ఆకలి సూచి రెండవ నివేదిక ప్రకారం మన పొరుగు దేశాలైన పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లు మనకంటే మెరుగ్గా ఉన్నాయి. మొత్తం 121 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే భారత్ 107వస్థానంలోఉంటే శ్రీలంక 64వ స్థానం, నేపాల్ 81వస్థానం, బంగ్లాదేశ్ 84వ స్థానం, పాకిస్థాన్ 99వ స్థానంలో ఉన్నాయి. అఫ్ఘనిస్థాన్ మాత్రమే 109వ స్థానంలో ఉన్నది. ప్రపంచంలో అణ్వాయుధాలు కలిగిన దేశాలుగా అమెరికా, రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, చైనా, ఇండియా, పాకిస్థాన్, ఇజ్రాయిల్, ఉత్తర కొరియా, దక్షిణాఫ్రికా వద్ద కూడా అణ్వాయుధాలు ఉండవచ్చు అని అనుమానం. ఇరాన్ లాంటి తదితర దేశాలు అణ్వాయుధాలు సమకూర్చుకోవడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు. దక్షిణాఫ్రికాలోని ఒకయూనివర్సిటీ ద్వారం వద్ద ఇలా రాసి ఉందట. 'ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణ్వాయుధాలు అవసరం లేదు. నాసిరకం విద్యనుఅందిస్తే చాలు దేశం తనంతట తానే నాశనం అవుతుంది' కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అణ్వాయుధాల అవశ్యకత మాత్రం ఏర్పడింది. ఎందుకంటే వేరే దేశాలను మోసం చేయడానికి కాకపోయినా తనను తాను రక్షించుకోవడానికి మాత్రం అణ్వాయుధాలు కావాల్సిందే. కారణం నేడు జరుగుతున్న ఉక్రెయిన్ రష్యా యుద్ధమే. నేటి ఉక్రెయిన్ 1922 నుండి 1991 వరకు సోవియెట్ యూనియన్‌లో అంతర్భాగం. సోవియట్ యూనియన్ 1991లో అంతరార్థనమై 15



రిపబ్లిక్కులుగా విడిపోయింది. ఆ రిపబ్లిక్లలో ఒకటి ఉక్రెయిన్. సోవియెట్ యూనియన్‌లో కేవలం నాలుగు రిపబ్లిక్లలో మాత్రమే అణు కార్యక్రమాలు జరిగేవి. అవి ఉక్రెయిన్, కజకిస్థాన్, బెలారస్. ఉక్రెయిన్, రష్యా వేరుపడ్డాక అప్పుడు ఉక్రెయిన్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద అణ్వాయుధ దేశం. నాడు ఉక్రెయిన్ వద్ద 1700 అణువార్హెడ్లు ఉన్నాయి. కానీ ఆ పరిస్థితుల్లో అణ్వాయుధ నిలువలను కాపాడడం భరించడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. కాబట్టి ఈ ఆయుధాలను రష్యాకు బదలీ చేయడానికి 1994లో ఉక్రెయిన్ అంగీకరిస్తూ అమెరికా, రష్యా, ఇంగ్లాండ్ సమక్షంలో ఒప్పందం కుదిరింది. ఫలితంగా ఉక్రెయిన్ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం గౌరవించబడుతుంది. హంగరీ రాజధాని బుడా పేస్ట్‌లో రష్యా అధ్యక్షుడు బోరిస్ ఎలిత్సిన్, అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు లియోనిడ్ కుచుమా, బ్రిటన్ ప్రధాని జాన్ మేజర్‌లు అణు నిరాయుధీకరణ ఒప్పందం కుదిరింది. దీనినే బుడాపెస్ట్ మెమోరాండం అంటారు. ఈ ఒప్పందం ప్రకారం ఉక్రెయిన్ అణు ఆయుధాలను అంగీకరించదని, కొనుగోలు చేయదని ఉత్పత్తి కూడా చేయదని ప్రకటించబడింది. ఈ ఒప్పందంలో ఉన్నటువంటి హామీలను ఫ్రాన్స్, చైనా కూడా వల్లే వేశాయి. ఫలితంగా ఉక్రెయిన్ అణ్వాయుధ రహిత దేశంగా మార్చబడింది. 1 జూన్ 1996 నాటికి ఉక్రెయిన్ తన భూభాగంలోని చిట్టచివరి అణువార్‌హెడ్‌ను రష్యాకు బదలీ చేసింది. తరువాత జరిగిన పరిణామక్రమంలో రష్యా 2014లో ఉక్రెయిన్‌లోని క్రిమియా ద్వీపకల్పాన్ని ఆక్రమించుకుంటే నిస్సహయా స్థితిలో చేసేది ఏమీలేక తన సైన్యాన్ని క్రిమియా నుండి ఉపసంహరించుకుంది. నమ్ముకున్న దేశాలు నట్టేట ముంచాయని ఉక్రెయిన్ పశ్చాత్తాప పడుతూనే ఉన్నది. ఉక్రెయిన్ రష్యా యుద్ధం 2014లోనే మొదలైందని అనుకోవచ్చు. 24 ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్ మీదికి రష్యా దండెత్తి వచ్చింది. కారణం ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్‌లో చేరి నాటోలో సభ్యత్వం తీసుకుంటుందని, రష్యా పశ్చిమ సరిహద్దుల వద్దకు నాటో వచ్చి కూర్చుంటుందని, అది రష్యాకు పెను ముప్పుగా మారబోతుందని భావించింది. ఇప్పటివరకు 18 శాతం భూభాగాన్ని కూడా రష్యా ఆక్రమించి యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఎప్పుడు ముగుస్తుందో తెలియని ప్రశ్న. అన్ని రకాలుగా ఉక్రెయిన్‌కు సహాయసహకారాలు అందిస్తామని అమెరికా, నాటో కూటమిలోని యూరప్ దేశాలు ప్రగల్భాలు పలికినాయి. యుద్ధ ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఆయుధ ఆర్థిక తోడ్పాటునందించిన దేశాలు ఇప్పుడు చేతులెత్తేశాయి. ఉక్రెయిన్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైంది. అదే అలనాటి అణ్వాయుధాలు తనవద్ద ఉండి ఉంటే ఈ రోజు ఉక్రెయిన్ పరిస్థితి ఇలా ఉండేది కాదు. 1993లో అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతకర్త చికాగో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జాన్ మెరిసిమర్ అణు నిరోధకం లేని ఉక్రెయిన్ ఏనాడైనా దురాక్రమణకు గురయ్యే అవకాశం ఉందని ఆనాడే పేర్కొన్నారు. 2023లో ప్రపంచ దేశాలు రక్షణ కోసం చేసిన వ్యయం 2443 బిలియన్ డాలర్లు. గరిష్ఠంగా అమెరికా 916 బిలియన్ డాలర్లు, చైనా 296 బిలియన్ డార్లు, రష్యా 109 బిలియన్ డాలర్లు, భారత్ 76 డాలర్లు, బ్రిటన్ 75బిలియన్ డాలర్లు, జర్మనీ 67బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్ 65 బిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 61 బిలియన్ డాలర్లు, జపాన్ 50 బిలియన్ డాలర్లు, పాకిస్థాన్ 8.5 బిలియన్ డాలర్లు ఖర్చుచేశాయి. కరవు కోరల్లో ఉన్న ఉత్తర కొరియా లాంటి దేశం పెద్ద మొత్తంలో ఆయుధ తయారీకి నిధులు కేటాయిస్తుంది. మానవ మనుగడకు బుక్కెడు మెతుకులు తప్ప వేలకొలది ఆయుధాలు అవసరం లేదు. ప్రపంచంలో కోటాను కోట్ల బడుగు బలహీనవర్గాల ప్రజలు పూట గడవడంకోసం పుట్టెడు కష్టాలు పడుతున్నారు. వీరికిఅణ్వాయుధాల అవసరం ఆవగింజంతైనా లేదు. చరిత్రలో ఆయుధంతో ఏనాడూ శాంతి సమకూరలేదు. కానీ నేడు శాంతి కోసమే అణ్వాయుధమనే నినాదం ముందు వరుసలో కొచ్చింది. అణ్వాయుధాలు లేనిదే మనుగడ లేదనే స్థితిలో ప్రపంచం జీవిస్తున్నది. సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలు సాంకేతికతను శాంతి స్థాపన కోసం ఉపయోగిస్తే ప్రపంచ ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తారు. ఆకలితో అలమటిస్తున్న ప్రపంచంలోని వివిధదేశాల ప్రజలకు అభివృద్ధి చెందిన దేశాలు సహాయసహకారాలు

## పట్టణంలో 144 సెక్షన్ అమలు : అర్బన్ సిఐ పి రమేష్

**చిలకలూరిపేట, మే 18, ప్రభాతవార్త:**



పల్నాడు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో భాగంగా చిలకలూరిపేట పట్టణంలో శనివారం నుండి 144 సెక్షన్ అమలవుతుందని ఆర్బన్ సిఐ పి రమేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా టిస్టాల్ దుకాణాదారులను పిలిపించి టీ బంకుల వద్ద నలుగురికి మించి ఉండకూడదని వారికి సూచించారు. అలాగే ఏ వ్యాపారస్థుడైనా నలుగురికి మంచి గుమికూడకుండా చూసుకోవాలని లేదంటే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

## సర్వే ఫోన్‌కాల్స్‌ని ఎన్నికల సంఘం నియంత్రించాలి

**గుంటూరు కల్చరల్,మే 18,ప్రభాతవార్త :**

ఈనెల 13న జరిగిన "సార్వత్రిక ఎన్నికల్లో మీరెవరికి ఓటువేశారో చెప్పండి" అంటూ కనీసం రోజులో నాలుగుసార్లు కాల్ సెంటర్‌నుంచి ఓటర్లకు ఫోన్లు వస్తున్నాయని ఈ ఫోన్లతో ఓటర్లు విసిగివేశారి పోతున్నారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.తామెరికి ఓటువేశామో ఇంట్లో భార్యకే చెప్పం కదా వీరికెందుకు చెపా ్పలని ఓటర్లు వాపోతున్నారని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఫోన్లద్వారా విసిగించేలా సర్వే చేయడం అనేది వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించడం తప్ప మరొకటి కాదని ఇటు ఫోన్‌కాల్స్‌ని ఎన్నికల సంఘం నియంత్రించాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది. ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేయాలని అవగాహన సంస్థ నిర్ణయించింది.

## ఏపిపిఎస్‌సి గ్రూప్-2 మెయిన్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**గుంటూరు విద్య,మే 18,ప్రభాతవార్త :**

ఏపిపిఎస్‌సి గ్రూప్–2ప్రిలిమినరీ పరీక్షలో క్వాలిఫై అయిన తర్వాత మెయిన్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఉమ్మడి జిల్లాలకు చెందిన అర్హులైన బిసి,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్,గుంటూరు సంచాలకులు టి.వేంకటేశ్వర్లు తెలిపారు.ఈనెల 23వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని,60మంది అభ్యర్థులకు 2నెలలపాటు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్,స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేయబడుతుందన్నారు.గతంలో బిసి స్టడీసర్కిల్ గుంటూరు ద్వారా గ్రూప్–2 ప్రీలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన 39అభ్యర్థులతో పాటు ఇతర బిసి,ఎస్సీ,ఎస్టీ గ్రూప్–2 ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు 10వ తరగతి,డిగ్రీ మార్కులిస్టులు,కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం(తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,00,000లోపు మాత్రమే) గ్రూప్–2 హాల్ టికెట్,ఆధార్,బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్,2పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు జతపరిచి అభ్యర్థులు ఈనెల 23వ తేదిలోగా రాజాగారితోట లోని బిసి స్టడీసర్కిల్,గుంటూరు కార్యాలయానికి దరఖాస్తు ఉంటుందని,ఇతర వివరాలకు స్టడీసర్కిల్ ఫోన్ నెం.0863–2358071లో సంప్రదించాలని సంచాలకులు తెలిపారు.


## చిప్స్‌లో స్టేట్ లెవల్ వక్తృత్వ పోటీలు

**గుంటూరు విద్య,మే 18,ప్రభాతవార్త :**



స్థానిక చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేట్ లెవల్ వక్తృత్వ పోటీలు జరిగాయని సంస్థ చైర్మన్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలిపారు.పోటీల ముగింపు కార్యక్రమానికి ఐపిఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ టి.వి.నారాయణ.ఐపిఏ ఎడ్యుకేషన్ డివిజన్ చైర్మన్ డాక్టర విద్యాధర,స్టేట్ లెవల్ కోఆర్డినేటర్ సుమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాధర మాట్లాడుతూ ఈ పోటీలు మొదటిగా కళాశాల స్థాయిలో,తర్వాత రాష్ట్రస్థాయిలో జరుగుతాయని,రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జాతీయస్థాయిలో పాల్గొంటారన్నారు.ఈ పోటీల్లో ప్రథమస్థానంలో విజేతలైన విద్యార్థులకు రూ.5వేల రూపాయల నగదు,ద్వితీయ స్థానంలో విజేతలైన వారికి రూ.3వేలు అందించారన్నారు.కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్,సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ సి.ఎస్.శ్రీనివాసరావు కళాశాల సిబ్బందిని అభినందించారు.

## షిర్డీకి వెళ్లిన కొలికపూడి దంపతులు



**ఎ కొండూరు, మే 18, ప్రభాత'వార్త' :**

అమరావతి జెఎసి రైతు కన్వీనర్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు, మాధవీ దంపతులు షిర్డీ సాయిబాబా దర్శనం కొరకు తిరువూరు నుండి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు షిర్డీ సాయిబాబా దర్శనం విజయవంతంగా ముగించుకుని సంతోషంగా కొలికపూడి శ్రీనివాస్ మాధవీ దంపతులు తిరువూరు నియోజకవర్గ కేంద్రానికి తిరిగిరావాలని దీవెనలతో ఆశీర్వదించి పంపారు.

## రామచంద్రాపురంలో సిసి రోడ్డు దృశ్యం

**- సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి**



**ఎ కొండూరు, మే 18, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో బొడ్డు రాయి సెంటర్‌లో రూ.5లక్షల మండల ప్రజాపరిషత్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఏలూరు జిల్లా నూజివీడు క్వాలిటీ కంట్రోల్ అధికారుల, తిరువూరు పంచాయతీ రాజ్ డిఈఈ పి.చక్రవర్తి ఎ కొండూరు మండల పిఆర్ఎఇ సిహెచ్ సాంబశివరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికా రులు సంబంధిత గుత్తేదారుకు సిమెంట్ ఇసుక నాణ్యతా ప్రమాణాలతో సిసి రోడ్డు నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని, నాణ్య తా ప్రమాణాలు పాటించకపోతే గుత్తేదారుపై తగు చర్యలు తీసుకుంటామని క్వాలిటీ కంట్రోల్ (నూజివీడు) పిఆర్ శాఖ డిఇఇ చక్రవర్తి (తిరువూరు) ఎఇ సాంబశివరావు (ఎ కొండూరు) పేర్కొన్నారు.

## రంగమ్మకు పనికి ఆహార పథకం విధులు కల్పించిన ఏపీవో...

**నందిగామ మే 18 ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఓటు వేశారు అనే కారణంతో మండల పరిధిలోని గొల్లమూడి గ్రామానికి చెందిన బరికెల రంగమ్మకు పనికి ఆహార పథకం పని కల్పించకుండా తమను నిరీక్షింప చేస్తున్నారని శుక్రవారం ఆమె నందిగామ మండల డెవలప్మెంట్ కార్యాలయ అధికారులకు, పనికి ఆహార పథకం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై వెంటనే ఉన్నతాధికారులు సదరు ఫీల్డ్ అసిస్టెంట్‌ను పిలిపించి విచారించి రంగమ్మకు పనికి ఆహార పథకం పనులు వెంటనే కల్పించాలని ఆదేశించారు. సదరు ఫీల్డ్ అసిస్టెంట్ పై శాఖాపరమైన వివరణ కోరగా ఫీల్డ్ అసిస్టెంట్ కు ఎన్నికల విధులు నిర్వర్తించిన క్రమంలో కొందరికి పనికి ఆహార పథకం పనులు కల్పించే జాబ్ కార్డు అందించుటలో ఆలస్యమైనట్లు వివిరణ ఇచ్చినట్లు ఏపీవో తెలియజేశారు, శనివారం ఉదయం నుండి ఆమె ఉపాధి హామీ పథకం కింద విధుల్లో పాల్గొన్నారు. నిధులు కూడా ఆమెకు విడుదల చేయనున్నట్లు ఏపీవో తెలిపారు.

## వైభవంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

**తెనాలి, మే 18 (ప్రభాతవార్త) :**



స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాలను త్రయాహ్నిక దీక్షగా వైభవంగా నిర్వహించారు. ఈనెల 16నుండి ప్రారంభమైన ఉత్సవాలు శనివారం విశేష పూజలతో ముగిశాయి. అమ్మవారికి విశేషంగా సుప్రభాతసేవ పంచామృతాభిషేకములు, సాముహిక కుంకుమార్చనలు, పుష్పాలంకరణ సేవ కార్యక్రమాలను ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. సాయంత్రం శ్రీవాసవిమాత శోభాయాత్ర పట్టణంలో విశేషంగా కొనసాగింది. ఆలయ సత్రం కమిటీ చైర్మన్ నూకల వేణుగోపాలరావు, కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# అమరావతి వార్త



## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు రికవరీ చేసి భాదితులకు అందచేసిన పట్టణ సిఐ పి రమేష్

**చిలకలూరిపేట,మే18,ప్రభాతవార్త:**



పట్టణ పరిధిలో పోయి నటువంటి సెల్‌ఫోన్లను పట్టణ పోలీసులు రికవరీ చేశారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆర్బన్ సిఐ పి రమేష్ వాటిని బాధితులకు స్వయంగా అందించారు. తమ సెల్‌ఫోన్లు రికవరి అవ్వడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

*- కౌంటింగ్ సెంటర్‌ల ఏర్పాట్లుకు ఆర్‌వోలకు పలు సూచనలు*

*- ప్రతి ఒక్కరూ నిబంధనలు కచ్చితంగా అనుసరించాలి కలెక్టర్ రంజిత్‌బాష*

*- సందర్శనకు వచ్చే అభ్యర్థులను క్షుణంగా తనిఖీ చేసి అనుమతించాలి ఎస్పీ వకుల్ జిందాల్*

**బాపట్ల, మే 18, ప్రభాతవార్త:**



ఓట్ల లెక్కింపు రోజున అభ్యర్థులను కౌంటింగ్ ఏజెంట్‌లను తనిఖీ చేసి పంపించాలని,ప్రతి ఒక్కరూ తప్పని సరిగా నిబంధలను కచ్చితంగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజింత్‌బాష సూచించారు. స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల భధతను ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాష,ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసిశనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికలఅధికారి,కలెక్టర్ రంజిత్‌బాష మాట్లాడుతూ జూన్ 4వ తేదిన జరగనున్న లెక్కింపు ప్రక్రియకు సంబందించిన ఏర్పాట్లను అన్ని నియోజకవర్గాల ఆర్‌వోలతో,పోలీస్ అధికారులకు పలు సూచనలు అందించారు.తొలుత స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర,రాష్ట్ర పోలీసు బలగాలతో ఏర్పాటు చేసిన పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు(సిఏఎఫ్)రెండో అంచెలో ఆర్మ్యడ్ రిజర్వ్ బలగాలు,మూడో అంచెలో స్థానిక సివిల్ పోలీసులు నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు.అభ్యర్థులు,కౌంటింగ్ ఏజెంట్‌లకు గుర్తింపు కార్డులు జారీ చేసే పద్దతి,బ్యారికేటింగ్ ఏర్పాట్లు, మొబైల్ డిపాజిట్ కౌంటర్ ఏర్పాట్లు,మీడియా వారిని దశలవారిగా ఏ విధంగా అనుమతించాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఏ విధంగా చూసుకోవాలనే అనే విషయాలపై ఆర్‌వోలకు,పో లీస్ అధికారులకు సూచనలు అందించారు,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ .కౌంటింగ్ రో జు కళాశాల ప్రవేశ ద్వారం వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు,సిబ్బంది కళాశాల లోపలికి వచ్చు ప్రతిఒక్కరిని తనీఖీ చేయాలని, వారికి గుర్తింపు కార్డులను పరిశీలించిన తరువాత మాత్రమే లోపలికి అనుమంతించలని, వాహనాలను కౌంటింగ్ ఎంటర్ వైపు అనుమతించరాదన్నారు. కౌంటింగ్ సెంటర్‌లో విదులు నిర్వహించే సిబ్బందికి కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించడానికి వచ్చే అభ్యర్థులకు వారి ఏజెంట్లకు గుర్తింపు కార్డులను జారీ చేస్తారన్నారు. కౌంటింగ్ రోజున కేవలం నియోజకవర్గాల ఆర్‌వోలకు మాత్రమే మొబైల్ ఫోన్‌లకు అనుమతి ఉంటుందన్నారు. మిగిలిన వారందరూ మొబైల్ ఫోన్ లను డిపాజిట్ చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్క వ్యక్తిని క్షుణంగా గేటు వద్దనే తనీఖీ చేయాలని అంతేకాకుండా కౌంటింగ్ సెంటర్ లోపలికి వెళ్ళేటప్పుడు క ఊడా మరోకసారి తనీఖీ చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టంగా ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతలో విదులు నిర్వహించే కేంద్ర సాయుధ బలగాలు, ఆర్మ్డ్ రిజర్వ,సివిల్ పోలీసు బలగాలు 24 గంటలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నిబద్దతతో విధులు నిర్వహించాలని,విధుల పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.విఠలేశ్వర్, డిఆర్ఓ సత్తిబాబు, రేపల్లె డిఎస్పీ టి.మురళీకృష్ణ, అన్ని నియోజకవర్గాల ఆర్‌వోలు, ఇతర పోలీస్, రెవిన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పీగా మల్లికాగార్గ్ నియామకం

**నరసరావుపేట, మే 18 ప్రభాతవార్త :**



పల్నాడు జిల్లా ఎస్పీగా మల్లికాగార్గ్ శనివారం నియమితులయ్యారు. నూతన జిల్లాగా ఏర్పాడిన తర్వాత జిల్లాకు మూడవ జిల్లా ఎస్పీగా వారు బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో పాటు పల్నాడు జిల్లాకు ఎస్పీ స్థానంలో వచ్చిన తొలి మహిళా ఐపిఎస్ అధికారి కూడా మల్లికాగార్గ్ విధులు చేపట్టనున్నారు. వారు గతంలో కృష్ణజిల్లా అడిషనల్ ఎస్పీగా పని చేసారు. తర్వాత ప్రకాశం జిల్లా ఎస్పీగా రెండున్నరేళ్లుకు పైగా ఉద్యోగ సేవలలో ఉన్నారు. కాగా వారు పశ్చిమ బెంగాల్‌కు చెందిన పోలీస్ అధికారి. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో జరిగిన అల్లర్ల నేపథ్యంలో ఇక్కడ ఎస్పీగా ఉన్న జి బిందుమాధవ్ పై ఎన్నికల కమీషన్ సీరియస్ చర్యలు తీసుకుంది. ఆయనను సస్పెండ్ చేయటంతో ఆ స్థానంలో మల్లికాగార్గ్ వచ్చారు.

## పల్నాడు జిల్లా నూతన కలెక్టర్‌గా శ్రీకేశ్ లాట్కర్ రాక

**నరసరావుపేట, మే 18 ప్రభాతవార్త :**



పల్నాడు జిల్లా నూతన కలెక్టర్‌గా శ్రీకేశ్ లాట్కర్ నియమితులయ్యారు. ఆయన రెండు, మూడు రోజుల్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తారని కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకు జిల్లా తొలి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎల్ శివశంకర్‌ను ఇక్కడ నుండి ఎన్నికల కమీషన్ బదిలీ చేసింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా పూర్తి స్థాయిలో చేలరేగిన అల్లర్లకు సంబంధించి చర్యలు తీసుకోవటంలో విఫలం కావటంతో ఆయనపై బదిలీ వేటుపడింది. కాగా కొత్తగా రాబోతున్న కలెక్టర్ శ్రీకేశ్ లాట్కర్ 2011 బ్యాచ్‌కు చెందిన వారు. గతంలో ఆయనఏపి ఆగ్రోస్ సంస్థకు, అగ్రికల్చర్ కో అపరేషన్ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులుగా, ఎండీగా వ్యవహరించారు. అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో కలెక్టర్ బాధ్యతలు నిర్వహించిన అనుభావం ఆయనకు ఉంది. ప్రస్తుతం వారు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్‌గాఉన్నారు.బదిలీపై జిల్లాకలెక్టర్‌గా శ్రీకేశ్ లాట్కర్ వస్తున్నారు.

## నరసరావుపేటలో సిట్ దర్యాప్తు

**నరసరావుపేట టౌన్, మే 18 ప్రభాతవార్త :**



పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో సిట్ బృందం ఎన్నికల పోలింగ్ అనంతరం చెలరేగిన అల్లర్లపై విచారణను ప్రారంభించింది. ఏసిబి అదనపు ఎస్పీ సౌమ్యలత ఆధ్వర్యంలో సిట్ బృందం సభ్యులు దర్యాప్తును ప్రారంభించారు. ఈ సందర్భంగా సిట్ బృందం సభ్యులు జిల్లాలోని నరసరావుపేటతో పాటు సత్తెనపల్లి, మాచర్ల, గురజాల నియోజకవర్గాలలో పర్యటించనున్నారు. రెండు రోజుల పాటు ఈ బృందం అల్లర్లకు సంబంధించి వివరాలను సేకరించనున్నారు. 48 గంటల పాటు విచారణ చేసిన తర్వాత సమాచారాన్ని నివేదిక రూపంలో ఎన్నికల కమిషన్‌కు, డిజిపికి నివేదిక రూపంలో అందించనున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేట పోలింగ్ రోజున రణరంగంగా మారింది. పెట్రోల్ బాంబులు విసురుకోవడంతో పాటు వాహనాల ధ్వంసం, పరస్పర దాడులు జరిగాయి. అల్లర్లను నివారించేందుకు పోలీసులు రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించే స్థాయికి పరిస్థితి వెళ్లింది. హింస ఎక్కడ ప్రారంభమైంది, ఎవరు ప్రేరేపించారు, మొదట ఇందుకు కారణం ఏమిటి, ఎవరి వైపు నుండి ఘర్షణ మొదలైంది, దాడుల్లో పాల్గొంది ఎవరు, ఎంత మంది, ఇప్పటివరకు దాడులకు పాల్పడిన వారిపై ఎన్ని కేసులు పెట్టారు, ఎంత మందిని అదుపులోకి తీసుకున్నారు తదితర అంశాలను ఎస్పీ సౌమ్యలత ఆధ్వర్యంలోని బృందం వివరాలను టూటౌన్ పోలీసుల నుండి సేకరించారు.



## కారంపూడిలో భారీ వర్షం

### - పరవళ్లు తొక్కుతున్న నాగులేరు

**కారంపూడి, మే 18 ప్రభాతవార్త:**

ఎండ వేడి వడగాడ్పులతో ఇబ్బందులకు గురైన ప్రజలకు శనివారం కురిసిన భారీ వర్షం ఊరట నిచ్చింది. ఏకధాటిగా నాలుగు గంటలపాటు ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. రోహిణి కార్తె మరి కొద్దిరోజుల్లో రావడంతో అల్పపీడనం కారణంగా కురిసిన వర్షంతో వేడెక్కిన భూమి కొంతవరకు చల్లబడింది. మరో మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని అల్పపీడనం వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ తెలపడంతో ఎండ వేడి నుంచి ఊరట లభించింది. భారీ వర్షంతో వర్షపునీరు నిల్వ చేరింది. ఒప్పిచర్ల, నరమాలపాడు, చింతపల్లి,



పేటసన్నెగండ్ల, పెదకొదమగుండ్ల, వేపకంపల్లి గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా కురిసిన వర్షంతో రోడ్లు జలమయమయ్యాయి. సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షంతో నాగులేరు జలకళను సంతరించుకుంది. నాగులేరు పైభాగాన 10 నుంచి 15 అడుగుల గుంతలు ఉన్నా వర్షపు నీరు గుంతలు నిండి నాగులేరుకు రావడంతో వర్షపు నీటితో పరవళ్లు తొక్కుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా నాగులేరుకు వర్షపునీరు రాకపోవడం, ఎండలకు నాగులేరు అడుగంటిపోవడం జరిగింది. భారీ వర్షంతో వర్షపునీరు చేరడంతో నాగులేరు పరివాహక గ్రామాల ప్రజలు, పట్టణ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోర్లలో నీరు కూడా సక్రమంగా రావడం లేదు. నాగులేరును తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## కొనసాగుతున్న కర్ఫ్యూ - నిర్మానుష్యంగా రహదారులు

### ముమ్మరంగా తనిఖీలు చేస్తున్న అదనపు బలగాలు

**కారంపూడి, మే 18 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కారంపూడిలో కర్ఫ్యూ కొనసాగుతూనే ఉంది. ఈ నెల 14వ తేదీన వైఎస్సార్‌సీపీ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేసిన విధ్వంసంతో పోలీసు అధికారులు జాగ్రత్త చర్యల్లో భాగంగా నిఘాను పెంచారు. ఇప్పటికే ఇరుపార్టీలకు చెందిన సుమారు 45 మందిని అదుపులోకి



తీసుకున్నట్లు సమాచారం. మరికొందరు ముఖ్యనేతల కోసం అన్వేషణ చేస్తున్నట్లు సమాచారం. కేంద్ర ఎన్నికల సంంఘం సిట్ అధికారుల బృందాన్ని నియమించడంతో కారంపూడిలో ఇరుపార్టీల నేతల విధ్వంసంపై పూర్తిస్థాయిలో విచారించనున్నట్లు తెలుస్తుంది. జూన్ 18వ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లోనే ఉంటుందని పోలీసు అధికారుల నుంచి తెలుస్తుంది. గత నాలుగు రోజుల నుంచి వ్యాపార సంస్థలు మూసివేయడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. చెక్‌పోస్టు సెంటర్, పిడుగురాళ్ల రోడ్డు, మాచర్ల రోడ్డులలో పోలీసు అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. కొత్త వ్యక్తులు సంచరిస్తున్నారనే అనుమానంతో సీఐ నారాయణస్వామి అదనపు బలగాలతో నిఘా ఏర్పాటు చేశారు.

**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

త్రిపురనేని పరంధరామయ్య కుమారుడు బసవపున్నయ్య గారికి చెందిన పొన్నూరు టౌన్ భావనగర్ కాలనీ నందలి గ్రామ డి.నెం. 213-1బి2 రు దాఖల చ.గ. 388-8లు నివేశ స్థలము నందలి డోర్‌నెం. 1-3-45రు గల ఆర్‌సిసి డాబాయిల్లు వగైరాలకు చెందిన పుస్తకము ద.నెం.2892/2023 రు గా రిజిష్టరు కాబడిన ద.నెం. 736/1966 ఒరిజినల్, లింకు దస్తా వేజు జిరాక్స్ తీసుకొని వస్తుండగా పోయినది. దొరికిన వారు : 9440448366.

8 TERA PAGE .qxd:8 TERA PAGE .qxd 01/01/01 7:58 AM Page 1






# 'యావరేజ్ స్టూడెంట్ నాన్ని బోల్డ్ ఫస్ట్‌లుక్

మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఆ సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు ఆడియోన్స్ ప్రశంసలు కూడా అందుకున్నారు. అయితే ఈ దర్శకుడు ఇప్పుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'యావరేజ్ స్టూడెంట్ నాన్ని అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహాదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పే బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ యూత్‌ఫుల్ లవ్, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్ ప్రమోషన్స్‌ను చిత్ర యూనిట్ ప్రారంభించింది. ఈ మూవీ ఫస్ట్ లుక్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ బోల్డ్ అండ్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య ఎలాంటి కెమిస్ట్రీ ఉంటుందో అర్థమవుతోంది. స్నేహ మాలవ్య, సాహిబా భాసిన్, వివియా సంత్‌లు హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి సజీష్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, కార్తీక్ బి కొడకండ్ల సంగీతం అందిస్తున్నారు. ఉద్ధవ్ ఎస్‌బి ఈ చిత్రానికి ఎడిటర్ సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు త్వరలోనే ప్రకటించనున్నారు. తారాగణం: పవన్ కుమార్ కొత్తూరి, స్నేహ, సాహిబా భాసిన్, వివియా సంత్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, ఖలేజా గిరి తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: పవన్ కుమార్ కొత్తూరి, నిర్మాతలు: పవన్ కుమార్‌కె. బిషాలి గోయెల్, సంగీతం: కార్తీక్ బి కొడకండ్ల, డిఒపి: సజీస్ రాజేంద్రన్, ఎడిటర్: ఉద్ధవ్ ఎస్‌బి సాంగ్స్ కొరియోగ్రఫీ: రాజు మాస్టర్, ఫైట్స్ కొరియోగ్రఫీ: రాజు మస్టార్, ఫైట్స్: నందు, పిఆర్ఒ: ఎస్ఆర్ ప్రమోషన్స్ (సాయిసతీష్).



# శివ కంఠంనేని తాజా చిత్రం 'బిగ్ బ్రదర్స్

'రాజమౌళి ఆఫ్ భోజపుర్ని గోసింగి సుబ్బారావు రీ -ఎంట్రీ అక్కడొకడుంటాడు, మధురపూడి గ్రామం అనే నేను, రాఘవరెడ్డి 'చిత్రాలతో రివార్డులు, అవార్డులు దండిగా పొందిన బహుముఖ ప్రతిభాశాలి శివకంఠంనేని టైటిల్ రోల్ ప్లే చేసిన 'బిగ్ బ్రదర్స్ సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల కానుంది. భోజపురిలో అపజయం అనేది లేకుండా దూసుకుపోతూ 'రాజమౌళి ఆఫ్ భోజపుర్నిగా నీరాజనాలు అందుకుంటున్న ప్రముఖ దర్శకులు గోసంగి సుబ్బారావు చాలా విరామం అనంతరం తెలుగులో రీ -ఎంట్రీ ఇస్తూ రూపొందించిన 'బిగ్ బ్రదర్స్ చిత్రానికి లైట్ హౌస్ సినీ మ్యూజిక్ పతాకంపై జి. రాంబాబు యాదవ్ సమర్పణలో కె. శివశంకర్ రావు. ఆర్.వెంకటేశ్వర రావు సంయుక్తంగా నిర్మించారు. ఘంటా శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. చిత్రం విడుదల సందర్భంగా దర్శక సంచలనం గోసంగి సుబ్బారావు మాట్లాడుతూ.. 'అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఫ్యామిలీ



డ్రామా, సెంటిమెంట్ దట్టించి ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన 'బిగ్ బ్రదర్ శివకంఠం నేని మరోసారి ఇందులో అవార్డు విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబరిచారు. నందమూరి కళ్యాణ్ రామ్ సూపర్‌హిట్ చిత్రం 'బింబిసార్ను యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన ఫైట్ మాస్టర్ రామకృష్ణ డిజైన్ చేసిన రొమాంచిత పోరాటాలు 'బిగ్ బ్రదర్ చిత్రానికి బిగ్‌ఎట్రాక్షన్ ఈ నెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీగా విడుదల చేస్తున్నాం. ఈ చిత్రంతో తెలుగులో రీ-ఎంట్రీ ఇస్తుండడం చాలా సంతోషంగా ఉంది. ఇకపై తెలుగులో వరుసగా సినిమాలు చేస్తాన్న అన్నారు. గౌతంరాజు, గుండు సుదర్శన్, రాజేందర్ ఇతర ముఖ్యపాత్రలు పోషించిన చిత్రానికి పి.ఆర్ఒ: ధీరజ్-అప్పాజీ డ్యాన్స్: రాజుపైడి స్టంట్స్: రామకృష్ణ, ఎడిటింగ్: సంతోష్, కెమెరా:ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఘంటా శ్రీనివాసరావు, సమర్పణ, జి.రాంబాబు యాదవ్, నిర్మాతలు: కె.శివశంకర్ రావు-ఆర్.వెంకటేశ్వర రావు, రచన- దర్శకత్వం: గోసంగి సుబ్బారావు.

# పదేళ్లు పూర్తి చేసుకున్న 'మనన్ణ

లెజెండరీ అక్కినేని నాగేశ్వర రావు, నాగచైతన్య, అఖిల్, అన్నపూర్ణ స్టూడియోస్ క్లాసిక్ 'మనన్ణ పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ తెలంగాణలో మే 23న స్పెషల్ షోలు. 'మనన్ణ విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ క్లాసిక్ ఎంటర్‌టైన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. మే 23న రెండు తెలుగు రాష్ట్రాలలో 'మనన్ణ స్పెషల్ షోలని ప్రదర్శించబోతున్నారు. హైదరాబాద్, విజయవాడ, వైజాగ్‌లో ఇప్పటికే బుకింగ్స్ ఓపెన్ చేశారు. ఈ మ్యాజికల్ అప్‌డేట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియాలో పంచు కుంటూ మనం తెలుగు ప్రేక్షకుల హృద యాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన చిత్రం. థియేటర్లలో మరోసారి సెలబ్రేట్ చేసుకుం దాన్ణ అని ట్వీట్ చేశారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ అందించిన ఆల్బమ్ ఎవర్ గ్రీన్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానులు, ప్రేక్షకులని మరోసారి మెస్మరిజ్ చేయబోతోంది. మనం నా మనసులో చాలా ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. 10 సంవత్సరాల వేడుకలను జరుపుకోవడానికి తిరిగి థియేటర్లలోకి తీసుకువస్తున్నందుకు చాలా ఆనందంగా వుంద్ణి అని హీరో నాగచైతన్య ట్వీట్ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్టాత్మక నిర్మాణంలో, ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో విక్రమ్‌కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అక్కినేని మూడు తరాల హీరోలు కలిసి తెరపై కనిపించడం ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసింది.



# 'హిట్‌లిస్ట్' టీజర్ లాంచ్!

తమిళ డైరెక్టర్ విక్రమన్ కొడుకు విజయ్ కనిష్క హీరోగా సముద్ర ఖని, శరత్ కుమార్, గౌతమ్ వాసుదేవ్ ముఖ్యపాత్రలో నటించిన సినిమా హిట్‌లిస్ట్. సూర్య కతిర్ కాకల్లార్, కె.కార్తికేయన్ దర్శకత్వంలో ఆర్.కె.సెల్యూలాయిడ్స్‌పై డెరెక్టర్ కె.ఎస్. రవికుమార్ గారు నిర్మిస్తున్న సినిమా. గతంలో ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్లు సినిమాపైన అంచనాలను పెంచగా, సినిమాకి సంబంధించిన టీజర్ వెర్సటైల్ సూర్య చేతుల మీదుగా లాంచ్ చేశారు. యాక్షన్, సస్పెన్స్, క్రైమ్ జోనర్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ చాలా బాగుంది. ప్రెసెంట్ ఆడియన్స్‌ని ఎక్కువగా క్రైమ్, సస్పెన్స్ జానర్ మూవీస్ అట్రాక్ట్ చేస్తున్నాయి. ఇది కూడా ఆ జానర్‌లోకి రావడం అదే విధం గా సినిమాపైన అంచనాలను పెంచేస్తోంది. టీజర్ చూసిన అనంతరం హీరో సూర్య మాట్లాడుతూ, టీజర్ చాలా బాగుంది. సినిమా బాగుంటుందని ఆశిస్తున్నారు. ఖచ్చితంగా ఈ సినిమా విజయ్ కనిష్కకి ఈటీంకి మంచి సక్సెస్ ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అన్నారు. నటీనటులు: విజయ్ కనిష్క, శరత్ కుమార్, సముద్ర ఖని, గౌతమ్ వాసుదేవ మీనన్, మునిష్కాంత్ కింగ్స్‌లే, సితార స్మృతి వెంకట్, రామచంద్ర రాజు(కేజి ఎఫ్ గరుడ), ఐశ్వర దత్త, అభినక్షత్రం. టెక్నీషియన్స్: నిర్మాణం: ఆర్.కె. సెల్లూ లాయిడ్స్, నిర్మాత: కె.ఎస్.రవికుమార్, ఎడిటర్: జాన్ అబ్రహం, మ్యూజిక్: సి.సత్య, డిఒపి: కె.రామచరణ్, కథ: ఎస్.దేవరాజ్, దర్శకత్వం: సూర్యకతిర్ కాకల్లార్, కే.కార్తికేయన్, తెలుగు రాష్ట్రాల రిలీజ్: శ్రీ శ్రీనివాస స్క్రీన్స్, శ్రీశ్రీనివాస ఇన్ఫ్రా, బెక్కం ప్రొడక్షన్స్, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం, పిఆర్ఒ: వి. మధు.



# హనీమూన్ ఎక్స్‌ప్రెస్ నుంచి మూడోపాట

ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ (యుఎస్ఎ) సమర్పణలో న్యూరీల్ ఇండియా ఎంటర్‌టైన్ మెంట్స్ ప్రైవేటు లిమిటెడ్ పతాకంపై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం "హనీమూన్ ఎక్స్‌ప్రెస్ణ తని కెళ్ల భరణి, సుహాసినిముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాలశేఖరుని రచయిత దర్శకుడు.



కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కెకెఆర్, బాలరాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీని నిర్మించారు. ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం నుంచి సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ స్వరపరిచిన రెండు రొమాంటిక్ మెలోడీ పాటలు విడుదలై ఇంటర్నెట్‌లో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఇప్పుడు మూడోపాట ను యాక్షన్ హీరో అడవి శేష్ చేతుల మీదుగా చిత్ర యూనిట్ విడుదల చేశారు.

# 'డర్టీఫెలో' మూవీ ట్రైలర్

శ్రీమతి గూడూరు భద్రకాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై శాంతి చంద్ర, దీపిక, సింగ్ మిస్ ఇండియా 2022 సిమ్రితి హీరో హీరోయిన్లుగా, ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో జి.యస్.బాబు నిర్మించిన చిత్రం 'డర్టీఫెల్ణో ఈ సినిమా మే 24న గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. సంస్థ కార్యాలయంలో ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర మూవీ దర్శకులు మల్లిడి వశిష్ట ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో శాంతిచంద్ర దర్శకులు మూర్తి సాయి ఆడారి, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సినిమా సాంగ్స్ మధుర ఆడియో ద్వారా మార్కెట్లో రిలీజ్ అయ్యాయి. దర్శకుడు మల్లిడి వశిష్ఠ మాట్లా డుతూ. శాంతి చంద్ర హీరోగా నటించిన డర్టీఫెలో సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేయడం జరిగింది. మే 24న రిలీజ్ అవుతున్న ఈ సినిమా నుంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిత్ర హీరో శాంతి చంద్ర మాట్లాడుతూ, మా డర్టీఫెలో సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసి టీమ్‌ని అభినం దించిన మల్లిడి వశిష్ఠ గారికి ధన్యవాదములు. ఇటీవల మధుర ఆడియో ద్వారా రిలీజ్ అయిన అన్నీ పాటలు మంచి రెస్పాన్స్‌ను సొంతం చేసుకొన్నాయి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది అని అన్నారు. చిత్ర దర్శ కులు మూర్తి సాయి ఆడారి మాట్లాడుతూ, డర్టీఫెలో ట్రైలర్‌ను దర్శకుడు వశిష్ఠ ఆవిష్కరించడం చాలా హ్యాపీగా ఉంది. మే 24న రిలీజ్ అవుతున్న ఈ సినిమాలో అన్ని వర్గాల ప్రేక్షకులు ఆకట్టుకునే అంశాలు ఉంటాయి అని అన్నారు. నటీనటులు: శాంతిచంద్ర, దీపిక సింగ్, సిమ్రిత్, నికిష రంగ్ వాలా హీరో హీరోయిన్లుగా నటించగా, సత్యప్రకాష్, నాగి నిడు, ఎఫ్ ఎమ్ బాబాయ్, కుమరన్, జయశ్రీ, సురేంద్ర తదితరులు. సాంకేతిక నిపుణులు: సమర్పణ: శ్రీమతి గూడూరు భద్రకాళీ, బ్యానర్: రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్, నిర్మత, జి.యస్.బాబు, స్టోరీ, స్క్రీన్‌ప్లే డైరెక్షన్: ఆడారి మూర్తి సాయి. డిఒపి: రామకృష్ణ, యస్. మ్యూజిక్: డాక్టర్. పి.సతీష్ కుమార్, ఎడిటర్: జీపీ, ఫైట్స్: శంకర్, కొరియోగ్రఫీ: కపిల్ అండ్ ఈశ్వర్.



# జూన్ 14న 'నీ దారే నీ కథ'

వంశీ జొన్నలగడ్డ దర్శకత్వం వహించిన, సంగీత ఆధారిత కథ ఆక్షణీయమైన సినిమాటిక్ అను భవాన్ని అందిస్తుంది. యువత, ఆకర్షణీయమైన కథాంశంతో మనసును కదిలించే సంగీతాన్ని మిళి తం చేస్తుంది. ఈ చిత్రం అభిరుచి, స్నేహం, మన కలలను సాధించాలనే సంకల్పం, తండ్రీ కొడుకుల మధ్య ఉన్న బంధం వంటి ఇతివృత్తాలను కలిగి ఉంది. ప్రేక్షకులు భావోద్వేగాల రోలర్ కోస్టర్ లా ఫీల్ అవుతారు. సంగీతం స్వరాన్ని సెట్ చేస్తుంది. ఈ చిత్రం యొక్క ముఖ్య విషయం. జీవిత సవాళ్ల మధ్య పట్టుదల తో కూడి ఉంది. ప్రతిభావంతులైన తారాగణం, అన్ని వయసుల ప్రేక్షకులను అలరించేలా రూపొందించిన స్క్రీన్‌ప్లే 'నీ దారే నీ కథ్ణ ప్రతి ఒక్కరూ తప్పక చూడవలసిన చిత్రం. నటీనటులు: ప్రియ తమ్ మంతిని, విజయ విక్రాంత్, అనంత పద్మశాల, అంజన బాలాజీ, వేద్. టెక్నికల్ టీం: బ్యానర్: జెవి ప్రొడక్షన్స్, నిర్మాతలు: వంశీ జొన్నగడ్డ, తేజేష్ వీర, శైలజ జొన్నల గడ్డ, రచయితలు: మురళి కాంత్, జొన్నల గడ్డ, సంగీతం: ఆల్బర్టో గురియోలి, సినిమాటోగ్రాఫర్: ఎలెక్స్ కావు కాస్ట్యూమ్ డిజైనర్: హర్షిత తోట, ఎడిటర్: విపిన్ సామ్యూల్, దర్శకుడు: వంశీ జొన్నలగడ్డ, పిఆర్‌వో: మధు విఆర్.



# హీరోగా 'సిద్ధార్థ్ 40ణ అనౌన్స్‌మెంట్

సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా యాక్టర్ సిద్ధార్థ్ చిత్ర పరిశ్రమలో 21 సంవత్సరాల అద్భుతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ప్రతి పరిశ్రమలో శాశ్వత ప్రభావాన్ని చూపారు. అతను ఎంచుకునే కథలు, పాత్రల, అసాధారణమైన పెర్ఫార్మెన్స్‌తో అద్భుతంగా అలరిస్తున్నాయి. బాలీవుడ్ 'రంగ దే బసంత్ణి తో చెరగని ముద్రవేశారు. తెలుగులో 'బొమ్మరిల్లు'తో ప్రేక్షకులమన్నలు పొందారు. తమిళ పరిశ్రమలో పలు జోనర్‌లలో మెరిసి.. సినిమా, నటనపై తనకున్న గొప్ప అభిరుచిని చూపిం చారు సిద్ధార్థ్. ఆయన లేటెస్ట్ ప్రాజెక్ట్ 'చిత్త్ణ ప్రేక్షకుల మన్నలు పొందారు. ఇప్పుడు, సిద్ధార్థ్, 'సిద్ధార్థ్ 40ణ (వర్కింగ్ టైటిల్) పేరుతో మరో ఎక్సయిటింగ్ మూవీకోసం యూనిట్‌తో చేతులు కలి పారు. ఈ



ఆప్ కమింగ్ ప్రాజెక్టును '8 తొట్టక్కళ్ణ్ పేరు పొందిన శ్రీగణేష్ దర్శకత్వం వహిస్తు న్నారు. హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ 'యూనివర్సల్ ఆడియన్స్ అభిరుచులను అస్వాదించే మంచి కంటెంట్‌ను అందించాలనే దృక్పథాన్ని కలిగి ఉన్న మన పరిశ్రమలోని యంగ్ టీంతో కలిసి పని చేస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఆయన మంచి సినిమాతో పరిశ్రమను ఉన్న తంగా తీర్చిదిద్దాలని కలలు కనే నిర్మాత. మా అంకితభావం, ఫ్యాషన్‌తో ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించే సినిమాని అందిస్తాయనే నమ్మకం నాకుంద్ణి అన్నారు. దర్శకుడు శ్రీ గణేష్ మాట్లాడుతూ, నేను స్క్రిప్ట్ వర్క్ చేయడం ప్రారంభించినప్పుడు యూత్‌తో పాటు పరిణతి గల నటుడు కావాలని భావించాను అన్నారు. నిర్మాత అరుణ్ విశ్వ మాట్లాడుతూ శాంతి టాకీస్‌కి మా అమ్మ పేరు పెట్టాం. మా అమ్మ థియేటర్లలో చూసి ఆనందించగలిగే ప్రాజెక్ట్‌లనే ఎంచుకోవాలని భావిస్తాను. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకర్షించే కమర్షియల్ చిత్రాలని రూపొందించడమే శాంతి టాకీస్ లక్ష్యం. శ్రీ గణేష్ అద్భుతమైన రచన చాలా ఆకట్టుకుంటుంది. అతను స్క్రిప్ట్ వివరించినపుడు, ఇది అన్ని వయసుల ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా, భాష సరిహద్దులకు అతీతంగా ఆకర్షించే చిత్రం అని నేను బలంగా నమ్మాను. సినిమాపై సిద్ధార్థ్‌కు ఉన్న ఫ్యాషన్ అద్భుతం. నేను అతనితో పని చేయడానికి సంతోషిస్తున్నారు. మేము త్వరలో సర్‌ప్రైజింగ్ అనౌన్స్‌మెంట్స్ చేస్తాం్ణ అన్నారు.



# 'ఏసీఈ్ణ ఫస్ట్‌లుక్, టైటిల్ టీజర్ విడుదల!

విజయ సేతుపతి, రుక్మిణి వసంత్ లీడ్‌రోల్స్‌లో ఆరుముగ కుమార్ దర్శకత్వంలో ఓ కమర్షియల్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది. యోగి బాబు, పి.ఎస్.అవినాష్, దివ్య పిళ్లై, బబ్లూ, రాజ్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటు లు కీలకపాత్రలో నటిస్తున్నారు. కరణ్ బహ దూర్ రావత్ సినిమా టోగ్రఫీని నిర్వహిస్తుం డగా, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనింగ్ ఎ.కె.ముత్తు, ఆర్. గోవిందరాజ్ ఎడిటింగ్, 'ఏసీఈ్ణ అనే డిఫరెంట్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ కంప్లీట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్రాండ్‌గా నిర్మిస్తుంది. సోషల్ మీడియా, ఇంట ర్నెట్‌లో రివీల్ చేసిన ఫస్ట్‌లుక్‌లో విజయ్ సేతుపతి యూత్‌ఫుల్, స్మోకింగ్‌పైప్ డ్రెస్ వేస్తూ కనిపించి అందరినీ ఆకర్షించారు. ఇది సినిమా గురించి అభిమానులలో క్యూరియా సిటీని పెంచింది. స్టార్‌కాస్ట్, ఆకట్టుకునే నేపథ్య సంగీతం, విజయ్ సేతుపతి ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్‌ని ప్రజెంట్ చేసిన ఈ సినిమా టీజర్ అభిమానులను ఆకట్టుకుంది. టీజర్‌లో యోగిబాబు కామిక్ రియాక్షన్ హ్యూమర్ రేకెత్తిస్తుంది. ఇది సినిమా హిలేరియస్ క్రైమ్- కామెడీ థ్రిల్లర్‌గా ఉంటుందని తెలియజేస్తుంది. ఈ విజువల్ గ్లింప్స్, టైటిల్ ప్రివ్యూ, జస్టిన్ ప్రభాకరన్ కంపోజ్ చేసిన అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పాటు యానిమేటెడ్ ఫార్మాట్‌లో పాత్రల యొక్క ముఖ్యమైన అంశాలు రివిల్ చేయడం వల్ల ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది. సినిమా సింగిల్ ట్రాక్, టీజర్‌ని అభిమానులందరూ ఆస్వాదించేలా త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రొడక్షన్ టీమ్ అనౌన్స్ చేసింది. ఈ ఏడాది 'మక్కల్ సెల్వన్ణ విజయ సేతుపతికి 'ఏసీఈ్ణ రెండో సినిమా కావడం అంచనాలు భారీగా పెరిగాయి.

19- -5 pg Cheli 9.qxd:19- -5 pg Cheli 9.qxd 01/01/01 7:59 AM Page 1



# సెరమైడ్స్ క్రీములు మాయ చేసేనా?



బ్యూటీ రంగంలో పుట్టుకొచ్చే కొత్త ట్రెండ్‌లెన్నో! గత కొద్దికాలంగా తారలు సహా అందరినోటా సెరమైడ్ మాటే ! దీంతో ఈ ఏడాది అందరూ దృష్టిపెడుతున్న వాటిల్లో సెరమైడ్ క్రీములు ముందున్నాయి. వాళ్లన్నట్లుగా నిజంగానే ఇవి మాయ చేస్తాయా? నిపుణులేం అంటున్నారంటే..

- చర్మం పొడిబారి, కళావిహీనంగా తయారవడం, త్వరగా వృద్ధాప్యఛాయలు కనిపించడం.. వయసుతో సంబంధం లేకుండా చాలామంది ఎదురొకుంటున్న సమస్యలే ఇవి! వీటికి చాలామంది సూచిస్తున్న పరిష్కారం సెరమైడ్స్. ఈ లిపిడ్ మాలిక్యుల్స్ చర్మంపొడిబారడాన్నీ, దాని కారణంగా వచ్చే అనేక సమస్యలనూ అడ్డుకుంటాయి. మిగతా మాయిశ్చరైజర్లు చేసేదీ అదే కదా! అవీ తేమని అందిస్తాయి కదా అంటారా? మిగతావి చర్మంపై ఒక పొరలా ఏర్పడతాయి. కానీ సెరమైడ్స్ చర్మంలోనికి చొచ్చుకొని పోతాయి. ఒకరకంగా చర్మంలోని తేమ బయటికి పోకుండా సహజ అవరోధంలా పనిచేస్తాయి. అదీ తాత్కాలికం కాదు.. దీర్ఘకాల ప్రయోజనాన్ని అందిస్తాయి.
- చర్మంలో సహజంగానే సెరమైడ్స్ అంటాయి. అయితే వయసు ఎదిగేకొద్దీ అవి తగ్గి, చర్మం పొడిబారుతూ వస్తుంది. దానికి అడ్డుకట్ట వేయడానికి వాటిని ఇలా క్రీముల రూపంలో వాడాలి. పైగా ఇవి అన్ని చర్మతత్వాల వారికీ సరిపడతాయి. వారికి తగ్గట్టుగా నక్రీమ్, జెల్‌ల్లో అనువైనది ఎందుకంటే సరిపోతుంది.
- అందరూ చెబుతున్నారని మేమూ వాడుతున్నాం. కానీ ప్రయోజనమే పెద్ద కనిపించలేదు అంటారా? చాలామంది ఎంపిక ఎవరో బాగుందన్నారనో లేదా ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం ఆధారం ఉంటుంది. ఈసారి కొనేముందు ఎంత శాతం సెరమైడ్స్ వాడారు? కొలెస్ట్రాల్, ఫ్యాటీ యాసిడ్లు వంటివి ఉన్నాయా అన్నదీ గమనించుకోండి. ఇంకా కేవలం న క్రీములపైనే ఆధారపడొద్దు. దానికి సాయంగా తాజా, ఆరోగ్యకరమైన ఆహారం, నీళ్ల తీసుకోవడం తగినంత నిద్ర పోవడం వంటివీ చేయాలి. అప్పుడే ఆ మాయిశ్చరైజర్ ప్రభావ వంతంగా పనిచేస్తుంది. అందమైన, ఆరోగ్యకర మైన చర్మం మీ సొంతమవుతుంది. ★

# వేలమంది అమ్మాయిల విముక్తి కోసం..



**పగలంతా ఆ చిన్నారి ఎదురుచూసేది రాత్రి ఎప్పుడవుతుందా అనే! ఎంచక్కా నాన్న పక్కగా చేరి, బోలెడు కథలు వినొచ్చు. ఆ కథలోని పాత్రలన్నీ కళ్ల ముందు కదులుతూ ఉంటే.. ఎప్పుడు నిద్రలోకి జారేదో కూడా తెలియదు. వాటిపై ప్రేమతో మరిన్ని కథల్ని రాసిన ఆ అమ్మాయి తరవాత నిజాల్ని వెలికి తీయడం ప్రారంభించింది. అంతేనా..కొన్ని వేలమంది అమ్మాయిల విముక్తికీ, కఠిన చట్టాలకూ కారణమైంది.**

**రుచిరా గుప్తా.. ఎవరీమె?**

ప్రఖ్యాత 'ఎమ్మా' పురస్కారాలను అందించే వేదికది. దానిపై నిల్చొన్నారు రుచిరా. తన డాక్యుమెంటరీ 'ద సెల్లింగ్ ఆఫ్ ఇన్నోసెంట్స్' అవుట్‌స్టాండింగ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం కేటగిరీలో పురస్కారానికి ఎంపికైంది. చుట్టూ కళ్లు మిరుమిట్లు గొలిపే లైట్లు, ఫ్లాష్‌మనే కెమెరాలు, ప్రముఖుల ప్రశంసలు వెల్లువెత్తుతున్నా.. ఆమె మనసంతా డాక్యుమెంటరీలోని అమాయక ముఖాలపైనే ఉంది. అందుకే వారికోసం ఏదైనా చేయాలనుకున్నారామె. కోల్‌కతాలోని మార్వాడీ కుటుంబం రుచిరాది, నాన్న చెప్పి కథలకు ప్రభావితమై పదేళ్లు కూడా లేని వయసులో స్కూల్ మేగజీన్ కోసం ఆటోబయోగ్రఫీ ఆఫ్ పెన్సిల్ రాశారు. అది తెచ్చిన ప్రశంసలతో జర్నలిస్ట్ అవ్వాలనుకున్నారు. చదువుకుంటున్న రోజుల్లోనే 'టెలిగ్రాఫ్'లో చేరారు. 20 ఏళ్లు కూడా లేని రుచిరాని చూసి అంతా 'కిడ్డీ' అని పిలిచేవాళ్లట. ఇకప్పుడు అంతా చిన్నపిల్లగా లెక్కేసినా రుచిరా.. తరవాత మహిళలు, నిమ్నవర్గాల గొంతుకగా మారి ఎన్నో విషయాలను వెలుగులోకి తీసుకొచ్చి, ఆశ్చర్యపరిచారు. బిబిసి సహా ప్రముఖ వార్తాసంస్థలతో కలిసి పనిచేశారు.

**జర్నలిజం వదిలి...** న్యూస్ కవరేజీ కోసం ఓ సారి నేపాల్ పర్వత ప్రాంతాల్లోని గ్రామాలకు వెళ్లారు రుచిరా. ఎక్కడా ఈడొచ్చిన అమ్మాయిల జాడేలేదు. అదేమని ప్రశ్నిస్తే.. వాళ్లంతా ముంబయిలో ఉన్నా'రన్న సమాధానం వచ్చింది. సందేహించిన ఆమె సమాచారం సేకరిస్తూ వెళ్తే అతిపెద్ద మిమెన్ ట్రాఫికింగ్ గురించి తెలిసింది. దాన్నే 'ద సెల్లింగ్ ఆఫ్ ఇన్నోసెంట్స్' ద్వారా ప్రపంచం ముందు ఉంచారు రుచిరా. తరవాత జర్నలిజాన్ని వదిలి ఐక్యరాజ్యసమితిలో కన్సల్టెంట్‌గా చేరారు. సెక్స్ వర్కర్లుగా మారిన మహిళల జీవితాలపై అధ్యయనం చేసి, ముంబయి రెడ్‌లైట్ ఏరియాకు చేరుకున్నారు. తన డాక్యుమెంటరీ చూపి, వాళ్ల జీవితాల్లో మార్పు తేగలనన్నారు. అలా తనతో నడిచిన 22 మంది ఆడవాళ్లతో 2002లో 'అప్‌నే ఆప్ విమెన్ వరల్డ్‌వైడ్' ప్రారంభించారు రుచిరా.

**తలరాతలు మార్చి...** పిల్లలకు స్కూలు సదుపాయం.. ఆ మహిళలకు గుర్తింపు కార్డులు, ప్రభుత్వ సబ్సిడీలు, తిండి, హెల్త్‌కేర్, ఉచితగృహాలు అందేలా చూడటమే కాదు, స్వయం సంఘాలుగా ఏర్పాటు చేసి, ఉపాధి కల్పించారు. అలా దాదాపు 25వేల మందిని ఆ మురికికూపం నుంచి బయటపడేశారు. అమ్మాయిలకు స్వీయరక్షణ తరగతులనూ ఏర్పాటు చేశారు. వారు కుదురుకున్నాక సేకరించిన సమాచారంతో దాదాపు 100మంది హ్యూమన్ ట్రాఫికర్లు జైలుకి వెళ్లేలా చేశారు. ఈమె సేవలు భారత్‌తోపాటు నేపాల్, థాయ్‌లాండ్, ఇరాన్, యూఎస్ సహా ఎన్నో దేశాలకూ విస్తరించాయి. ఈ క్రమంలో ఫ్రెంచ్ అత్యుత్తమ పురస్కారం, క్లింటన్ గ్లోబల్ సిటిజన్ అవార్డు సహా పురస్కారాలెన్నో అందుకున్నారు. అంతేకాదు, యూఎన్ ట్రాఫికింగ్ ఫండ్, నట్రాఫికింగ్ విక్టిమ్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌కు కారణమయ్యారు. సెక్స్ ట్రాఫికింగ్‌పై కోర్సులు రూపొందించి, న్యూయార్క్ యూనివర్సిటీ సహా పలు విశ్వవిద్యాలయాల్లో బోధనలూ కొనసాగించారు. ఈ క్రమంలో ఆమె దాటుకొచ్చిన అపాయాలూ ఎన్నో! 'ఓరోజు ఇలాగే మురికికూపంలో చిక్కుకున్న అమ్మాయిలతో మాట్లాడుతున్నా. ఈ సంగతి తెలిసి ఒక వ్యక్తి మెడ మీద కత్తి పెట్టి, 'మర్యాదగా వెళ్లిపోకపోతే చస్తావ్' అని బెదిరించాడు. ఒక్కగది. తలుపును అడ్డగిస్తూ అతను. తప్పించుకునే మార్గం లేదు. మెడకి గాయమై రక్తం కారుతున్నా.. నేను భయపడలేదు. నా కళ్లల్లో ధైర్యాన్ని చూసిన ఆ ఆడవాళ్లు అతన్ని ఎదురించారు. వలంటీర్లు చనిపోయారు. పోలీసులతోనూ ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా నా పోరాటం ఆపలేదు' అనే రుచిరా అమ్మాయిల్లో స్ఫూర్తిని నింపడానికి తను చూసిన కథలతో 'ఐ కిక్ అండ్ ఐ ఫ్లయ్' అనే పుస్తకాన్ని రాశారు. నువ్వీ వృత్తిలో కొనసాగకపోతే వేరే అమ్మాయిలకు ప్రమాద'మని చెప్పి ఫాతిమాని వేశ్యావృత్తిలోకి బలవంతంగా దింపాలనుకున్నారు. మిగతావారిలా తన తలరాత ఇంతే అని సరిపెట్టుకోవాలి. అన ఎకోలేదా 15 ఏళ్లమ్మాయి. చనిపోయినా పర్లేదను కొని పారిపోయి మా దగ్గరికి వచ్చింది. చిగురు టాకులా వణుకుతోన్న ఆమెను మేం ఆదరించడమే కాదు, తిరిగి పంపకుండా ఉండటానికి చాలానే కష్టపడ్డాం. ఇప్పుడా అమ్మాయి బాగా చదువుకుంది. నాయకురాలిగా మారి, తనలాంటి వారి తరఫున పోరాడుతోంది. తన చెల్లినీ ఆ మార్గం నుంచి బయటపడేసింది. ఇలాంటి సంతృప్తినిచ్చే కథలెన్నో. నాకిప్పుడు 60 ఏళ్లు. అమ్మాయిలను కొనడం అమ్మడం ఉండకూడదు. ఆ లక్ష్యంతోనే పోరాడతా'నంటారు రుచిరా. ★



# ఆడేద్దామా తొక్కుడు బిళ్ల



**తొక్కుడు బిళ్ల ఆట పేరు వినగానే.. చిన్నప్పుడు** మనం ఆడిన రోజులు గుర్తొస్తున్నాయి కదా! అయితే, మనం దీన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఆడే ఆటగా, ముఖ్యంగా మనం భారతీయ చిన్నారులు ఆడుకునేదిగా భావిస్తాం. కానీ, హాప్‌స్కాచ్ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా దీనికున్న పాపులారిటీ అంతా ఇంతా కాదు. అతి పురాతనమైన ఈ క్రీడ, రోమన్ల పాలనా కాలంలో బ్రిటన్‌లో ప్రారంభమైందని చెబుతారు. అయితే, బ్రిటిష్ సామ్రాజ్యంలో సైనిక శిక్షణ కోసం సుమారు వంద అడుగులు పొడవుతో ఉండే కోర్టుల్లో ఈ ఆటను ఆడించేవారట. ఆ తరవాత అనేక మార్పులకు లోనై.. ఒక్కో ప్రాంతంలో ఒక్కో తీరున ఈ ఆటను ఆడేస్తున్నారు. పది అంకెలు వచ్చేలా నేలపై పెద్ద పెద్ద గడులతో నిలుపు, అడ్డంగా ఆకులతో కోర్టుని గీస్తారు. ఆడేవారు బయట నిలబడి కాయిన్ లేదా పెంకుని అందులో వేసి ఒంటికాలితో వెళ్లి తేవాలి. ఈ క్రీడ ఏకాగ్రతనూ, చేతికీ, మెదడుకీ మధ్య సమన్వయాన్ని పెంచుతుంది. మరింకెందుకాలస్యం. వేసవి సెలవుల్లో పిల్లలతో ఆడించేయండి వాళ్లూ కొత్తగా ఉండే అని సంబరపడతారు. ★

## చెలి చిట్కా

చేపలు బురదవాసన, నీచువాసన రాకుండా వాటిని ముక్కలుగా తరగటానికి ముందు ఒక గంటపాటు ఉప్పునీటిలో వేసినతర్వాత శుభ్రమైన నీటితో కడగండి. ★

# రుచికరమైన మామిడి పచ్చళ్లు

ఎండాకాలం.. మే నెల సగం అయిపోయింది. మామిడి కాయలు టెంక కట్టి ఎదురు చూస్తున్నాయి. జాడీలు స్నానాలు చేసి ఎండలో సేదదీరుతుంటాయి. ఇంట్లో మిక్సీలు గిర్‌ర్‌ర్ అంటూ గోల చేస్తుంటాయి. మామిడి కాయలు కొట్టే కత్తి పుల్లదారి పదునుదేలింది. ముక్కలు కొట్టండి.. పళ్లెంలో వేయండి.కారం కలపండి. జాడీలకెత్తండీ.. పళ్లెంలో వేడి వేడి అన్నం వేసి కలపండి. ఇంటిల్లిపాదీ ఆవురావురుమని తినవచ్చు.

## మామిడి ఆవకాయ..

**కావలసినవి :** పచ్చి మామిడి ముక్కలు-కేజీ, పచ్చిశనగలు-50 నగ్రాములు, సన్నఆవాలు-పావు కేజీ, మెంతులు-రెండు టేబుల్ స్పూన్లు, గుంటూరు



మిరపపొడి-పావు కేజీ, ఉప్పు-నూపట యాభై గ్రాములు, పసుపు-టేబుల్ స్పూన్, నువ్వుల నూనెలేదా వేరుశనగనూనె-పావుకేజీ,

**తయారీ :** ఆవకాయ పట్టడానికి ముందు రోజు మిరపకాయలు, ఆవాలు, మెంతులను విడిగా ఎండబెట్టాలి. మరునాడు ఉదయం ఆవాలను మిక్సీలో పొడిచేయాలి. మిరపపొడి రెడీమేడ్‌ది కూడా తీసుకోవచ్చు. కానీ ఆవాలు స్వయంగా చేసుకోవాలి. మామిడి కాయలను కడిగితే నీరుపోయే వరకు తుడిచి ఆరబెట్టాలి. బాగా ఆరిన తర్వాత కాయలకున్న తొడిమ తొలగించాలి. అప్పటికీ సొన కారుతుంటే శుభ్రమైన నూలు వస్త్రంతో తుడిచేయాలి. ఇలా సిద్ధం చేసుకున్న మామిడికాయలను టెంకతో సహా చిన్న ముక్కలు చేసుకోవాలి. శనగలను శుభ్రమైన వస్త్రంతో తుడిచి పక్కన పెట్టాలి. వెడల్పుగా ఉన్న పెద్దపాత్రలో మామిడి ముక్కలు వేయాలి. అందులో శనగలు,ఆవాల పొడి, మిరపపొడి, ఉప్పు, పసుపు వేసే అట్లకాడతో బాగా కలపాలి. మెంతులు కూడా వేసి బాగా కలపాలి. చివరగా నూనెపోసి ముక్కలకు ఒత్తిడికి కలగకుండా అడుగు నుంచి కలిపితే ఆవకాయ రెడీ. దీనిని పింగాణి జాడీలో పెట్టి అంచులకు తెల్లని శుభ్రమైన నూలు వస్త్రాన్ని కట్టాలి. ఆ పైన మూత పెట్టాలి. ఈ జాడీలోనిఆవకాయను రోజూ మూత తీయకూడదు. రోజువారీ వాడుకకు అవసరమైనంత చిన్న జాడీలోకి తీసుకుంటూ ఉంటే ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది.

## నువ్వుల ఆవకాయ..




– కప్పులు, నువ్వులు-ఒకటిన్నర కప్పులు, మిరపపొడి-ముప్పావు కప్పు, ఉప్పు-పావు కప్పు, పసుపు-అరటీ స్పూన్, వేరు శనగ నూనె- ఒకటిన్నర కప్పులు.

**తయారీ :** నువ్వులను తయారీ దోరగా వేయించి చల్లారిన పొడి చేయాలి. మామిడి ముక్కలను వెడల్పు పాత్రలో వేసి అందులో నువ్వుల పొడి, మిరపపొడి, ఉప్పు, పసుపు వేసి అట్లకాడతో బాగా కలపాలి. ఉప్పు, కారం నువ్వుపిండి సమంగా కలిసిన తర్వాత కప్పు నూనెపోసి మళ్లీ కలపాలి. ఈ మిశ్రమాన్ని జాడీలోకి తీసుకుని, మిగిలిన నూనెను పైన తేలేటట్లుపోయాలి. ఇందులో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## బెల్లం ఆవకాయ...

**కావలసినవి :** మామిడి ముక్కలు-అర కేజీ, బెల్లం-అరకేజి, మిరపపొడి-200 నరగాములు, ఉప్పు-200 గ్రాములు, ఆవపిండి-100 గ్రాములు, నూనె-200 గ్రాములు.

**తయారీ :** మామిడి కాయలను శుభ్రంగా కడిగి తుడిచి టెంకతో సహా ముక్కలు చేసుకోవాలి. బెల్లాన్ని తురిమి వెడల్పుపాత్రలో వేసే అందులో మామిడికాయ ముక్కలు, ఆవపిండి, మిరపపొడి, ఉప్పు, కప్పు నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రెండు రోజులపాటు ఎండలో పెట్టాలి. బెల్లం కరిగిపాకంలా జిగురుగా వచ్చినట్లనిపిస్తే సరే, లేకపోతే మూడవ రోజు కూడా ఎండలో పెట్టాలి. పాకం వచ్చిన తర్వాత మిగిలిన నూనె కూడా వేసి బాగా కలిపి జాడీలోకి తీసుకోవాలి. ఈ బెల్లం ఆవకాయను పిల్లలు బాగా ఇష్టపడతారు. ఐరన్ రిచ్ ఫుడ్ కాబట్టి మహిళలు రోజూ తీసుకోవచ్చు.



## వెల్లుల్లి ఆవకాయ ..

**కావలసినవి :** మామిడికాయ ముక్కలు-పావు కేజి లేదా 3, వెల్లుల్లి-200 గ్రాములు, ఉప్పు-100 గ్రాములు, మిరపపొడి-200 గ్రాములు, ఆవాలు-150 గ్రాములు , పసుపు-టీ స్పూన్, మెంతులు - టేబుల్ స్పూన్, నువ్వుల నూనె లేదా వేరుశనగ నూనె- కిలో,



**తయారీ :** ఒక పాత్రలో నూనెపోసి మామిడి ముక్కలను వస్త్రంతో తుడిచి నూనెలో వేయాలి. వెల్లుల్లిపాయలను పొట్టు వలిచి ఒక ప్లేట్‌లో వేసి గాలికి ఆరనివ్వాలి. మరొకపాత్రలో మిరపపొడి,ఆవపిండి,ఉప్పు, పసుపు, మెంతులు వేసి సమంగా కలసేవరకు కలపాలి. ఇప్పుడు వెల్లుల్లి రేకలను వేసి కలపాలి. మామిడి ముక్కలలోని నూనెను ఒక జాడీలోకి పంపాలి. ఇప్పుడు మామిడి ముక్కలలో ముందుగా కలిపి సిద్ధంగా ఉంచిన ఉప్పు, వెల్లుల్లి ఇతర పొడుల మిశ్రమాన్ని వేసి పొడులన్నీ మామిడి ముక్కలకు పట్టేలా కలపాలి. మామిడి ముక్కలను పట్టి ఉన్న నూనె ఈ పొడులను పీల్చుకుని కొంత తడి పొడిగా మారుతుంది. ఈ మిశ్రమాన్ని నూనె వంపుకున్న జాడీలో వేసి అదమాలి. నూనెపైకి తేలుతుంది. వెల్లుల్లి బ్లడ్ థిన్నర్ రక్తాన్ని పలచలబరిచి రక్తనాళాల్లో పూడికలు ఏర్పడకుండా నివారిస్తుంది. కాబట్టి పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ హాయిగా తినవచ్చు. ★

# జల్లెడతో పని లేదు!






ఏదైనా పిండి లేదా రవ్వను ఎక్కువ మొత్తంలో జల్లెడపట్టా లంటే చేతులు నొప్పెడ తాయి. ఇకపై అలా శ్రమించ కుండా సునాయసంగా పని చేసేందుకు ఫ్లోర్ సిఫ్టర్ వచ్చేసింది. ఇది మీట నొక్కితే చాలు.. జల్లెడ పట్టేస్తుంది సౌఖ్యంగా పట్టుకునేందుకు అనుకూలమైన హ్యాండిల్ ఉంది. స్టెయిన్‌లెస్ స్టీలుతో రూపొందిన ఈ పరికరం తుప్పుపట్టదు. ఇందులో రెండు జల్లెడలు అమర్చి ఉంటాయి. పిండి లేదా పంచదార తేలిగ్గా క్రిందికి దిగుతాయి. ★

# దీనత్వం మనలో ఉందా?

అంతర్వాణి



'**ఆత్మవిషయమై దీనులైనవారు** ధన్యులు, పరలోక రాజ్యము వారిది' (మత్తయి 5:3), 'నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు, పరలోక రాజ్యము వారిది' (మత్తయి 5:10). పరలోకంలో ఎలాంటివారికి చోటు ఉంటుందో యేసుప్రభువే స్వయంగా తన మొట్టమొదటి ప్రసంగంలో చెప్పారు. దీనులకు, హింసించబడేవారికి మాత్రమే చోటు ఉంటుంది. గర్విష్ఠులకు, అహంకారులకు ఎంతమాత్రం చోటు ఉండదు. దేవాదిదేవుడే ఈలోకంలో జీవించినప్పుడు ఎంతో దీనత్వంతో జీవించాడు. ఎంత దీనుడు అంటే తండ్రి కోరిక నిమిత్తం మనకోసం తన ప్రాణాలను సైతం ఇచ్చేంత దీనత్వాన్ని ప్రదర్శించాడు. ఏనేరం చేయని ప్రభువు మనకోసం సిలువలో మరణించాడు. మనందరి దోషాలను ఆయన తనపై వేసుకుని, నేరస్తుడిగా మనకుబదులుగా చనిపోయారు.

కొంతమంది దేవుడు తమకు అనుగ్రహించిన తలాంతులను బట్టి గర్విస్తుంటారు. చక్కగా దేవుడి పాటలు పాడగలం అని, సంగీతవాయిద్యాలను చక్కగా వాయించగలమని, తాము ప్రార్థన చేస్తే ఎలాంటి రోగాలైనా ఇట్టే మాయమైపోతాయని, చక్కగా దేవుడి వాక్యాన్ని బోధిస్తామని ఇలా..తమకు తామే హెచ్చించుకుంటూ ఇతరులను తక్కువగా చూస్తుంటారు. దేవుడిని మహిమపర్చాల్సింది పోయి, తమను తామే గొప్పగా చేసుకుంటూ, దేవుడి మహిమను దొంగలిస్తుంటారు. ఇలాంటివారి సేవ ద్వారా దేవుడు ఎలాంటి అద్భుతాలను చేయలేడు. మన ఆధ్యాత్మిక జీవితంలో ఎంతగా తగ్గించుకుంటామో దేవుడు మనవల్ల అంతగా మహిమపర్చబడతాడు. ఆత్మవిషయంలో మనం తగ్గించుకుంటూ సాగిపోవాలి. మనం చేసే ఏ పని అయినా దేవుడి మహిమకోసమే చేయాలి తప్ప, మన పేరుకోసమో, డబ్బుకోసమో లేక మరొక స్వప్రయోజనం కోసమో ఉండకూడదు. అప్పుడే మనం పరలోకంలో సదాదేవుడిని సేవించగలం. మనపై ఎవరు ఎన్ని నిందల్ని మోపినా, లేక అపార్థం చేసుకున్నా సరే, మనం మౌనం వహించాలి. కొన్నిసార్లు మనకు అన్యాయం జరగవచ్చు. మనపై ఏవైనా జరగవచ్చు. ప్రభువు అనుమతి లేనిదే మనల్ని ఎవరూ ఏమీ చేయలేరు. అయితే దేవుడే కొన్నిసార్లు మన సహనాన్ని, ఓర్పును పరీక్షిస్తాడు. లేదా మన విశ్వాసాన్ని, భక్తిని పెంచేందుకు కొన్ని ఇబ్బందులకు గురిచేయవచ్చు. మన భక్తిజీవితం ద్వారా ఇతరులు ప్రభువులో వచ్చేలా ఉండాలి. ఆయనను సేవించేందుకు తమ జీవితాలను అర్పించుకునేలా ఉంటే మంచిది. అలాగని మనకు కోపతాపాలు, భావోద్వేగాలు ఉండవని కాదు. ఏవిధంగానైనా మనం ఆత్మలను రక్షించేలా మన గురి, గమ్యం ఉండాలి. అందుకోసం ఏమైనా చేసేందుకు సిద్ధంగా ఉండాలి. కాబట్టి తగ్గించుకునే స్వభావం, నిండైన భక్తిజీవితం కలిగి ఉండాలని ప్రభువును వేడుకుందాం.

-పి.వాణిపుష్ప

# పాదాలను శుభ్రంగా..

పాదాలను వారానికి ఒకసారి శుభ్రంగా సబ్బుతోకడగాలి. ఒక చెంచా క్యూటికల్ క్రీములేదా రెండు చెంచాలా ఆలివ్ అయిల్, రెంచు చెంచాల నిమ్మరసం నాలుగులేదా ఐదు చుక్కల గ్లిజరిన్ బాగా కలిపి చేతులకు పాదాలకు రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటిలో 4 చెంచాల పెరాక్సైడ్ ఒక చెంచా ఉప్పు నాలుగైదుచుక్కల హెర్బల్ షాంపు చేసి 15 నిమిషాల పాటు నాన బెట్టాలి. పాదాల మీద వున్న మురికి అంతా మెత్తబడి తొలగి పోతుంది. ★

## వైసిపి పాలనలో పరాకాష్టకు చేరిన ఇసుక దోపిడి

**: జనసేన నాయకుడు పెంటేల బాలాజీ**

**చిలకలూరిపేట,మే18,(ప్రభాతవార్త):**



వైసిపి పాలనలో ఇసుక దోపిడి పరాకాష్టకు చెరిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలను కట్టడి చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా వైసిపి ఐదేళ్ల పాలనలో ఇసుక దోపిడి యదేచ్ఛగా కొనసాగుతోందని విమర్శించారు. నూతన ఇసుక విధానం పేరుతో నెలల తరబడి ఇసుక అందుబాటులో లేకుండా చేశారని, భవన నిర్మాణ కార్మికుల ఉసురు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక కొరత అంశం గురించి మొదటిగా స్పందించింది పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ మాత్రమేనని బాలాజీ గుర్తుచేశారు. రాష్ట్రంలో షుమారు 60లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఈ రంగంపై అధారపడ్డారని వైసిపి అధికారంలోకి వస్తే ఇసుక నుంచి కోట్లు పిండు కునేది ఏలా అనే వ్యూహం రచించుకుంటున్నారని బాలాజీ విమర్శించారు. ఉచిత ఇసుకకు మంగళం పలికి కొత్తవిదానం అంటూ కాలాయాపన చేశారని, దీంతో ఇసుక బంగారమైందని, ఇప్పటికే కొనసాగు తున్న నిర్మాణపనులకు ఇసుక కరువు కావడంతో వైసిపి నాయకులు బాగా సొమ్ము చేసుకుంటు న్నార న్నారు. రాష్ట్రంలో పనులు లభించక వేలాదిమంది భవననిర్మాణ కార్మికులు వేరే రాష్ట్రాలకు పనుల కొరకు వలస వెళ్లారన్నారు. భవననిర్మాణ కార్మికలు సంక్షేమ బోర్డుఖాతాలో రూ.1850 కోట్ల రూపా యిలు ఉండేవని, కార్మికుల బోర్డు నిధులను వైసిపి సర్కారు దారి మళ్లించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం ప్రవేశపెడతామని బాలాజీ స్పష్టం చేశారు.

## కొండవీడు కోటలో ప్రాచీన శివాలయ పనులు ప్రారంభం : శివారెడ్డి

**యడ్లపాడు, మే 18, (ప్రభాతవార్త :**



చరిత్ర కలిగిన కొండవీడు కోట అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించు తుంది. ఇందులో భాగంగా ప్రాచీన అలయాలు పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పురాతన లక్ష్మీనరసిం హస్వామి అలయాన్ని పునర్నిర్మించి ఇటీవలే భక్తులకు అందుబాటులోకి తీసుకురావటం జరిగింది. అక్కడ నేడు రోజువారీ పూజా కార్యక్రమాలు నిర్వహించుతున్నారు. గతంలోనే నరసింహస్వామి అలయంతో పాటుగా శివాలయాన్ని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినప్పటికి కొన్ని కారణాంతరాల వలన అది అపుడు జరుగలేదు. ప్రస్తుతం శివాలయాన్ని పున:నిర్మించాలని పురావస్తు శాఖ నిర్ణయించి పున:నిర్మాణం కార్యక్రమాన్ని చేపట్టిందని కొండవీడు కోట అభివృద్ధి కమిటి కన్వీనర్ కల్లి శివారెడ్డి తెలిపారు. ఈ నిర్మాణ ప్రక్రియ రెండు లేదా మూడు మాసాలలో పూర్తిచేసి విగ్రహ ప్రతిష్ట కూడా చేయాలని పురావస్తు శాఖ నిర్ణయించిందని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం

**యడ్లపాడు, మే 18, (ప్రభాతవార్త :**



మండల పరిధిలోని జగ్గాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం అ పాఠశాలలో చదివిన 1987మరియు 1992పదవవ తరగతి క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల అత్మీ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా శనివారం నిర్వహించారు. ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉషశ్రీ అధ్వర్యంలో అప్పటి పూర్వ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రస్తుత కాలంలో చదువులు విద్యార్థులు ప్రవర్తన అప్పటి చదువుల ప్రవర్తనతో ఉన్న వ్యత్యాసాలను తెలుపుతూ చక్కని సలహాలు సూచనలు అందజేసారు. అప్పటి ఉపాధ్యాయులు అబ్బరాజు సాంబశివరావు, విశ్రాంత హెచ్‌ఎం బత్తుల నాగేశ్వరరావు, తెలుగు ప్రధానో పాధ్యాయులు పెళ్లూరు వెంకటేశ్వరరావు తమ సందేశాన్ని అన్‌లైన్‌లో మెసెజ్ ద్వారా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ దావల రమేష్‌తో పాటు అబ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ భూసమేత శ్రీరంగనాయక స్వామివారి కళ్యాణ మహోత్సవాలు

**యడ్లపాడు, మే 18, (ప్రభాతవార్త :**



మండల పరిధిలోని సొలస గ్రామంలో వేంచేసి ఉన్న పురాతన శ్రీ భూ సమేత శ్రీ రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్స వాలు ప్రారంభం కానున్నాయని అలయ కమిటి నిర్వాహకులు తెలిపారు. వారు వివరిస్తూ ఈ నెల 19వ తేది అదివారం నుండి బహుళ విదియ శనివారం 25వ తేది వరకు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాలు జరుగనున్నాయని తెలిపారు. నేటి నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని, రోజువారి వాహన సేవలు, గ్రామోత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటా యని, కావున భక్తులెల్లరు స్వామి వారి కృపకు పా త్రులు కావలసినదిగా వారుకోరుతున్నారు.

## రాష్ట్రంలో ఎన్నికలు మళ్లీ నిర్వహించాలి... ఎన్‌సిపి జాతీయాధ్యక్షులు షేక్ జలీల్

**విజయవాడ, మే 18, (ప్రభాత'వార్త) :**



రాష్ట్రంలో ఎన్నికల తీరు సజావుగా సాగినందున జరిగిన ఎన్నికలను రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షులు షేక్ జలీల్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, దేశ వ్యాప్తంగా పోటీచేస్తున్న మా పార్టీకి అధికారులు ఎక్కడా భద్రత కల్పించలేదని, పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెట్టారని, రెండు ప్రధాన పార్టీలు ఓటుకు 3 నుంచి 5వేల వరకు ఇచ్చి కొనుగోలు చేశారని ఆరోపిస్తూ, తక్షణమే ఎన్నికలు రద్దు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని బహిరంగంగా కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వీరులపాడు మండలంలో జూన్ 10 వరకు 144 సెక్షన్...

**వీరులపాడు, మే 18 (ప్రభాతవార్త) :**

వీరులపాడు మండల మండల పరిధిలో మే 17వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తాసిల్దార్ రాజ కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఎన్నికల అనంతరం ఎటువంటి అల్లర్లు జరగకుండా ఉండేందుకు 144 సెక్షన్ విధించడం జరిగిందని ఆయన తెలియపరిచారు. నలుగురు కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండరాదు అని అన్నారు. ఎవరైనా సరే ఎంతటి వారైనా 144 సెక్షన్ ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు. అనుమతులు లేకుండా ర్యాలీలు ఊరేగింపులు వంటి కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

## ఎస్టీల సంక్షేమానికి కృషి చేస్తాం - అన్నాబత్తుని శివకుమార్

**పొన్నూరు, మే 18,(ప్రభాతవార్త):**



ఎస్టీల సంక్షేమానికి, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పినట్లు వైకాపా ఎస్టీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి యండేటి వెంకట సుబ్బయ్య చెప్పారు. తెనాలి ఎమ్మెల్యే శివకుమార్‌ను యండేటి మర్యాదపూర్వకంగా కలిశారు. యండేటి వెంకట సుబ్బయ్య తెనాలి నియోజకవర్గంలో గడప గడపకు కార్యక్రమంలో తిరిగి ప్రచారం నిర్వహించారని, ఆయన సేవలను తాను మరవలేనని చెప్పారు. వైకాపా అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అన్నాబత్తుని శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. యండేటి వెంకట సుబ్బయ్య వెంట చౌటూరి రమేష్, కొమెరగిరి సూరిబాబు, మన్యం కోటయ్య, తదితరులున్నారు.

## ఏపిలో మల్టీప్లెక్సులు సైతం త్వరలో మూతపడనున్నాయి

**- మూవీపి వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌రాజా**

**తెనాలి, మే 18 (ప్రభాతవార్త) :**

సినిమా థియేటర్లకు ప్రేక్షకుల ఆదరణ రోజు రోజుకు తగ్గుతున్న నేపథ్యంలో థియేటర్ల నిర్వహణ నిర్వాహకులకు పెనుభారమైన నేపథ్యంలో తెలంగాణాలో 450 సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూతపడటం పట్ల మా ఏపి వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌రాజా ఆందోళన వ్యక్తం చేశారు. తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దిలీప్‌రాజా మాట్లాడుతూ సినిమాలు తీయడం ఎంత కష్టసాధ్యం గా మారిందో వాటిని థియేటర్లలో ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించడం మరింత వ్యయప్రయాసలతో కూడుకుందని ఈ క్రమంలో సినిమా థియేటర్ల నిర్వాహకులు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని అందువల్లే తెలంగాణాలో 450సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూతపడ్డాయని త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా మల్టీప్లెక్స్ థియేటర్లు ప్రేక్షకులు లేక సైతం మూతపడే అవకాశాలు లేకపోలేదన్నారు. దీనికి ప్రధాన కారణం థియేటర్లకు ప్రేక్షకులు తగ్గిపోవడమేనన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని రెండు ప్రభుత్వాలతో మా ఏపి బృందం ఒక నివేదిక తయారు చేసి అందించనున్నట్లు తెలిపారు. సినిమా నిర్మాణ వ్యయం భారీగా పెరిగిందని, అదే క్రమంలో థియేటర్లలో టిక్కెట్లు రేట్లు పెరగడం వలన కొందరు ప్రేక్షకులు ఓటీటీలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా చర్యలు తీసుకోవాలి

**బాపట్ల,మే18,(ప్రభాతవార్త):**



పరిక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ సత్తిబాబు తెలిపారు. స్థానిక డిఆర్‌వో చాంబర్‌లో ఇంటర్మీడి యట్, పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల సన్నాహక కమిటి సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో సత్తిబాబు మాట్లాడుతూ ఈ నెల 24వ తేది నుంచి జరగబోఏ ఇంటర్మీడియట్, పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను ఎటువంటి లోపాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదే విధంగా అంతరాయం లేని నిరంతర విద్యుత్ ప్రసారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను అదేశించారు. పరిక్షా కేంద్రాల వద్ద పరిశుభ్ర వాతావరణం, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి నారాయనరావు మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేది వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 11 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12,45 వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 7384 మంది విద్యార్థులు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరువుతున్నారన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి యర్రయ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి 31వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు, మద్యాహ్నం 2,30 నుంచి సాయిత్రం 5,30 వరకు జరుగుతాయన్నారు. మొత్తం 9579 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారు తదితరులు పాల్గొన్నారు.

## అధికరక్తపోటుతో అనేక అనర్థాలు

**గుంటూరు కల్చరల్, మే 18, (ప్రభాతవార్త**




ఆధునిక జీవనశైలి వల్ల రక్తపోటు వా ్యధిబారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకి పెరిగిపోతుందని అధికరక్త పోటుతో అనర్థాలు ఉన్నాయని చాపక్రింద నీరులా వ్యాపిస్తున్న ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వరల్డ్ హైపర్ టెన్షన్ డే కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎ.రవీంద్ర కుమార్ మాట్లాడుతూ అన్నారు. అధికరక్త పోటు సైలెంట్ కిల్లర్‌గా పిలుస్తారని తలనొప్పి, అలసట కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు. బిపి ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముందస్తుగా పరీక్షలు చేయించుకోవాలని ఆహారంలో ఐదు గ్రాములకు మించి ఉప్పుతీసుకోరాదని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఒత్తిడి లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాయిరామ్, చంద్రశేఖర్, శివశంకరరావు తదితరులు ప్రసంగించారు.

## అలరించిన నృసింహా గాన వైభవం

**గుంటూరు కల్చరల్,మే 18,(ప్రభాతవార్త :**



స్థానిక బృందావన్ గార్డెన్ ్స లోని శ్రీవేంక టేశ్వరస్వామి దేవా లయ ప్రాంగణంలోని అన్నమయ్య కళా వేదికపై శనివారం బెల్లంకొండ చారి టబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో చింతలపాటి రమామహేశ్వరీ బృందం వారిచే నృసింహ గాన వైభవం కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయనీమణులు చింతలపాటి రమామహేశ్వరీ, యిమ్మడి అంజనీదేవి, పావని, నాగలక్ష్మీ బృందంచే హంసధ్వని రాగంలో తిరుమల గిరిరాయ, గంభీరనాట రాగంలో శరణు శరణు, కళ్యాణి రాగంలో నవనారసింహా, సావేరి రాగంలో జయము జయము అంటూ పలు నృసింహా కీర్తనలను శ్రావ్యంగా ఆలాపించారు. వీరికి వయో లిన్‌పై పాలపర్తి ఆంజనేయులు, తబలపై బాలాజి లు చక్కటి వాయిద్య సహకారం అందించారు.

## సంగీత సద్గురు శ్రీత్యాగబ్రహ్మ 257వ జయంతి మహోత్సవం

**గుంటూరు కల్చరల్,మే 18,(ప్రభాతవార్త :**





స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజస్వామి కళావేదికగా గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి అధ్యక్ష, కార్య దర్శులు డాక్టర్ పి.విజయ, ఎం.వై.శేష రాణి ఆధ్వర్యంలో శనివారం సాయం త్రం సంగీత సద్గురు శ్రీత్యాగబ్రహ్మ 257వ జయంతి మహోత్సవం భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. తొలుత టి.ఆదిత్య వాణి, ముఖ్యఅతిథి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టుబాకో, డాక్టర్ అద ్దంకి శ్రీధర్ బాబు కార్యక్రమాలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ చిరస్మరణీయుడైన శ్రీ త్యాగరాజ సా ్వమి జయంతి నిర్వహించడం ఒక విశేషం అన్నారు. ఎంతోమంది యువ కళాకారులను ప్రోత్స హిస్తున్న గాయత్రీ మహిళా మండలి కృషి అభినందనీయమ న్నారు. అనంతరం శ్రీత్యాగరాజ విరచిత పంచరత్న కృతుల గోష్టిగానం నిర్వహించారు. ప్రధాన కచేరిలో విద్వాన్ ధూళిపాళ్ళ సాయిదీక్షిత్ (మల్లాది సూరిబాబు మనుమడి, శిష్యుడు) చే శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది. కచేరిని ప్రారంభిస్తూ త్యాగరాజ కృతులను అత్యద్భుతంగా గానంచేసి సంగీతాభిమానులను అలరించారు. వీరికి వయోలిన్‌పై విధూషి గాయత్రీ విభావరి, చెన్నై, మృదంగం పై విద్వాన్ కుందుర్తి అరవింద్, చెన్నైవారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరాజేశ్వరీ, ఎం.మీనాక్షి, పి.లలితాదేవి, కార్యదరి ్శ మంగా దేవి, కోశాదికారి ఎం.విజయలక్ష్మీ, ఉప కార్యదర్శి ఎం.మాధవీ కృష్ణల ఆధ్వర్యంలో కళాకారులను, అతిధులను ఘనంగా సత్కరించారు.

## వైభవంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం

**సత్తెనపల్లి, మే 18 (ప్రభాతవార్త :**



పట్టణంలో వేంచేసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శనివారం అమ్మవారి జన్మదినోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి జన్మదినోత్స వ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## కొల్లిపరలో భారీవర్షం..జలమయమైన రోడ్లు

**కొల్లిపర,మే 18 (ప్రభాతవార్త:**



వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుని మండలంలో భారీవర్షం కురవటంతో రోడ్లన్ని జలమయమయ్యాయి. దావులూరిపాలెం, దావులూరు, శిరిపురం, చివలూరు, తూములూరు, వల్లభాపురం, మున్నంగి తదితర గ్రామాల్లో ప్రధాన రహదారులు నీటితో నిండటంతో పాటు పల్లపు ప్రాంతాలలో ఉన్న గృహాల వద్ద నీరు అధికంగా చేరటంతో గృహాలలో నుంచి బయటకు రావటానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొల్లిపర శివాలయం వద్ద నుండి గ్రామ పంచాయతీ వరకు రోడ్డుపై అధికంగా నీరు చేరటంతో వాహనదారులు పలు ఇబ్బందులు పడ్డారు. అక్కడక్కడ కొద్దిపాటి ఎండబెట్టిన మొక్కజొన్న తడవకుండా ఉండేందుకు రైతులు పట్టాలు కప్పి పంటను రక్షించుకున్నారు.

## ఉప్పలపాడు గ్రామంలో సీఐ ఆధ్వర్యంలో కార్టన్ సెర్చ్....

**నూజెండ్ల,మే18,(ప్రభాతవార్త:**

మండలంలోని ఉప్పలపాడులో సీఐ సుధాకర్, ఎస్ఐ లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు. గుంటూరు సౌత్ కోస్టల్ ఐజి ఉత్వర్వులు మేరకు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులేవైనా ఉంటే తమకు సమాచారం తెలియజేయాల్సిందిగా ప్రజలను కోరారు. అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ సుధాకర్, ఐనవోలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## నూజెండ్ల మండల సర్వసభ్య సమావేశం.....

మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి అధ్య క్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. మండలంలోని పలు సమస్య లపై చర్చించారు. ఎంపిడివో వీరభద్రాచారి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు హాజరయ్యారు.

## కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా కట్టుదిట్టం: ఇంఛార్జి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

**నరసరావుపేట, మే 18 (ప్రభాతవార్త :**




కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు పూర్తి స్థాయిలో కట్టుదిట్టంగా ఉన్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం జెఎన్టీయులోని ఆ ప్రాంతాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. సార ్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం ఈవిఎంలు, వివిప్యాట్‌లు భద్రపరిచిన జెఎన్టీయు కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేసారు. భద్రతా పరమైన అంశా లలో సిబ్బందికి ఆయన సూచనలతో పాటు ఆదేశాలు ఇచ్చారు. అక్కడ ఉన్న లాగ్‌బుక్‌లో సంతకాలు చేసారు. జిల్లాకు సంబంధించి 7అసెంబ్లీ, 1పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్ అత్యంత జాగ్రత్తగా భద్రపరచటం జరిగింద న్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కాలంలో హింసాత్మక సంఘటనల నేపథ్యంలో అదనపు సూచనలు చేసారు. అధికారులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఉన్న వారు పూర్తి అప్రమత్తతో విధులు నిర్వహించాలని సూచించారు. మూడు అంచెల భద్రతను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 144 సెక్షన్ సమీప ప్రాంతాలలో అమలు చేస్తున్నామని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు.

## ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ ఈ నెల 20న ప్రారంభం

**నరసరావుపేట, మే 18 (ప్రభాతవార్త :**

కేసానుపల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సోమవారం ఈ నెల 20న ప్రారంభిస్తున్నట్లు పాఠశాల సెక్రటరీ డాక్టర్ నాగోతు ప్రకాశరావు శనివారం తెలిపారు. ప్రారంభోత్స వానికి సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ, గౌరవ అతిథిగా ఏపి హైకోర్టు జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. ఐదు ఎకరాల విస్తీర్ణంలో సిబిఎస్‌ఇ సిలబస్‌తో నర్సరీ నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ఉంటుందని డాక్టర్ ప్రకాష్ తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు క్రీడలు, యోగాలో శిక్షణ ఉంటుందన్నారు. అదే విధంగా 20వతేదీ అవగాహన సదస్సుతో పాటు స్కాలర్‌షిప్ టెస్టులు నిర్వహిస్తున్నామన్నారు. స్కాలర్‌షిప్ టెస్టులో ప్రతిభ చూపిన వారికి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాఠశాల సెక్రటరీ డాక్టర్ నాగోతు ప్రకాష్ కోరారు.

## జంగమహేశ్వరపాడులో కాటన్‌సెర్చ్

**దుర్గి, మే 18, (ప్రభాతవార్త :**



మండలంలో సమస్యాత్మక గ్రామమైన జంగమహేశ్వరపాడులో శనివారం పోలీసులు కాటన్‌సెర్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో జరిగిన ఘర్షణలు, దాడుల నేపథ్యంలో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు రెవెన్యూ అధికారులతో కలసి కాటన్‌సెర్చ్ నిర్వహించారు. దుర్గి ఎస్సై కోటయ్య స్పెషల్ బలగాల డిఎస్పీ రామకృష్ణమాచారి సారథ్యంలో పోలీసు బలగాలు ప్రతి ఇంటిని సోదాలు నిర్వహించారు. గ్రామాల్లో ముందస్తుగా మారణాయుధాలు ఉన్నాయోమోనని తనిఖీలు నిర్వహించారు. అయితే ఈ తనిఖీలలో ఎలాంటి ఆయుధాలు లభించలేదు. 144 సెక్షన్ అమలులో ఉందని గుంపులు, గుంపులుగా ఉండకూడదని చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతిటివారైనా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వుంటుందని హెచ్చరించారు.

## దాడుల సంఘటనలపై సమగ్ర విచారణ జరపాలి

**- బహుజన సమాజ్‌పార్టీ నేత సత్యనారాయణ**

**కారంపూడి, మే 18 (ప్రభాతవార్త:**



మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో, తరువాత జరిగిన దాడుల సంఘటనలపై సమగ్ర విచారణ జరపాలని బహుజన సమాజ్ పార్టీ నేతల సత్యనారాయణ శనివారం తెలిపారు. కారంపూడిలో జరిగిన సంఘటన చాలా దారుణమని అన్నారు. దాడుల వెనుక భారీ కుట్ర కనిపిస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతల దాడి అనంతరం తెలుగుదేశం పార్టీ నేతలు కూడా 10 చోట్ల వాహనాలు తగులబెట్టడం, సీఐ నారాయణ స్వామిని గాయపరచడం చాలా ధారుణమన్నారు. జెట్టిపాలెం, తుమ్మకోటలో ఈవీఎంలు పగులగొట్టడం, 3 గంటలపాటు పోలింగ్ నిలిపివేయడం మరలా పోలింగ్ జరపడం కారంపూడి మండలం ఒప్పిచర్ల, నరమాలపాడు గ్రామాల్లో, రెంటచింతల మండలంలో పాలువాయిలో పోలింగ్ బూత్‌లలో గొడవలు జరిగాయన్నారు. జరిగిన సంఘటనలపై అధికారులు విచారణ జరపాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందని సత్యనారాయణ తెలిపారు.

## కొల్లిపరలో శ్రీవాసవీ అమ్మవారి జయంతి వేడుకలు

**కొల్లిపర,మే 18 (ప్రభాతవార్త:**



శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు మండల కేంద్రం కొల్లిపరలో అత్యంత వైభవంగా జరిగాయి. అర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో పండితులు అమ్మవారికి పంచామృతాభిషేకం, క్షీరాభిషేకం, లలిత సహస్రనామ పారాయణము, నిత్యార్చన, సామూహిక కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహిళలు చేత పూజలు నిర్వహించి శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి వృత్తాంతం గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ కార్యదర్శి చుం దూరు వెంకటరత్నం, కమిటీ సభ్యులు సుగ్గుల సురేష్, మునగాల వెంకన్న, మునగాల రామలక్ష్మణరావు, శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దంపుడు బియ్యం ఆరోగ్య సూత్రంలో భాగమైనది

**- మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి, మే 18 (ప్రభాతవార్త) :**

నాటి సమాజంలో దంపుడు బియ్యానికి ఉన్న ప్రాధాన్యతను, మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా వైద్యుల సలహా మేరకు దంపుడు బియ్యానికి గుర్తింపు లభించిందని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి నిర్వాహకులు వ్యాపారాభివృద్ధి సాధించాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక గంగానమ్మపేటలో ఏర్పాటు చేసిన దంపుడు బియ్యం విక్రయశాలను శనివారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ షుగర్, బిపి వంటి సమస్యలు ఉన్నవారికి వైద్యులు దంపుడు బియ్యం తినాలని సూచించడం పరిపాటి అయ్యిందని, ఈ క్రమంలో దంపుడు బియ్యాన్ని రాష్ట్ర వ్యాప్తం గా జిల్లాల వారీగా విక్రయించే సంస్థ తెనాలిలో స్టాల్‌ను ఏర్పాటు చేసుకోవడం ఈ ప్రాంత వాసులకు ఉపయోగకరమన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని నరేంద్రపురం మండలంలో దంపుడు బియ్యం తయారీ కేంద్రం ఉందని నాణ్యతా ప్రమాణాలతో ప్యాకింగ్ రూపంలో జిల్లాల వారీగా సరఫరా చేస్తారని వైద్యుల సూచనల మేరకు దంపుడు బియ్యం వినియోగించే వారు తమ స్టాల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖుద్దూస్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కిరాణా వర్తకుల సంఘం అధ్యక్షులు గుర్రం శంకర్, కోశాధికారి వక్కలగడ్డ సుబ్రమణ్యం, కొల్లిపర ప్రభాకర్, తూనుగుంట్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



19-5pg5.qxd:19-5pg5.qxd 01/01/01 6:18 AM Page 1



# బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువులకు సైతం భయమే!

## ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**అంబాలా, మే 18:** కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. బలమైన ప్రభుత్వం ఉంటే శతృవు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వందసార్లు ఆలోచిస్తాడని అన్నారు. హర్యానాలోని అంబాలాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ శనివారం పాల్గొని ప్రసంగించారు. ఆరోవిడత ఎన్నికల్లో హర్యానాలోని పది లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరగనుంది. పాకిస్థాన్70 ఏళ్లనుంచి భారత దేశానికి ఇక్కట్ల పాలుచేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు న్నాయి. ఇవాళ వారిచేతుల్లో బిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శతృవులు వణుకుతారు. అనిమోడీ అన్నారు. జమ్ము కాశ్మీర్‌ను ప్రస్తావిస్తూ అక్కడి పరిస్థితిని బలహీనప్రభుత్వం ఉంటే మార్చగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లు ఆందోళనతో ఉండేవారని పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయన్నారు. బలమైన మోడీప్రభుత్వం 370వ అధికరణం అనే గోడను కూల్చేసిందని కాశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్4వ తేదీకి మరో 17 రోజులు మాత్రమే ఉన్నాయి. నాలుగువిడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులనుప్రజలు చిత్తుచేసారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని దేశ వ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకుబాగా తెలుసన్నారు. ప్రజల కలలు పండించడమే తన పరిష్కారం అని అదే తన గ్యారెంటీ అని మోడీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని వికసిత్‌భారత్‌కు పేదలు యువకులు మహిళలు రైతులు నాలుగుమూలస్తంభాలని చెప్పారు. నాదేశం నా హిందూస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టంచేస్తానని అన్నారు.

**కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుచేస్తే దివాళా తీయడమే**

కాంగ్రెస్ చెపుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలుచేస్తే భారత్ దివాలా తీయడం ఖాయమని ప్రధాని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఆయన ముంబయిలో మాట్లాడుతూ ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహంచేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన దాన్ని అమలుచేస్తే దేశ ఆర్థికవ్యవస్థ పతనావస్థకు చేరుతుందని చివరకు భారత్‌దివాలా తీస్తుందని అన్నారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టానుసారంగా హామీలిస్తోందని, దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆపార్టీ కన్నుపడిందని ఎద్దేవాచేసారు. 50శాతం వారసత్వ పన్ను విధానం అమలుచేయాలనిచూస్తోందని, ప్రజల ఆస్తిని ఎక్స్‌రేతీసి ఓట్‌జీహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోందని విమర్శించారు. పదేళ్లపాలన కాలానికి సంబంధించిన రిపోర్టుకార్డ్, 25 ఏళ్ల దేశ ఉజ్వలభవిష్యత్తుకోసం తనవద్ద ఉన్న ప్రణాళికలు ఒకవైపు పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరోవైపు నిలబడ్డామని ప్రజలు ఎటువైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్ము కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దయినా అతికష్టంతో కూడుకున్నపనులు. వాటిని మా హయాంలో పూర్తిచేయగలిగాం. ఇవన్నీ మీ విలువైన ఓటును సరైన నాయకత్వానికి అప్పగించడంవల్లే అయ్యాయి. మరోసారి బిజెపి సర్కారును ఆశీర్వదించాలనిమోడీ కోరారు.

# 'పోల్' పదనిసలు



శనివారం మహారాష్ట్ర సిఎం షిండే ఠాణేలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దృశ్యం

## ఇంటినుంచే ఓటువేసిన మన్మోహన్, అన్సారి





**న్యూఢిల్లీ, మే 18:** దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐదోదశ పోలింగ్‌కు సంబంధించి ఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గంలో పలువురు ఇంటినుంచే ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి మహ్మద్ హామీద్ అన్సారీ, మాజీ ప్రధాని డాక్టర్‌మన్మోహన్‌సింగ్, కేంద్ర మాజీ మంత్రి మురళీమనోహర్ జోషిలు ఇంటినుంచే ఓటువేసే సదుపాయాన్ని వినియోగించుకున్నారని ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి తెలిపారు. ఢిల్లీ లోక్‌సభ స్థానాలకు ఆరోవిడతలోభాగంగా మే 25న పోలింగ్ జరగనున్నది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లుచేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా వృద్ధులు, దివ్యాంగులకు ఇంటినుంచి ఓటువేసే వెసులుబాటును ఎన్నికలసంఘం అందుబాటులోకి తెచ్చింది. 85 ఏళ్లపైబడిన వృద్ధులు 40శాతానికిపైగా అంగవైకల్యం ఉన్నవారు ఇంటినుంచే ఓటువేయొచ్చు. పోలింగ్ సిబ్బంది ఓటరు ఇంటికి వచ్చి ఓటువేయించుకుంటారు. నిబంధనలకు అనుగుణంగా ఓకంపార్టుమెంట్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌ను తెస్తారు. ఐదోదశ పోలింగ్ మే 20న జరుగుతోంది. మొత్తం ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 49 నియోజకవర్గాలకు ఓటింగ్ జరగనుంది. సోమవారం ఉదయం ఏడు గంటలకుప్రారంభం అయి సాయంత్రం ఆరుగంటలకు ముగుస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమబెంగాల్‌లో ఏడు, బీహార్‌లో ఐదు, ఒడిశాలో ఐదు, జార్ఖండ్‌లోమూడు స్థానాలకు జమ్ముకాశ్మీర్ లడక్‌లో ఒక్కోస్థానానికి ఐదో దశలో పోలింగ్ జరగనుంది.

## బిజెపి ఆఫీస్‌కే వస్తాం ఎంతమందినైనా అరెస్టుచేసుకోండి: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే 18:** ప్రధాని నరేంద్రమోడీ, అధికారంలో ఉన్న బిజెపిపైనా ఢిల్లీముఖ్య మంత్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలుచేసారు. ప్రతిపక్షనేతలను తొక్కేయడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. బిజెపి బెదిరింపులకు ఆమ్ ఆద్మీపార్టీ లొంగకపోవడంతో కక్ష సాధింపులకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. అయినా ఆప్ భయపడదని హెచ్చరించారు. ఈక్రమంలో స్వాతి మలివాల్‌పై దాడికేసులో తన పిఎ బిభవ్‌కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టుచేసిన తర్వాత కేజ్రీవాల్ తన ఎక్స్ ఖాతాలో ఒక విడియో పోస్టుచేసారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు తమ పార్టీ ముఖ్యనేతలందరినీ తీసుకుని ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయానికి వస్తున్నానని, అక్కడ మీకు కావాల్సిన వాళ్లను అరెస్టుచేసి జైల్లో పెట్టవచ్చనికేజ్రీవాల్ సవాల్‌చేసారు. బిజెపి ఇప్పటికే మనీశ్‌సిసోడియాను, సంజయ్‌సింగ్‌ను జైల్లో పెట్టిందని, ఇపుడు నా పిఎను కూడా అరెస్టుచేసిందని అన్నారు. రాఘవ్‌చద్దా లండన్‌నుంచి వస్తున్నాడని వాల్లేచెపుతున్నారని ఆయనను కూడా వీళ్ల జైలులో పెడతారని ఎద్దేవాచేసారు. ఆప్‌నేతలు సౌరభ్ భరద్వాజ్‌ను అతిషిని కూడా జైల్లో పెడతామనివాళ్లే చెపుతున్నారని కేజ్రీవాల్ వెల్లడించారు. కేంద్రం ఇలా మావెంట పడుతుండటం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. మేం ఏం తప్పుచేసామని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. బిజెపి చేయలేని విధంగా ఢిల్లీలో నాణ్యమైన విద్యను అందించడమే మేంచేసిన తప్పు నగరపౌరులకోసం మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటుచేసిమంచి వైద్యం, మందులు అందించడమే మేంచేసిన తప్పు. బిజెపి అలాచేయలేదు. అందుకే మొహల్లాక్లినిక్‌లను బంద్‌చేయాలని చూస్తోందన్నారు.

## అఫ్గానిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు

### 50 మంది మృతి

**కాబూల్, మే 18:** సెంట్రల్ అఫ్గానిస్థాన్‌లో తాజాగా కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల సుమారు 50 మంది మృతి చెందారు. శనివారం అధికారులు ఈ విషయాన్ని తెలిపారు. సెంట్రల్ ఘోర్ ప్రావిన్స్ సమాచార శాఖ అధిపతి మావ్‌లావి అబ్దుల్ హై ఛజయీమ్ మాట్లాడుతూ.. వర్షాలవల్ల ఎంతమంది గాయపడ్డారన్న అంశంపై స్పష్టత లేదన్నారు. అనేక కీలకమైన రహదారులుతెగిపోయినట్లు చెప్పారు. రెండు వేల ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మరో నాలుగు వేల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సుమారు రెండు వేల షాపులు ఇంకా నీటిలోనే మునిగి ఉన్నాయి. గత వారం వచ్చిన ఆకస్మిక వరదల్లో 315 మంది మరణించారు. మరో 1600 మంది గాయపడ్డారు.

## నాన్నకు ఇష్టమైన జిలేబీలు.. ప్రియాంక చేసిన కేకులు..

### రాహుల్ మధుర జ్ఞాపకాలు!

**న్యూఢిల్లీ, మే 18:** రాయ్‌బరేలీ నుంచి పోటీకి దిగిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆ ప్రాంతంతో అనుబంధాన్ని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈప్రాంతంతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. రాహుల్‌కు సంబంధించిన వీడియోను ప్రియాంక గాంధీ 'ఎక్స్'లో షేర్‌చేశారు. 'దేశం సాధించిన పురోగతిలో రాయ్‌బరేలీది కీలకపాత్ర. స్వాతంత్ర్య పోరాటంలో దేశానికి మార్గనిర్దేశం చేసింది ఈ ప్రాంతమే. దేశానికి మరోసారి పురోగతి, అభివృద్ధి పథాన్ని చూపాల్సిన సమయం ఆసన్నమైంది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తన కుటుంబాన్ని ఎలా గౌరవిస్తానో.. అదే విధంగా దేశ కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు కొనసాగిస్తానని రాహుల్ హామీ ఇచ్చారు. రాయ్‌బరేలీ వెళ్లినప్పుడల్లా నేను, ప్రియాంక మా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటాం. నాన్నమ్మ జ్ఞాపకాలు, నాన్నకు ఇష్టమైన జిలేబీలు, ప్రియాంక చేసిన కేకులు, ఇలా ఎన్నో మధురమైన క్షణాలు కళ్లముందు కనిపిస్తుంటాయి ఇవన్నీ నిన్నే జరిగినట్లుగా అనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి రాజకీయాలతో అనుబంధం ఉంది. కానీ, మా మధ్య రాజకీయాలకు ఎప్పుడూ చోటివ్వలేద్దు అని బాల్యాన్ని గుర్తు చేసుకున్న రాహుల్ భావోద్వేగానికి గురయ్యారు.

## పోలీస్‌స్టేషన్‌లో దంపతుల ఆత్మహత్య

### స్టేషన్‌ను దగ్ధంచేసిన గ్రామస్తులు

**అరారియా(బీహార్), మే 18:** పోలీస్ స్టేషన్‌లో దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో ఆగ్రహించిన వారి బంధువులు స్థానికులు పోలీస్ స్టేషన్‌పై దాడిచేసి తగులబెట్టారు. ఈ ఘటన బీహార్‌లోని అరారియాజిల్లాలోని తారబారి గ్రామంలోజరిగింది. ఆగ్రామానికి చెందిన ఒక వ్యక్తి భార్య గత ఏడాది మరణించింది. దీనితో ఆమె సోదరిని రెండురోజులక్రితం ఆతడు వివాహంచేసుకున్నాడు. అయితే పెళ్లికుమార్తె వయసు 14ఏళ్లు. ఆ క్రమంలో మైనర్‌ను వివాహం చేసుకున్నాడనే సమాచారం పోలీసులకు అందింది. దాంతో ఆ దంపతులను పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. ఆక్రమంలోనే వారు పోలీస్ స్టేషన్‌లో కస్టడీలో ఉండగానే ఆత్మహత్య చేసుకున్నారు. ఈ దంపతుల ఆత్మహత్య వార్త ఆప్రాంతంలో దావానలంలా వ్యాపించడంతో వారి బంధువులు, గ్రామస్తుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వారంతాపోలీస్‌స్టేషన్‌పై దాడిచేసి సామగ్రిని ధ్వంసంచేసారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు నిప్పుపెట్టారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఆ దంపతులు ఆత్మహత్యచేసుకున్నారని వారు ఆరోపిస్తున్నారు.

## పదేళ్లలో 31 వేల కి.మీ. రైల్వే మార్గం నిర్మాణం

### రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్



**న్యూఢిల్లీ, మే 18:** ముంబయిలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమంలో కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ పాల్గొన్నారు. గత పదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రధాని మోడీ హయాంలో భారతీయ రైల్వేల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ఈమేరకు పలువివరాలను వెల్లడించారు. భారత రైల్వేలు భారీ స్థాయిలో నెట్‌వర్క్‌లను ఎలా కలిపాయి. ఏవిధంగా ఆధునీకరించాయో తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ప్రస్తుతం దేశంలో రోజుకు 4 కి.మీ. రైలు ట్రాక్ నిర్మిస్తున్నాం. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 5,300 కి.మీ. రైళ్ల నెట్‌వర్క్‌ను నిర్మించాము. ఇది స్విట్జర్లాండ్‌లోని మొత్తం రైళ్ల నెట్‌వర్క్‌కు సమానం. పది యేళ్లుగా 31,000 కి.మీ. ట్రాక్‌ను ఏర్పాటు చేశాం. ఇప్పుడు ఈ రైల్వేలైను జర్మనీలో మొత్తంలో ఉన్న పూర్తి నెట్‌వర్క్‌కు సమానం' అని ఆయన వివరించారు.

గత 60 యేళ్ల కాంగ్రెస్ పాలనలో 20,000 కిలోమీటర్ల మార్గాలను మాత్రమే నిర్మించిందని కాగా పదేళ్ల పాలనలో కేంద్రం 44,000 కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్‌లకు విద్యుత్ సదుపాయాలు కల్పించిందని తెలిపారు. నేడు మనం రైల్వేల్లో 100శాతం విద్యుదీకరణ దిశగా పయనిస్తున్నామన్నారు. 'దేశంలో అతిపెద్ద ప్రజారవాణా సంస్థ రైల్వేలు గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి చెందకుండా మిగిలిపోయాయి. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రైల్వే అభివృద్ధి మొదలయ్యింది.' అని ఆయన చెప్పారు. మోడీ ప్రభుత్వ హయాంలో రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, ఆధునిక రైళ్ల తయారీ గురించి వివరించారు.

దేశవ్యాప్తంగా 300 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి జరిగిందన్నారు. కేవలం మహారాష్ట్రలోనే 120 స్టేషన్లు ఉన్నాయని, శివాజీ మహరాజ్ రైల్వే స్టేషన్ అత్యాధునిక సౌకర్యాలున్న స్టేషన్‌కు ఉదాహరణ అని పేర్కొన్నారు. వందే భారత్, బుల్లెట్ ట్రైన్స్ దేశంలోని రైల్వేలలో వస్తున్న అత్యాధునిక మార్పులను సూచిస్తున్నాయన్నారు.

'టెలికాం సేవల్లో భారతదేశం గ్లోబల్‌హబ్‌గా ఆవిర్భవించనున్నది. రాబోయేతరాలు మార్పును చూస్తాయి. గత ప్రభుత్వ హయాంలో దేశంలో మొబైల్ తయారీ అనేదే లేదని, నేడు భారత్ మొబైల్‌తయారీ, ఎగుమతిలో ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. ఆపిల్ సంస్థ ఏప్రిల్‌లో 8,500 కోట్ల విలువైన ఫోన్‌లను ఎగుమతి చేసిందని, ఇకపై మరింతగా అభివృద్ధి చెందుతుందని' వెల్లడించారు.

## కొత్త ఎంపిలకు పార్లమెంటులో స్వాగతానికి ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, మే 18:** లోక్‌సభ ఎన్నికలు దశలవారీగా పూర్తవుతున్న నేపథ్యంలో నూతన ఎంపిలకు స్వాగతం పలికేందుకు కావాల్సిన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. లోక్‌సభ ఎన్నికల దశల వారీగా పూర్తవుతున్న నేపథ్యంలో నూతన ఎంపీలకు స్వాగతం పలికేందుకుకావాల్సిన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. నూతన పార్లమెంటు భవనం వెలుపల పునరాభివృద్ధి పనులు కొనసాగుతుండడంతో అనుబంధ భవనంలో సభ్యులకు ఘనస్వాగతం లభించే అవకాశం ఉంది. అధికార వేడుకలకు వీలుగా నూతన పచ్చిక బయళ్లను తీర్చిదిద్దడం, విగ్రహాలను వేరేచోటికి తరలించడం, ఎంపీలు తమ వాహనాలు దిగి బ్యాటరీ వాహనాల్లోకి మారే ప్రదేశాలను కేటాయించడంవంటివి ప్రస్తుతం కొనసాగుతున్నాయి. దీంతో మునుపటి మాదిరిగా వర్తులాకార భవనంలో కాకుండా అనుబంధ భవనంలో ఎంపిలను స్వాగతించనున్నారు. ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వాల అతిథి గృహాల్లో 'వెస్టర్న్ కోర్ట్ హాస్టల్ కాంప్లెక్స్'లో లోక్‌సభ నూతన సభ్యులకు తాత్కాలిక వసతి కల్పిస్తారు. మాజీ సభ్యులు తమ అధికారిక నివాసాలు ఖాళీ చేసేందుకు కొంత గడువు ఉంటుంది. వాటికి అవసరమైన మరమ్మత్తులతో ఆ తర్వాత మెరుగులు దిద్ది, కొత్తవారికి కేటాయిస్తారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుండడంతో ఆ రోజు సాయంత్రం నుంచే నూతన సభ్యులు ఢిల్లీకి చేరుకుంటారని భావిస్తూ లోక్‌సభ సచివాలయం తగిన ఏర్పాట్లు చేస్తోంది. పార్లమెంట్ భవనం ప్రవేశానికి, వివిధ సదుపాయాలు పొందడానికి అవసరమైన స్మార్ట్ కార్డుల కోసం నూతన సభ్యులు వేర్వేరే దరఖాస్తులు నింపాల్సి ఉంటుంది. వాటిని స్వీకరించి, వారిని ఫోటో తీసేందుకు బాంకెట్‌హాల్లో, ఇతరగదుల్లో ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఢిల్లీ విమానాశ్రయం, వివిధ రైల్వేస్టేషన్లలో ఆహ్వాన కేంద్రాలు ఉంటాయి. కొత్త సభ్యులను అక్కడినుంచి పార్లమెంటు భవనానికి తీసుకువెళ్తారు. వారికి కొత్త ఫోన్ కనెక్షన్లు, వాహనాలు, ఫాస్టాగ్ స్టిక్కర్లు, నూతన బ్యాంకుఖాతాలు, పాస్‌పోర్టులు, అధికారిక, ఈ మెయిల్ ఖాతాలు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం సభ్యత్వం వంటివి ఇచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## స్వాతీ మలీవాల్ ఘటనలో కేజ్రీవాల్ సహాయకుడు విభవ్ అరెస్ట్!

**న్యూఢిల్లీ, మే 18:** స్వాతి మాలీవాల్ దాడికేసులో కీలక పరిణామం చోటు! చేసుకుంది. ఇందులో ప్రధాన నిందితుడు భిభవ్‌కుమార్ ఢిల్లీ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో తనపై దాడి జరిగిందంటూ ఆ పార్టీ ఎంపీ స్వాతీ మాలావాల్ చేసిన ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, సీఎం వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌ను నిందితుడిగా పేర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా అతడిని అరెస్టుచేశారు.

ఈ మధ్యాహ్నం కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన ఢిల్లీ పోలీసుల బృందం.. భిభవ్‌ను అదుపులోకి తీసుకుని విచారణనిమిత్తం పోలీసు స్టేషన్‌ను తరలించింది. అనంతరం అరెస్టు చేసిన పోలీసులు అధికారికంగా వెల్లడించారు. దీనిపై భిభవ్ తరఫున న్యాయవాది మీడియాతో మాట్లాడారు. తమకు పోలీసుల నుంచి ఎలాంటి సమాచారం రాలేదని అన్నారు. విచారణకు సహకరిస్తామని తాము ఈ-మెయిల్ చేసినట్లు తెలిపారు. మే 13న సిఎం నివాసంలో జరిగిన ఈఘటన గురించిఇటీవల స్వాతి పోలీసుకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భిభవ్‌పై సంచనల ఆరోపణలు చేశారు. నెలసరి నొప్పితో బాధపడుతున్నానిచెప్పినా.. తనపై విచక్షణ రహితంగా, దాడికి పాల్పడ్డారని తెలిపారు. దీంతో తాను తీవ్రంగా గాయపడ్డానని, నడవడం కూడా కష్టంగా ఉందనిఅన్నారు. అయితే, ఈ ఆరోపణలను భిభవ్ ఖండించారు. ముందస్తు అనుమతి లేకుండా స్వాతి సీఎం నివాసంలోకి దూసుకొచ్చారని, అడ్డుకున్న తనతో అమర్యాదగా ప్రవర్తించారని ఆరోపించారు. భిభవ్‌కూడా ఆమెపై పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈపరిణామం వేళ సిఎం నివాసం నుంచి స్వాతి బయటకు పంపిస్తున్న వీడియోను ఆమ్‌ఆద్మీపార్టీ నేడువిడుదల చేసింది.

**కేజ్రీవాల్ నివాసంలో మాలీవాల్‌ను బయటకు పంపిన వీడియో..**

స్వాతిమాలీవాల్ ఆరోపించిన రోజునాటి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆప్‌నేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో తనపై దాడి జరిగిందంటూ ఆ పార్టీ ఎంపీ స్వాతీ మాలీవాల్ ఆరోపణ నేపథ్యంలో మరికొన్ని దృశ్యాలు వెలుగులోకివచ్చాయి. సిఎం నివాసం నుంచి పోలీసులు, భద్రతా సిబ్బంది ఆమెను బయటకు పంపిస్తున్నట్లు వాటిలో కనిపిస్తోంది. బయటకు తీసుకువెళ్తున్న సిబ్బందిని ఆమె వదిలించుకునే ప్రయత్నం చేశారు. నిజాలు వెలుగులోకి వచ్చాయంటూ .. ఘటనరోజు ఆమె కోర్టు ముందు వాంగ్మూలం ఇవ్వడానికి వెళ్లిన రోజు దృశ్యాలు వీడియోను ఆప్ షేర్ చేసింది. నిన్న కూడా కేజ్రీవాల్ ఇంటినుండి ఒక క్లిప్ బయటకు వచ్చింది. అందులో ఆమె భద్రతా సిబ్బందితో వాదించడం కనిపించింది. ఈ వీడియో వెలుగులోకి రాగా హిట్‌మ్యాన్ అంటూ మాలీవాల్‌ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. ఈ నేరం నుంచి తనను తాను రక్షించుకోవచ్చని భావిస్తున్నారని విమర్శించరు. అయితే ఆమె చెప్పిన హిట్‌మ్యాన్ ఎవరో తెలియాల్సి ఉంది. తనపై సీఎం సహాయకుడు భిభవ్ కుమార్ దాడి చేశారంటూ స్వాతి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఆయనకూడా మాలీవాల్‌పై పోలీసులకు ఫిర్యాదుచేశారు. అయితే ఆమె ఆమె ఆరోపణల వెనుక బిజెపి కుట్రఉందని విమర్శించారు. ఈ వ్యవహారంలో స్వాతి పావు మాత్రమేనన్నారు. అపాయిమెంట్ లేకుండా ముఖ్యమంత్రి ఇంటికి స్వాతి చేరుకున్నారని, కేజ్రీవాల్‌పై ఆరోపణలు చేయడమే ఆమె ఉద్దేశమని ఆప్ సీనియర్‌నేత అతిశీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## హర్యానాలో బస్సు దగ్ధం..పదిమంది మృతి

**ఛండీఘడ్, మే 18:** హర్యానాలో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. నూహ్ ప్రాంతం వద్ద కుండ్లీ మనేసర్ పల్వాల్‌ఎక్స్‌ప్రెస్‌వేపై ఓబస్సుకు మంటలు అంటుకున్నాయి. ప్రమాదం సమయంలో బస్సులో 64మంది ఉన్నారు. వారంతా బృందావనంలో శ్రీకృష్ణుడిని దర్శించుకుని తిరిగి వస్తున్నారు. ఇంతలో ప్రమాదం జరిగి 8నుంచి 10 మందివరకూ చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. క్షతగాత్రులను నూహ్‌మెడికల్‌కళాశాల ఆసుపత్రికి తరలించారు. బస్సులో మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగింది. గాయపడ్డ వారిలో వృద్ధులు మహిళలు పిల్లలున్నారు. ప్రమాద స్థలం బీతావహంగా మారిందని నుహ్ ఎమ్మెల్యే ఆఫ్తాబ్ అహ్మద్ తెలిపారు. బస్సుకు మంటలు ఎలా అంటుకున్నాయో తెలియదు. బస్సులో మొత్తం 64 మంది ఉన్నామని పదిమందివరకూ చనిపోయారని, అనేకమంది గాయ పడ్డారని బాధితులు తెలిపారు. ప్రమాదంజరిగిన తర్వాత బస్సు డ్రైవర్ ఘటనాస్థలంనుంచి పారిపోయాడని బాధితులు ఫిర్యాదులుచేసారు.

## తైవాన్ పార్లమెంట్‌లో ఎంపిల కొట్లాట!





**తైపీ, మే 18:** పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య పరస్పర విమర్శలు.. ప్రభుత్వ తీరును నిరసిస్తూ విపక్షాల ఆందోళనలు తరచూ చూస్తునే ఉంటాం. ఇక సభ్యుల మధ్య వాగ్వాదం కూడా సరేసరి. అయితే అదంతా మర్యాదపూర్వకంగా ఉండాలి. అంతేగానీ, చట్టసభల హుందాను పెంచాల్సిన ప్రజాప్రతినిధులే విచక్షణ మరిచి ప్రవర్తిస్తే..! తైవాన్ పార్లమెంట్‌లో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఓ బిల్లుపై చర్చ సందర్భంగా ఎంపిలు పరస్పర దాడికి దిగారు. ఎత్తిపడేసి.. చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. పార్లమెంట్‌లో సంస్కరణలకు సంబంధించి శుక్రవారం సభలో ఓ బిల్లును ప్రతిపాదించారు. ఈ సందర్భంగా విపక్షాలు కొన్ని డిమాండ్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించేందుకు ఎంపిలకు మరింత ఎక్కువ అధికారాలు ఉండాలని పట్టుబట్టాయి. పార్లమెంటులో తప్పుడు ప్రకటనలు ఇచ్చే సభ్యులపై నేరాభియోగాలు మోపేలా బిల్లులో ప్రతిపాదనలు చేయడాన్ని వ్యతిరేకించాయి. ఈ బిల్లు ఓటింగ్‌కు రావడానికి ముందే ప్రజాప్రతినిధుల ఛాంబర్‌లో సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.

ఆ తర్వాత పార్లమెంట్‌లో దీనిపై చర్చ జరుపుతుండగా సభ్యులు మరోసారి గొడవకు దిగారు. అది కాస్త తీవ్రమై ఎంపిలు ఒకరినొకరు తోసుకున్నారు. కొందరు టేబుళ్ల పైనుంచి దూకి స్పీకర్ సీటు వద్ద వెళ్లి చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. మరికొందరు తోటి సభ్యులను ఎత్తిపడేసి ముష్టిఘాతాలకు పాల్పడ్డారు. ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఉండాలని ఓ సభ్యుడు దస్త్రాలను దొంగలించి సభ నుంచి బయటకు పరిగెత్తారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు తైవాన్ మీడియాలో ప్రసారమయ్యాయి. ప్రస్తుతం ఈ విడియోలు వైరల్‌గా మారాయి.

మరికొద్ది రోజుల్లో తైవాన్‌లో నూతన అధ్యక్షుడి ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనున్న వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ యేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందిన లాయ్‌చింగ్‌తే అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. సోమవారం (మే 20) ఆయన పదవీబాధ్యతలు చేపట్టనున్నారు.

19-5p-6exHMNWJQE.qxd:19-5p-6exHMNWJQE.qxd 01/01/01 7:21 AM Page 1





పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉన్నత స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రేడ్-1 గ్రంథాలయంలో జ్ఞాపికలు బహూకరిస్తున్న ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

## విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత స్థానాలకు: ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

**జగ్గయ్యపేట, మే 18,ప్రభాతవార్త :**మంచి భవిష్యత్తును సాధించుకునేందుకు పదవ తరగతి అనంతరం విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా క్రమశిక్షణతో చదవటం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని గ్రేడ్-1 గ్రంథాలయంలో శనివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉన్నత స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి జ్ఞాపికలు బహూకరించారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మణరావు ప్రసంగిస్తూ పదవ తరగతి పూర్తయిన తర్వాత అభిరుచికి తగిన రీతిలో ఎలాంటి కోర్సులో చేరాలి, మంచి ఉద్యోగాలు సాధించాలంటే అవకాశాలను ఎలా దక్కించుకోవాలి అనే విషయాలపై ప్రసంగించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో వత్సవాయి ఎంఇఓ ఎల్ నాగరాజు, గ్రంథాలయాధికారిణి ఆలేటి ప్రభ, యుటిఎఫ్ నాయకులు ఎం కృష్ణయ్య, జె సుధానంద్, షేక్ హుస్సేన్, జి పల్లవి, జి ముక్తేశ్వరరావు, అల్లిక నరసింహారావు, జి ప్రవీణ్, మణిమాల రమణ, వి సుందరరావు, ఎస్ విద్యాసాగర్, దోసపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రంథాలయ వేసవి శిక్షణా తరగతులను రెండవ రోజు శనివారం గ్రంథాలయాధికారిణి ఆలేటి ప్రభ ఆధ్వర్యంలో పుస్తక పఠనం, కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు విద్యార్థులతో చదివించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్‌బాబు ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్‌లపై శిక్షణ ఇచ్చారు. జనరల్ నాలెడ్జి ప్రశ్నలను రేణుక విద్యార్థులతో వల్లెవేయించారు. ఎంఎల్‌సి లక్ష్మణరావు గ్రూపు-2కు సంబంధించిన ఆంధ్రుల సామాజిక సాంస్కృతిక చరిత్రకు సంబంధించి పది పుస్తకాలను గ్రంథాలయానికి బహూకరించినట్లు ఆలేటి ప్రభ కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో మరో ప్రీలాంచ్ మోసం..

## తక్కువ ధరకు ప్లాట్ల పేరిట అమాయకులకు రూ.100 కోట్ల టోకరా

### భారతీ బిల్డర్స్ ఛైర్మన్, ఎండి, సిఇఒ అరెస్టు



నాగరాజు,



నరసింహారావు,



శివరామకృష్ణ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:**హైదరాబాద్‌లో ప్రీలాంచ్ మోసాలు ఆగడం లేదు. ఇప్పటికే అనేకచోట్ల ఈ తరహా గోల్‌మాల్ వ్యవహారాలు వెలుగుచూసిన తరుణంలో వీటి విషయంలో జాగ్రత్తగా వుండాలని పోలీసులు పదే పదే హెచ్చరిస్తున్నా అమాయకులు మళ్లీ మళ్లీ నిండా మునుగుతూనే వున్నారు. ఇలాంటి ఘటనే శివార్లలోని కొంపల్లిలో జరిగింది. భారతి బిల్డర్స్ అనే సంస్థ తనకున్న 6.23 గుంటల స్థలంలో అపార్ట్‌మెంట్లు కట్టాలని నిర్ణయించి ప్రీలాంచ్ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించి 350 మందికి పైగా అమాయకులను ముంచేసి వంద కోట్ల రూపాయలను వసూలు చేసి బిచాణా ఎత్తేసింది. దీనిపై బాధితులు సైబరాబాద్ ఆర్థిక నేరాల వి భాగానికి ఫిర్యాదు చేయడంతో ముగ్గురు నేరగాళ్లు కటకటాల పాలయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం డిసిపి కె.ప్రసాద్ శని వారం మీడియాకు వెల్లడించారు.

హైదరాబాద్‌కు చెందిన దూపాటి నాగరాజు, మల్పూరి శివరామ కృష్ణలు 2021లో భారతి బిల్డర్స్ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించారు. ఈ క్రమంలో ఈ కంపెనీకి నాగరాజు ఛైర్మన్‌గానూ శివరామకృష్ణ ఎండిగానూ వున్నారు. వీరికి సహాయకుడుగా తొడ్డకుల నరసింహా రావు అలియాస్ పొన్నారి కంపెనీ సిఈఓగా వున్నాడు. ఈ కంపెనీకి కొంపల్లిలో 6.23 గుంటల స్థలం వుంది. ఈ స్థలంలో భారీ అపార్ట్‌మెంట్లు కట్టాలని ముగ్గురు పథకం పన్నారు. అనంతరం 2021లోనే మాదాపూర్‌లో భారతి బిల్డర్స్ పేరిట ఓ కార్యాలయం ప్రారంభించి కొంపల్లిలో భారతి లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్ పేరిట బహుళ అంతస్తుల భవనం నిర్మిస్తున్నామని మీడియాలో ప్రకటనలు ఇచ్చి భారీగా ప్రచారం చేశారు. ఈ ప్రచారాన్ని నమ్మిన 350 మంది వరకు అమాయకులు 40 లక్షల రూపాయల ను ంచి 60 లక్షల రూపాయల వరకు సదరు కంపెనీకి చెల్లించారు. అయితే మధ్యన రెండేళ్ల పాటు కరోనా రావడంతో వ్యాపారం కొంత మందగించి ఆ తరువాత మళ్లీ పుంజుకుంది. తమకు ముందుగానే మొత్తం డబ్బులు చెల్లించే వారికి రాయితీ ఇస్తామని సదరు కంపెనీ ప్రకటించింది. చదరపు అడుగు స్థలం 3500 రూపాయలకే ఇ స్తామని, ఇందులో కూడా ముందుగా వచ్చే వారికి, మొత్తం సొమ్ము చెల్లించే వారికి రాయితీ ఇస్తామని ప్రకటించారు. నిబంధనల మేరకు 2023 డిసెంబర్ నాటికే భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్ పూర్తి కావాల్సి వుండగా ఇప్పటి వరకు ఎలాంటి పనులు మొదలు పెట్టలేదు. దీంతో బాధితులు మాదాపూర్‌లోని కంపెనీ వద్దకు వచ్చి వాకబు చేయగా అక్కడి ఉద్యోగులు పత్తా లేకుండా పోగా ఛైర్మన్, ఎండి, సిఈఓ కనిపించకుండా పోయారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఈ తరహా గోల్‌మాల్ కేసులను విచారించేందుకు సైబరాబాద్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్థిక నేరాల విభాగం ఈ కేసును దర్యాప్తు చేబట్టగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. భారతి బిల్డర్స్‌కు కొంపల్లిలో గల 6.23 గుంటల స్థలాన్ని ఆ కంపెనీ ఎండి నాగరాజు, ఎండి శివరామకృష్ణలు మరో బడా బిల్డర్ ఆహుజాకు వంద కోట్ల రూపాయలకు అమ్మేశారు. ఇదే సమయంలో కేవలం 20 నుంచి 25 ఫ్లాట్లు మాత్రమే నిర్మించే వీలున్న ఈ స్థలంలో 350 మంది వద్ద నుంచి 100 కోట్ల రూపాయ ల వరకు వసూలు చేయడంతో పాటు మూడేళ్ల నుంచి ఎలాంటి పనులు మొదలు పెట్టలేదు. దీంతో భారతి బిల్డర్స్ అధినేత నాగరాజు, ఎండి శివరామకృష్ణ, సిఈఓ పొన్నారిలపై చీటింగ్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి ముగ్గురిని శనివారం నాడు అరెస్టు చేశారు. ముగ్గురుని రిమాండుకు తరలించారు.

కాగా ఈ తరహా ప్రీలాంచ్‌ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని డిసిపి ప్రసాద్ కోరారు. కాగా ఈ కేసులో బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. బాధితుల నుంచి మోసగాళ్లు కాజేసిన సొమ్ము ఎక్కడ దాచారనే దానిపై విచారించి వాటిని వెనక్కు రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని డిసిపి తెలిపారు.



దుర్గమ్మ ఆలయంలో క్యూలైన్ల తీరు పరిశీలిస్తున్న ఇఒ కెఎస్ రామారావు

## 24,25 తేదీల్లో ప్రవచనామృతం: ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, మే 15, ప్రభాతవార్త :** ఈనెల 24, 25 తేదీల్లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతాన్ని భక్తులు ఆస్వాదించాలనిన ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై ఆద్యాత్మిక ప్రసంగం వుంటుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రవచనామృతం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈఓ బుధవారం శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు సిబ్బందితోసమావేశమయ్యి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు కావాల్సిన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. భక్తులందరూ ఈకార్యక్రమంలో పాల్గొని దుర్గమ ఆశీస్సులందుకోవాలన్నారు.

**దుర్గమ్మ ఆలయంలో భక్తులరద్దీ:** దుర్గమ్మను ఆదివారం సందర్భంగా దర్శించుకోడానికి భక్తులు పెద్దఎత్తున వచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.

**ఆధ్యాత్మిక శోభలద్దిన నృత్యనీరాజనం:** దుర్గమ్మను ఆరాధిస్తూ నిత్యం జరిగే నృత్యనీరాజనంలో భాగంగా మధుర కూచిపూడి డాన్స్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన బి శైలజ నేతృత్వంలో కళాకారులు శనివారం అందించిన నృత్యరీతులు ఆధ్యాత్మిక శోభలద్దాయి.

గణేష పంచరత్నం, దేవదేవం భజే, ఈశా గణేశా, విన్నపాలు, జతిస్వరం, ముద్దుగారే యశోద, కొండలలో నెలకొన్న, గరుడ గమన, హిమగిరి తనయే, సుమరస వందిత, అలరులు కురియగ, వచ్చెను అలమేలు మంగ, అయిగిరి నందిని అంటూ సాగిన కీర్తనలకను గుణంగా దుర్గమ్మకు నృత్యనీరాజనమందించిన కళాకారుల ప్రతిభకు భక్తులు ఆసాంతం భక్తితన్మయత్వంలో మునిగిపోయారు.

# దేశంలో మోడీ వేవ్ కనిపిస్తోంది

## బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు



శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపికి 272 సీట్లు రాకపోతే బిజెపి అగ్రనేతలే మోడీని ప్రధానమంత్రి పదవి చేపట్టకుండా చేస్తారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిన్న ఉత్తర ప్రదేశ్‌లో చేసిన ప్రసంగం చూస్తే మోడీలో ఉన్న ఫ్రస్టేషన్ కనిపిస్తోందని విమర్శించారు. రామం మందిరం కూల్చే దమ్ము ఎవరికైనా ఉంటుందా? అని మాట్లాడుతున్నారు. అంటే ఓడిపోతున్నారు అని తెలిసే మళ్లీ విద్వేశాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. మరోవైపు దేశంలో మోడి వేవ్ కనిపిస్తోందని.... ఆ ప్రభావం తెలంగాణలో కూడా ఉన్నదని కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటింగ్ బిజెపికి షిఫ్ట్ అయింది. కావాలంటే కరీంనగర్ వచ్చి అడగండి అని సూచించారు. 2019లో పొన్నం ప్రభాకర్‌కు డిపాజిట్ రాలేదు. ఈసారి వెలిశాల రాజేందర్‌రావుకు కూడా డిపాజిట్ పోతుందని అన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులే బీజెపికి ఓటు వేయాలని చెప్పారు. నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని వినోద ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ సమావేశంలోనైనా మంచి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతుబంధు పథకం గురించి సమావేశంలో చర్చించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని ప్రధానితో సహా చాలా మంది స్వాగతించాలని తెలిపారు. పిఎం కిసాన్ పథకానికి స్పూర్తి ఇదే అని పేర్కొన్నారు. రోహిణి కార్తె సమయంలో రైతులు పెట్టుబడి కోసం తిరుగుతారని తెలిపారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పంట కోతల తర్వాత రైతుబంధు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న రైతు భరోసా ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు. రైతు భరోసా అమలు చేసి ఎకరాకు రూ.15వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరి పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇప్పటి వరకు అందించ లేదని చెప్పారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు సిపిఎం మద్దతు

### బిజెపిని ఓడించండి : తమ్మినేని పిలుపు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** త్వరలో జరుగబోతున్న నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి చెందిన శాసమండలి ఎన్నికలలో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని సిపిఐ(ఎం) నిర్ణయిం చిందని రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో లౌకికశక్తులు బలపడటానికి ఇండియా బ్లాక్‌కు ప్రస్తుతం కొనసాగుతున్నామని అందులో భాగంగా ప్రస్తుతం దేశంలో జరుగుతన్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్‌కు తెలంగాణలో మద్దతు ఇచ్చామమని ఆయన వివరించారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్ పనుల జాప్యం ఫలితం..

# బిహెచ్ఇఎల్‌కు టిఎస్‌జెన్కో రూ.460 కోట్లు జరిమానా

### ఫైన్ పేరుతో అదనపు వసూళ్లు సరికాదన్న నిర్మాణ సంస్థ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణపు పనుల్లో ఒప్పందాల గడువు దాటినా వాటిని పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నందున వాటి కాంట్రాక్టు సంస్థ, కేంద్ర ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్‌కు 460 కోట్ల రూపాయల మేర జరిమానా విధిస్తూ తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో నోటీసు జారీ చేసింది. ఇందులో యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పనుల్లో జాప్యానికి 344 కోట్ల రూపాయలు, భద్రాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణంలో చేసిన ఆలస్యానికి మరో 116 కోట్ల రూపాయలు జరిమానా కట్టాలని స్పష్టం చేసింది. కాంట్రాక్టు ఒప్పందాల సమయం లోపు వాటి నిర్మాణం పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నందున దీనిన విధించింది. బిహెచ్ఇఎల్‌కు చెల్లించాల్సిన బిల్లుల నుండి ఈ జరిమానా సొమ్మును నిలిపివేసింది. దీనిపై స్పందించిన బిహెచ్ఇఎల్ జన్కో సంస్థ బిల్లుల చెల్లింపులు నిలిపివేయడం తగదని, యాదాద్రి ప్లాంట్లు పనుల్లో జాప్యం వల్ల ఇప్పటికే తమ సంస్థకు నష్టం వస్తోందని జరిమానా పేరుతో అదనంగా వసూలు తగదని తాజాగా టిజి జెన్కోకు లేఖ రాసినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో ప్లాంటు నిర్మాణగడువును 2025 మార్చి 31 వరకూ పొడిగించాలని అందులో పేర్కొంది.

## డెడ్‌లైన్ హాలీవుడ్ మ్యాగజైన్‌లో దీపికా పదుకొనె స్టోరీ!



**ముంబయి, మే 18:** బాలీవుడ్‌నటి దీపికా పదుకొణె హిందీ సినిమాను విశ్వవ్యాప్తం చేసారు. మొట్ట మొదటిసారిగా ఒక బాలివుడ్‌నటి ప్రముఖ హాలీవుడ్ మ్యాగజైన్ జాబితాలో చోటు సాధించింది. ఇంటర్నేషనల్ డిస్రప్టర్స్ 2024 పేరిట డెడ్‌లైన్ హాలివుడ్ మ్యాగజైన్ రూపొందించిన జాబితాలో దీపికా పదుకొణే నిలిచింది. ఇండియన్ స్టార్‌పవర్‌ను విశ్వవ్యాప్తం చేసింది. దీపికాతోపాటే ప్రపంచ వ్యాప్తంగా ఇవా లాంగోరియా, ఉమా థుర్మాన్, లీ సంగ్ జిన్ వంటి ప్రముఖులు కూడా గ్లోబల్ వినోదరంగంలో ప్రముఖులుగా ఈ మ్యాగజైన్ జాబితాను రూపొందించింది. భారత్‌నుంచి అనూహ్యరీతిలో ఎదిగినసూపర్‌స్టార్ అని ఆ మ్యాగజైన్ కథనం ప్రచురించింది. బాక్సాఫీస్‌వద్ద గడచిన రెండేళ్లుగా ఆమె నటించినచిత్రాలు బ్లాక్ బస్టర్ అయ్యాయని, భారత్‌లోను, వివిధ గ్లోబల్ వేదికలపైనా ఆమె ప్రభావం పెరిగిందని వివరించింది. మ్యాగజైన్ స్టోరీపై దీపికా స్పందిస్తూ ఏ చిత్రానికైనా విజయం అనేది ముఖ్యమని, బాక్సాఫీస్ ముఖ్యమని అవార్డులు రావడంకూడా మరింత ప్రతిష్టాకరమని అన్నారు. 2007లో ఓంశాంతి ఓమ్ చిత్రంతో ఆమె బాలివుడ్‌రంగప్రవేశం చేసింది. ఆస్కార్స్, బాఫ్టాస్ వంటి అంతర్జాతీయ వేదికల్లోను పాల్గొంది. కేన్స్ ఫిలింఫెస్టివల్ జ్యూరీలో కొనసాగింది. టైమ్ మ్యాగజైన్ కవర్‌పేజీపై దీపిక ఫోటో ప్రచురించింది. ట్రిపుల్ ఎక్స్, గ్జాండర్‌కేజ్ రిటర్న్స్ అనే హాలీవుడ్ చిత్రంలోకూడా నటించింది. ఇపుడు సింగం ఎగైన్ చిత్రంలో నటిస్తోంది. రోహిత్‌శెట్టి చిత్రంలో లేడి సింగం పాత్రలో కనిపిస్తుంది. అజయ్‌దేవ్‌గన్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్, టైగర్‌ష్రాఫ్, అర్జున్‌కపూర్ వంటి స్టార్లతో నటించింది. ఇక టాలీవుడ్ నటుడు ప్రభాస్‌తో కలిసి కల్కి 2829ఎడి చిత్రంలోనూ నటించింది.

# రైల్వే, ఐటిలో ఉద్యోగాల పేరిట టోకరా

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** రైల్వేతోపాటు ఐటి శాఖలో గ్రూప్ సి తదితర విభాగాల్లో ఉద్యోగాలు ఇప్పి స్తానని నమ్మిస్తూ అమాయకులను ముంచుతున్న ఓ కేటుగాడిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎపిలోని తెనాలికి చెందిన సూర్యదేవర అనిల్‌కుమార్ (34) కొంత కాలంగా శివార్లలోని యా ప్రాల్‌లో ఉంటూ అమాయకులను రైల్వే, ఐటి శాఖలో ఉద్యోగాల పేరిట మోసం చేయసాగా డు. ఇతనిపై నంది కొట్కూరులో చీటింగ్ కేసు నమోదై విచారణలో వుంది. వాట్సాప్ గ్రూపులోని సెల్ నంబర్లను అనిల్‌కుమార్ సంపాదించి అందులో కొందరిని ఎంపిక చేసుకుని బోల్తా కొట్టిస్తూ రైల్వేలో టిటిఇ ఉద్యోగం పేరిట నమ్మిస్తూ లక్షలాది రూపాయలు దండుకుని, నకిలీ అపాయింట్ మెంట్ లెటర్లు ఇచ్చేవాడు. వీటిని నమ్మిన అనేక మంది మోసపోయారు. షేక్ హుస్సేన్ పాట్నాలో ఐటి అధికారి ఉద్యోగం కోసం పది లక్షల రూపాయలు ఇచ్చి మోస పోయాడు. అయితే అతనికి దక్షిణ మధ్య రైల్వేలో టిటిఇ ఉద్యోగం పేరిట నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ఇచ్చిన అనిల్‌కుమార్ అనంతరం ఉడాయించాడు.


అనిల్ కుమార్ సహచరుడు నవీన్‌కుమార్ కలిసి రాజేష్ అనే నిరుద్యోగికి సాఫ్ట్‌వేర్ కంపెనీని తక్కువ ధరకు కొనిపిస్తామని నమ్మించి రూ. 85 వసూ లు చేశారు. కాగా వీరి ఆగడాలపై నిఘా వుంచిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇందులో అనిల్‌కుమార్‌ను శుక్రవారం సాయంత్రం సికిందరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద పట్టుకుని గోపాలపురం పోలీసులకు అప్పగించారు. నవీన్‌కుమార్ కోసం గాలిస్తున్నారు.

## కిర్గిజ్‌స్థాన్ వర్సిటీ హాస్టళ్లలో మూకదాడులు

**బిష్కెక్ (కిర్గిజ్‌స్థాన్), మే 18:** కిర్గిజ్‌స్థాన్ దేశంలోని భారతీయ విద్యార్థులను కేంద్రం అప్రతమత్తం చేసింది. రాజధాని నగరం బిష్కెక్‌లో విదేశీ విద్యార్థులను లక్ష్యంగాచేసుకుని మూక హింస చెలరేగడంతో ఎవరు బయటకు రావొద్దని సూచించింది. ఈ మేరకు అక్కడి మన దేశ రాయబార కార్యాలయం ఎక్స్‌వేదికగా పోస్టు పెట్టింది. మన విద్యార్థులు గురించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నామని, ప్రస్తుతానికి పరిస్థితిప్రశాంతంగానే ఉన్నప్పటికీ విద్యార్థులు బయటకు రావద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఎంబసీని సంప్రదించాలని సూచించింది.

## ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి పేరిట ఎమ్మెల్యేకు రూ.3.60 లక్షల టోకరా

### సైబర్‌క్రైం పోలీసులకు చిక్కిన ఘరానా చీటర్ బాలాజీనాయుడు



**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** అతగాడి పేరు తోట బాలాజి నాయుడు అలియాస్ మల్లారెడ్డి ఊరఫ్ దాసరి అనిల్ కుమార్ (50). నివాసం ఎపిలోని తెనాలి. రామగుండం ఎన్టీపిసిలో ఎఈగా పనిచేస్తుండగా 2008లో ఎంఎల్ఎ పిఎ వద్ద లంచం తీసుకుంటూ సిబిఐకి చిక్కి ఉద్యోగం నుంచి సస్పెండ్ అయ్యాడు. ఆ తరువాత కొంతకాలం ఎపిలోని సింహాద్రి పవర్ ప్లాంట్‌లో తిరిగి ఉద్యోగంలో చేరినా పాత కేసు బలంగా వుండడంతో కేంద్రం ఉద్యోగం నుంచి తొలగించింది. దీని తరువాత బాలాజి నాయుడు మోసాలకు తెరలేపాడు. తనను తాను ఆర్థిక శాఖలో అదనపు కార్యదర్శిగానూ ఉప కార్యదర్శిగానూ చెప్పుకుంటూ ఎంఎల్ఎలు, ఎంపిలకు ఫోన్‌లు చేస్తూ సిఎం పేషీ కొత్తగా రుణాల పథకాలు అమలు చేస్తోందని నమ్మిస్తాడు. ఇందుకుగానూ మీరు వంద మంది వరకు లబ్దిదారులను ఎంపిక చేసుకోవచ్చుని ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల వరకు తక్కువ వడ్డీ కింద రుణాలు వస్తాయని నమ్మిస్తాడు. ఇందుకుగానూ ఫీజు కింద ఒక్కో అభ్యర్థి పేరిట రెండు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు ముందుగా ఇవ్వాలని కోరు తూ ఎంఎల్ఎలు, ఎంపిల నుంచి లక్షలాది రూపాయలు ఫోన్ ద్వారా వసూలు చేసుకుని ఆనక బిచాణా ఎత్తేస్తాడు. ఇలా ఇతను ఇప్పటి వరకు ఎపి, తెలంగాణలో 37 సార్లు మోసాలకు పాల్పడ్డాడు. ఇతను అలవా టు పడ్డ నేరగాడుగా మారాడు. ఇక తాజాగా తెలంగాణకు చెందిన ఓ ఎంఎల్ఎను ఆర్థిక శాఖ అద నపు కార్యదర్శి పేరిట ఇదే తరహాలో సిఎం రుణ పథకం కింద బోల్తా కొట్టించి మూడు లక్షల 60 వేల రూపాయలను వసూలు చేసి ఫోన్‌ను స్విచాఫ్ చేశాడు. దీనిపై బాధిత ఎంఎల్ఎ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేయగా ఈ గోల్‌మాల్‌కు పాల్పడింది బాలాజి నాయుడుగా తేలింది. నిందితుడిని శనివారం నాడు సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు.

## రేపు ఇ సెట్-2024 ఫలితాలు

### పరీక్షకు 96 శాతం హాజరైన విద్యార్థులు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్-2024 ఫలితాలను రేపు(సోమవారం) విడుదల చేయనున్నారు. ఇంజనీరింగ్‌లోని .. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, ఈఈఈ, సివిల్, ఎంఈసీ, సీహెచ్ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలను తీసుకోనున్నారు. ఈ నెల 6న ఈసెట్-2024 పరీక్షను ఉస్మానియా యూనిర్సిటీ నిర్వహించిన విషయం తెలిసిందే.

ఈ సెట్ ఫలితాలను సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ నెల 6న నిర్వహించిన ఈ సెట్-2024 పరీక్షకి 96.12 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసెట్-2024 పరీక్షను ఇటు తెలంగాణతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 96.12 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

పరీక్ష నిర్వహణ కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 99 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో 92 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. వాటిలో 22,272 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 21,513 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 96.58 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. వాటిలో 2000 మంది దరఖాస్తు చేసుకుంటే .. అందులో 1817 మంది పరీక్షకు హాజరయ్యారు. ఏపీలో 90.85 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు.

రెండు రాష్ట్రాల్లో కలిపి 99 కేంద్రాల ను ఏర్పాటు చేయగా.. మొత్తం 24,272 మంది దరఖాస్తు చేసుకుంటే .. వారిలో 23,330 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

19-5P7exHMNWJQE.qxd:19-5P7exHMNWJQE.qxd 01/01/01 7:20 AM Page 1



# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తున్న మోడీ

## అయోధ్య రామాలయం గేట్లను తెరిపించింది రాజీవ్‌గాంధీయే

### కాంగ్రెస్ మత సామరస్యానికి ప్రతీక

### ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన స్థాయిని మరిచి యథేచ్ఛగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తు మత విశ్వాసాలను రెచ్చగొడుతున్నాడని ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే అయోధ్యలో రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారని ప్రచారంచేయడం దారుణమని ఆయన అన్నారు. మోడీ ఆయన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని జీవన్‌రెడ్డి సలహా ఇచ్చారు. అసలు బుల్డోజర్ సంస్కృతిని తెరపైకి తెచ్చిందే బీజెపి అని ఆయన గుర్తుచేశారు. వాస్తవానికి రామాలయం గేట్లు తెరిచిందే 1986లో రాజీవ్ గాంధీ అని చరిత్రను జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు. కోర్టు తీర్పు అనుసరించి హిందు మనోభావాలను గౌరవించి అయోధ్య గేట్లు తెరిచినప్పుడు ఈ మోడీ ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. బి బహదూర్ సింగ్ ఆనాడు ముఖ్యమంత్రిగా ఉండేవాడని ఆయన తెలిపారు. 1989లో శిలన్యాస్ చేసింది రాజీవ్‌గాంధీ, గుడి శంకుస్థానకు అనుమతి ఇచ్చింది రాజీవ్‌గాంధీ అని విశ్వహిందూ పరిషత్ అంటున్నదని జీవన్ తెలిపారు. కాంగ్రెస్ మతసామరస్యానికి ప్రతీక అని రెడ్డి అన్నారు. లౌకిక విలువలకు ప్రాణం పోసి ఏ దేశంలో కూడా లేనంత మతస్వేచ్ఛ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. 1989లో రాజీవ్‌గాంధీ అధికారంలోకి వచ్చి వుంటే అప్పడే రామాలయాన్ని నిర్మించేవారమని ఆయన అన్నారు. బిజెపి ఎన్నికల కోసం గుడిని వాడుకొంటున్నది అని అన్నారు.

దేశంలో ధార్మిక చింతన పెంపొందించింది రాజీవ్‌గాంధీ అని అన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే రామాయణ భారతం సీరియల్ ప్రసారం చేసి సాంస్కృతిక వికాసంకు తోడ్పాటు అందించారు. బిజెపి మోడీ వచ్చాకే రామమందిరం అంకుర్పాణ జరిగినట్లు ప్రచారం చేస్తున్నారని కానీ ప్రధానిగా రాజీవ్‌గాంధీ హోం మంత్రిగాభూటాసింగ్ ఈ ఆలయ నిర్మాణా నికి శిలాన్యాస్ చేశారని ఆయన చరిత్రను తెలి పారు. శ్రీరాముడు ప్రజాభిప్రాయానికి విలువ ఇచ్చిన ఆదర్శపాలకుడు అలాగే రాజీవ్‌గాంధీ అని ఆయన అన్నారు. 1989 ఆయన ఉపన్యాసాలువింటే రాముడి ఆలోచన విధానం అనుసరించి ఆయన పాలనసాగిందని అర్థం అవుతుందని ఆయన అన్నారు. హిందు మనోభావాలను గౌరవించేది రాజీవ్ కుటుంబం అని దీనికి సుబ్రమణ్య స్వామి సాక్షి అని ఆయన అన్నారు.



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి

# ప్రేమ పేరుతో యువకుడిని మోసం చేసిన యువతి

### 16 లక్షలు తీసుకొని ఆస్ట్రేలియా పరార్

### మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్య



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** ప్రేమ, పెళ్లి పేరుతో యువకుడిని మోసం చేసి, 16 లక్షలతో ఆస్ట్రేలియా ఉడాయించిన యువతి ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. యువతిపై చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన యువకుడి తండ్రి మాదన మల్లయ్య వివరాల్లోకి వెలితే.. తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన మాధన నాగరాజు (27) అనే యువకుడు గత కొంతకాలంగా కమల ప్రియా సంద్యారాణీ అనే యువతితో వైజాగ్ ఇషా పౌండేషన్ లో కలిసి ఇద్దరు ప్రేమించుకున్నారు. కలిసిన 6 నెలల కాలంలో పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకున్నారు. విశాఖపట్నం జిల్లా గాజువాక నియోజకవర్గం లోని ఓ గ్రామానికి చెందిన కమల ప్రియా సంద్యారాణి అనే యువతి పెళ్లి చేసుకుంటా నంటూ దాదాపు 16 లక్షల రూపాయాల వరకు తన అకౌంట్లో వేయించుకుంది. యువకుడికి తెలియకుండానే అమ్మాయి ఆస్ట్రేలియావెళ్లడంతో మనస్థాపాం చెందిన యువకుడు పురుగుల మందు సేవించి హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నాడు. న్యాయం చేయాలని యువకుని తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. యువకుని తండ్రి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరక కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నామని ఎల్‌యండి ఎస్సై చేరాలు తెలిపారు.

# నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

### పరారీలో నలుగురు.. నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 18, ప్రభాతవార్త:** ఫేక్ సర్టిఫికెట్‌లు విక్రయిస్తున్న వారి ఆట కట్టించిన పోలీసులు. నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల తయారీ చేసి నిరుద్యోగ యువతి యువకులకు విక్రహిస్తున్న ముఠాను గుట్టు రట్టు చేసిన మహేశ్వరం ఎస్‌ఓటి, చైతన్యపురి పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నకిలీ డిగ్రీ పట్టా సర్టిఫికెట్లను తయారీ చేసి విక్రయిస్తున్న ప్రాంతంపై పోలీసులు దాడి నిర్వహించి 7 మంది ముఠాలో ముగ్గురు ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురు ముఠాసభ్యులు పరారీలో ఉన్నారు. మెహదీ పట్నంకి చెందిన మొహమ్మద్ అబ్రార్ (45), సయ్యద్ ఇన్సనెన్ మొహమ్మద్ (28), ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాంసింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నిందితుల నుండి మహాత్మాగాంధీ వారణాశి కాశీ విద్యాపీఠిక్ చెందిన నకిలీ విద్యాపత్రాలు, అంబేద్కర్ యూనివర్సిటీ బీహార్ కి చెందిన నకిలీ విద్యా పత్రాలు, 2 మొబైల్ ఫోన్స్, ఒక ల్యాప్ టాప్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలని వివిధ విశ్వవిద్యాలయాల నుండి ఈ నకిలీ డిగ్రీపత్రాలు తయారుచేసి విదేశాలకు వెళ్లే వారికి విక్రయిస్తు న్నారు. నకిలీ సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు వారికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఒక్కొక్క వ్యక్తి దగ్గర నుండి రూ.30 వేల నుండి రూ.40వేలు వసూలు చేస్తున్నారని, గత రెండు సంవత్స రాలుగా కన్సల్టెన్సీ ఏజెన్సీలకు విద్యా ధృవీకరణ పత్రాలను అందిస్తున్నారని పోలీసులు తెలిపారు. అదేవిధంగా కమిషన్ తీసుకుని మహమ్మద్ అబ్రార్ హుస్సేన్ ఈ చట్టంగాన్ని నడవుతున్నారని తెలిపారు. సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశామని





పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

పరారీలో ఉన్న వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

# పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

### కేయులో నాలుగు రోజులుగా ఆందోళన

### కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్పు చేయాలని డిమాండ్

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్సిటీలో పార్ట్‌టైమ్ అధ్యాపకులుగా పనిచేస్తున్న సమస్యలు పరిష్కరించాలని నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ముఖ్యంగా కేయూలో పనిచేస్తున్న 120 మంది పార్ట్‌టైమ్ అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజులుగా వర్సిటీ పార్ట్‌టైమ్ అధ్యాపకులు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తుంది. పార్ట్ టైమ్ అధ్యాపకులుగా పనిచేయడం వల్ల కేవలం 180 రోజులకు మాత్రమే వేతనాలు పొందుతున్నామని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై.రాంబాబు, నరేందర్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేయూలో మాత్రమే వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. అలాగే కేయూ వీసీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తీర వీసీ పదవీ ముగుస్తున్నా కూడా అయన దాటవేస్తూ కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్పు చేయలేమని తప్పించుకుంటున్నారని వారు ఆరోపించారు. అయితే ఈ విషయమై విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశంను సంప్రదిస్తే యూనివర్సిటీ నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారని తెలిపారు. నాలుగు రోజు లుగా ఆందోళన చేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులు ఒక్క రోజు రాత్రి రిజిస్ట్రార్ చాంబర్‌లో నిద్రించి నిరసన సైతం వ్యక్తం చేశారు.


**ఎమ్మెల్యే నాయిని హామీ**

పార్ట్‌టైమ్ అధ్యాపకుల ఆందోళన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మూడో రోజు శుక్రవారం రాత్రి కేయూకు వచ్చారు. వారి సమస్యలు తెలుసుకుని వెంటనే రిజిస్ట్రార్ మల్లారెడ్డిని పిలిపించారు. సమస్యను పరిష్కరిం చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఖచ్చితమైన హామీ ఇవ్వకపోవడం శనివారం వారు ఆందోళన చేశారు.

# తెలంగాణ ఎప్ సెట్-2024 ఫలితాల్లో నారాయణ విజయభేరి

### రెండు విభాగాల్లో 100లోపు 50 ర్యాంకులు నారాయణ విద్యార్థులవే

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన తెలంగాణ ఎప్ సెట్-2024 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సంచనాలు ఆవిష్కరించారు. తెలంగాణ ఎప్ సెట్‌లో స్టేట్ 4, 5, 7, 8, 12 వంటి అత్యుత్తమ ర్యాంకులను నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో స్టేట్ 4, 7, 8, 12, 19, 20, 22, 23, 25, 27, 37, 43, 45, 46, 50, 51, 54, 56, 58, 60, 61, 67, 79, 80, 82, 84, 86, 87, 89, 92, 95, మరియు టాప్ 100లోపు 34 ర్యాంకులు నారాయణ విద్యార్థులే చేజిక్కించు కున్నారు. అగ్రి, ఫార్మసీ విభాగంలో 5, 18, 19, 23, 28, 31, 35, 45, 47, 50, 63, 68, 71, 92, 95 మరియు 98 వంటి టాప్100లో 16 ర్యాంకులు నారాయణ విద్యార్థులే చేజిక్కించుకున్నారు. మొత్తంగా 10లోపు 4, 100లోపు 50, 500 లోపు 234, 1000 లోపు 454 ర్యాంకులు సాధించి విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఆశయాల సాధన ఒక్క నారాయణకు మాత్రమే సాధ్యమని మరోసారి నిరూపించామని నారాయణ విద్యా





సంస్థల మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ, డైరక్టర్ పి శరణి నారాయణ పేర్కొన్నారు. అలాగే ఇంజనీరింగ్ మరియు అగ్రి, ఫార్మసీ విభాగాలలో 100లోపు 50 ర్యాంకులు కేవలం నారాయణ విద్యా ప్రణాళిక ద్వారానే సాధించడం జరిగిందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ తప్ప మరి ఏ ఇతర విద్యాసంస్థ, ఈ స్థాయి ర్యాంకులు సాధించలేదని పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోల్చితే సీటు సాధించే ర్యాంకుల సంఖ్య అత్యధికంగా ఉండటం గమనించాల్సిన విషయమన్నారు. ఈ సంద ర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా కేవలం టాప్ ర్యాంకులను పరమావధిగా చేసుకొని రూపొందించిన నారా యణ విశిష్ట విద్యా ప్రణాళిక ద్వారానే ఈ ఘన విజయాలను సాధించగలిగామని తెలిపారు. అదేవిధంగా ఎప్ సెట్‌గా మారిన ఎంసెట్‌లోనూ నారాయణ విజయప్రస్థానం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంసెట్ ఫలితాల్లో టాప్ ర్యాంకులు సాధిస్తూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నామని మరియు పోటీ పరీక్షల్లో తమకు పోటీ అనేది లేకుండా నిరంతరంగా శ్రమిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. తమ రెగ్యులర్‌విద్యా ప్రణాళికలో ప్రతి వారం ఎన్-లెర్న్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఛాప్టర్ వైజ్ ప్రాక్టీస్ టెస్టులు మరియు ఆన్‌లైన్ మాక్ టెస్టులు నిర్వహించడం వల్లనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభా పాతవాలను ప్రదర్శించగలిగారని తెలిపారు. మరో డైరక్టర్ పి శరణి నారాయణ మాట్లాడుతూ ఇంతటి ఘన విజ యాలను సాధించగడానికి కారణాలను విశ్లేషిస్తూ ఇంటిగ్రేటెడ్ సిలబస్‌తో, ప్రణాళికను అనుసరించి రూపుదిద్దిన మైక్రోషెడ్యూల్, ఎక్స్‌పర్ట్స్ చే రూపొందించిన స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, రోజువారి టెస్టులు, వాటిపై సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకు పోయేలా ప్రతి విద్యార్థిని తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన వి ద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృం దానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలియజేశారు.

# 'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలి

### పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 18, ప్రభాతవార్త:** పీడిత ప్రజలకు చెందిన సహజ సంపదను కాజేందుకు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ, ప్రజాస్వామిక హక్కుల సంఘాల సమన్వయ సంస్థ(సిడిఆర్‌ఓ) సంయుక్త ఆధ్వర్యంలో దండకారణ్యంలో మారణహోమాన్ని ఆపివేయాలి-ఆపరేటర్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ పౌరహక్కులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఆదివాసీలపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలన్నారు. ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందకు 2005లో సల్వాజుడుం, 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్, 2017లో ఆపరేషన్ సమాధాన్ పేరిట దాడులు నిర్వహించారని, నేడు 2004లో ఆపరేషన్ ఖగార్ పేరుతో ఆదివాసీ ప్రజలపై ప్రభుత్వం యుద్ధ చేస్తోందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం చేస్తున్న ఈ దాడులు పూర్తిగా అప్రజాస్వామికం అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను ఉల్లంఘించి ఆదివాసీ ప్రజలపై దాడి చేస్తు వారు జీవించే క్కును కాలరాస్తున్నారని అన్నారు. ఛత్తీజ్‌గడ్‌లో జరుగుతున్నటువంటి ఆదివాసీల హత్యాకాండపై, మావోయిస్టులపై బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే న్యాయ విచారణజరిపించాలని డిమాండ్ చేశారు.



ప్రసంగిస్తున్న పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్

ఛత్తీజ్‌ఘడ్ ప్రభుత్వం శాంతిచర్చలకు అనువైన వాతావరణం కల్పిస్తూ చర్చలను కొనసాగించాలని, ఈ ప్రాంతంలో ఉన్న సాయుధ మిలట్రీ క్యాంపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల కార్యకర్త సోనిసోరి, ప్రొఫెసర్ మాడబూషి శ్రీధర్, తెలంగాణ అధికార భాషా సంఘం పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి, సుప్రసిద్ధ సాహితీవేత్త కె.శివా రెడ్డి, ప్రముఖ గాయ నీ విమలక్క, సామా జిక కార్యకర్త సజయ, సిపిఎం సెక్రటేరియట్ సభ్యుడు డిజి. నర్సింహారావు, సిడి ఆర్‌ఓ కోఆర్డినేటర్ క్రాంతి చైతన్య, ప్రొఫెసర్ గుంటిరవీందర్, పౌర హక్కుల సంఘం నేత చిట్టిబాబు, సిఎల్‌సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు, వీక్షణం ఎడి టర్ వేణుగోపాల్, విరసం నేత పాణి, చంద్ర శేఖర్, అమరుల బంధుమిత్రుల సంఘం ప్రతి నిధులు పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.





శనివారం హైదరాబాద్‌లో ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేస్తున్న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి తదితరులు

# ఎప్ సెట్ టాప్10లో ఏపి 5, తెలంగాణ 5

### ఇంజనీరింగ్‌లో 74 శాతం అర్హత

### అగ్రికల్చర్, ఫార్మసీలో 89 శాతం

### ఫలితాలను విడుదల చేసిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్(ఎప్ సెట్)-2024 ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు టాప్ ర్యాంకుల్లో నిలిచారు. ఇంజనీరింగ్‌తోపాటు.. అగ్రి కల్చర్, ఫార్మసీ కోర్సుల్లోనూ టాప్-2 ర్యాం కులను ఏపీ విద్యార్థులు సొంతం చేసుకోగా.. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ రెండింటిలోనూ మూడవ ర్యాంక్‌ను తెలంగాణ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. గత ఏడాదితో పోల్చితే ఇంజనీరింగ్‌లో అర్హత శాతం తగ్గగా.. అగ్రికల్చర్, ఫార్మసీలో అర్హతా శాతం పెరిగింది. ఇంజనీ రింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో టాప్-10లో ఐదుగురు ఏపీ విద్యార్థులుంటే.. మరో ఐదుగురు తెలంగాణ విద్యార్థులున్నారు. ఇంజనీరింగ్‌లో టాప్-10లో ఒక్కతే అమ్మాయి 10వ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. అగ్రికల్చర్, ఫార్మసీలో మొదటి ర్యాంకుతోపాటు 3, 10వ ర్యాంకులను అమ్మాయిలు సొంతం చేసుకున్నారు. జేఈఈ మెయిన్‌లో 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు కొందరు టాప్-10 ర్యాంకుల్లో ఉన్నారు. ఎప్ సెట్-2024 ఫలితాల్లో బాలుర కంటే బాలికలే అర్హత శాతంలో ముందున్నారు. ఇంజనీరింగ్‌లో బాలురు 74.38 శాతం అర్హత సాధిస్తే.. బాలికలు 75.85 శాతం అర్హత సాధించారు. ఇక అగ్రికల్చర్, ఫార్మసీలో బాలురు 88.25 శాతం అర్హత సాధించగా.. బాలికలు 90.18 శాతం అర్హత సాధించారు. తెలంగాణ ఎప్ సెట్-2024 ఫలితాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, ఎప్ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ మహమూద్, ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఎప్ సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్‌లో 74.98 శాతం.. అగ్రికల్చర్, ఫార్మసీలో 89.66 శాతం మంది అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో అర్హత శాతం గత ఏడాది కంటే 3 శాతం పెరిగింది. గత ఏడాది కన్నటే ఇంజనీరింగ్‌లో 4 శాతం తగ్గింది. అగ్రికల్చర్ ఫార్మసీలో గత ఏడాది 86.31 శాతం అర్హత సాధించగా..ఈ ఏడాది 89.66 శాతం అర్హత సాధించారు. ఇంజనీరింగ్‌లో గతేడాది 80.33 శాతం సాధించగా ఈ ఏడాది 74.98 శాతం అర్హత సాధించారు. ఎప్ సెట్-2024 ఫలితాలను కేవలం వారం రోజుల్లోనే విడుదల చేసిన ప్రతి ఒక్కరికీ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అభినందనలు తెలిపారు. ఎప్ సెట్-2024లో అర్హత సాధించిన వారందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. వారం రోజుల్లో ఎప్ సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తామన్నారు. ఈ ఏడాది ఏపీ వారికి అడ్మిషన్లకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఎప్ సెట్-2024 పరీక్షల్లో తెలంగాణలో 134 కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 31 కేంద్రాల్లో కలిపి 165 కేంద్రాల్లో ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వ హించినట్టు తెలిపారు. పరీక్షలను ఈ నెల 7 నుంచి 11 వరకు నిర్వహించారు. ఎప్ సెట్ ఇంజనీరింగ్‌కు 2,54,750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా..వారిలో 2,40,618 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 1,80,424 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 74.98 శాతం మంది అర్హత సాధించారు. అలాగే అగ్రికల్చర్, ఫార్మసీలో 1,00,432 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 91,633 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 82,163 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 89.66 శాతం మంది అర్హత సాధించారు.

**ఇంజనీరింగ్ టాప్-5 ర్యాంకులు**

| ర్యాంక్ పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|
| 1 సతివాడ జ్యోతిరాధిత్య | శ్రీకాకుళం | 155.63 |
| 2 గొల్ల లేఖ హర్ష | కర్నూల్ | 152.08 |
| 3 రిషీ శేఖర్ శుక్లా | సికింద్రాబాద్ | 150.66 |
| 4 బోగలపల్లి సందేష్ | హైదరాబాద్ | 149.59 |
| 5 మురాసని సాయి యశ్వంత్ | కర్నూల్ | 145.64 |

**అగ్రికల్చర్, ఫార్మసీ టాప్-5 ర్యాంకులు**

| ర్యాంక్ పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|
| 1 ఆలూర్ ప్రణీత | అన్నమయ్య | 146.44 |
| 2 నాగుడసరి రాధా కృష్ణ | విజయనగరం | 145.42 |
| 3 గడ్డం శ్రీహర్షిణి | వరంగల్ | 145.25 |
| 4 సోంపల్లి సాకేత్ రాఘవ్ | చిత్తూరు | 145.10 |
| 5 రేపాల సాయి వివేక్ | హైదరాబాద్ | 144.62 |

# ఇంజినీరింగ్‌లో స్టేట్ 1వ ర్యాంక్

# అగ్రి, ఫార్మాలో స్టేట్ 1వ ర్యాంక్

### ఎప్ సెట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి





**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన తెలంగాణ ఎప్ సెట్-2024 ఫలితాల్లో ఇంజనీరింగ్‌లోనూ, మెడికల్‌లోనూ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి ఎప్పటిలాగే రికార్డ్స్ క్రియేట్ చేసింది శ్రీచైతన్య. ఇంజనీరింగ్‌లో స్టేట్ 1వ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య, 2వ ర్యాంక్ గొల్ల లేఖ హర్షా, 6వ ర్యాక్ పుట్టి కుశల్ కుమార్, 10వ ర్యాంక్ ధనుకొండ శ్రీనిధి, అగ్రి, ఫార్మాలో 1వ ర్యాంకన ఆలూర్ ప్రణీత, 3వ ర్యాంక్ గడ్డం శ్రీవర్షిణి, 6వ ర్యాంక్ మహమ్మద్ అజాన్ సాద్, 7వ ర్యాంక్ వడ్డపూడి ముఖేష్ చౌదరి, 8వ ర్యాంక్ జెన్ని భార్గవ్ సుమంత్, 9వ ర్యాంక్ జయశెట్టి ఆదిత్య, 10వ ర్యాంక్ పూల దివ్యతేజ శ్రీచైతన్య విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.

ఇంజినీరింగ్‌లో స్టేట్ 1వ ర్యాంక్‌తోపాటు టాప్10లోపు 4 ర్యాంకులు, 100 లోపు 51 ర్యాంకులు, అగ్రి, మెడికల్‌లో స్టేట్ 1వ ర్యాంకుతోపాటు టాప్10లోపు 8 ర్యాంకులు, 100లోపు 59 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులు సాధించి అటు ఇంజనీరింగ్‌లోనూ, ఇటు అగ్రి, మెడికల్‌లోనైనా శ్రీచైతన్యకి పోటీ లేదని నిరూపించారు. ఈ టాప్ ర్యాంకులు సాధించిన వారిలో అత్యధిక విద్యార్థులు శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు కావడం విశేషం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక్కసారో, రెండు సార్లో కాదు.. ఏకంగా ఇంజనీరింగ్‌లో ఏడుసార్లు స్టేట్ 1వ ర్యాంకులు, అగ్రి, ఫార్మాసీలోనూ ఏడుసార్లు స్టేట్ 1వ ర్యాంకులు సాధించి విజయాన్ని ఆనవాయితీగా మార్చుకుని ర్యాంకుల సునామీ సృష్టించిన విద్యాసంస్థ శ్రీచైతన్యయేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ అత్యుత్తమ ఫలితాల వెనుక శ్రీచైతన్య సృష్టిం చిన అనితర సాధ్యమైన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ లు, ఇంటర్నల్ టెస్ట్ పేపర్లు, స్టూడెంట్ టీచర్ వన్ టు వన్ అడాప్షన్ సిస్టమ్‌తో తాము అంది స్తున్న రాజీలేని శిక్షణేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మ తెలిపారు. పోటీ పరీక్ష ఏదైనా, విధానాలు ఎలా మారినా నంబ ర్-1గా నిలిచేది తమ విద్యార్థులేనని రాబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్ మరియు నీట్‌లో కూడా తమ విజయ పరంపర ఇదే విధంగా కొనసాగి స్తామని ధీమా వ్యక్తం చేశారు. విజేతలను, వారి తల్లిదండ్రులను సుష్మ అభినందించారు.

19-5pg10.qxd:19-5pg10.qxd 01/01/01 6:21 AM Page 1



# భారత్, బంగ్లా టి-20 వార్మప్ మ్యాచ్

## ప్రతీ జట్టూ రెండుకు బదులు ఒకే ఆట

## 27 నుండి కెనడా, నేపాల్‌తో ప్రారంభం




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్‌లు మరో పన్నెండు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో దానికి ముందు వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్ల మధ్య వార్మప్ మ్యాచ్‌లను నిర్వహించనుంది. ఈ మేరకు దీనికి సంబంధిం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పూర్తి వార్మప్ మ్యాచ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ప్రతీ జట్టూ రెండేసి వార్మప్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. అయితే టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ప్రారంభానికి తక్కువ సమయం ఉండటం వల్ల 20 జట్లకుగాను ఒక్కో టీమ్ ఒక్కో వార్మప్ మ్యాచ్‌ను మాత్రమే ఆడేలా ప్లాన్ చేసింది. అయితే కెనడా, ఆఫ్ఘనిస్థాన్, స్కాట్లాండ్, పవువా న్యూ గినియా, నమీబియా తదితర జట్లు రెండేసి వార్మప్ మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ వార్మప్ మ్యాచ్‌లు ఈ నెల 27 నుండి జూన్ 1వ తేదీ వరకూ జరగనున్నాయి. ఇందులో టీమిండియా ఒక వార్మప్ మ్యాచ్ ఆడనుంది. జూన్ 1వ తేదీన న్యూయార్క్ వేదికగా టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సెన్ హావర్ పార్క్ మేకషిఫ్ట్ స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదిక కానుంది. 34 వేల సీటింగ్ కెపాసిటీ ఉన్న ఈ మైదానాన్ని లెజెండర్ స్ప్రింటల్ ఉసెన్ బోల్ట్ ప్రారంభించాడు. వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్‌లో ఈనెల 27న కెనడా-నేపాల్ మధ్య మ్యాచ్ ప్రారంభం కానుండగా, అదేరోజు ఒమన్-పవువా న్యూ గినియా, నమీబియా-ఉగండా మధ్య జరగనున్నాయి. 28న శ్రీలంక-నెద ర్లాండ్స్, బంగ్లాదేవ్, యూఎస్ఏ, ఆస్ట్రేలియా-నమీబియా, 29న ఆఫ్ఘనిస్థాన్-ఒమన్, 30న నేపాల్-యూఎస్ఏ, స్కాట్లాం డ్-ఉగాండా, నెదర్లాండ్స్- కెనడా, నమీబి యా-పవువా న్యూ గినియా, ఎ ా న ి ్ట ం డ ీ న ్ - ఆస్ట్రేలియా, 31నఐర్లాండ్-శ్రీలంక, స్కాట్లాం డ్-ఆఫ్ఘనిస్థాన్, జూన్1న భారత్- బంగ్లాదేశ్ మధ్య ఈవార్మప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా ఈ నెల 26వ తేదీన ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ ము గుస్తుండగా, దానికి దాదాపు వారం రోజుల లోపే ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈటోర్నీలో టీమిండి యా తొలి 3 లీగ్ మ్యాచ్‌లను న్యూయార్క్ వేదికగా ఆడాల్సి ఉంది. ఈ మేరకే ప్రయాణ కష్టాలు తగ్గించాలని న్యూయార్క్‌లో వార్మప్ మ్యాచ్ ప్లాన్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో న్యూయార్క్‌లో వార్మప్ మ్యాచ్ ను కూడా ఆడటం వల్ల టీమిండియాకు అక్కడి వాతావరణం, పిచ్ పరిస్థితులపై అవగాహన రానుంది. దీనికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రతినిధి స్పందిస్తూ వరల్డ్ కప్ షెడ్యూల్ చాలా తొందరగా ప్లాన్ చేశారన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 ఫైనల్, ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీకి మధ్య ఓపెనింగ్ మ్యాచ్‌కు కాస్త ఎక్కువ గ్యాప్ ఉండాల్సిందని అన్నారు. పాకిస్థాన్-ఇంగ్లాండ్ జట్లు ద్వైపాక్షిక సిరీస్ ముగించుకుని 24 గంటల లోపే టోర్నీకి సిద్ధమవుతున్నాయని చెప్పారు.



## థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీలో సెమీ ఫైనల్స్‌కు భారత్

**ఢిల్లీ:** థాయ్‌లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఇండియా డబుల్స్ షట్లర్లు అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో, సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సెమీ ఫైనల్ చేరుకున్నారు. యంగ్ స్టర్ మీరబా మైస్నమ్ క్వార్టర్ ఫైనల్లోనే ఇంటిదారి పట్టాడు. బ్యాంకాక్‌లో జరిగిన మెన్స్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్ సాత్విక్-చిరాగ్ 21-7, 21-14తో మలేషియాకు చెందిన జునైది ఆరిఫ్-రాయ్ కింగ్ యప్‌పై వరుస గేమ్స్‌లో విజయం సాధించారు. ఇక విమెన్స్ డబుల్స్ సెమీస్‌లో అశ్విని-తనీషా జంట 21-15, 21-23, 21-19తో సౌత్ కొరియాకు చెందిన ఆరో సీడ్ లీ యు లిమ్-షెన్ సెంగ్ చాన్‌పై మూడు గేమ్స్‌లో పోరాడి అద్భుత విజయం సాధించింది. అయితే మెన్స్ సింగిల్స్ క్వార్టర్స్‌లో ఇండియా యంగ్ షట్లర్ మీరబా లువాంగ్ మైస్నమ్ 12-21, 5-21తో థాయ్‌లాండ్‌కు చెందిన స్టార్ షట్లర్ నాలుగో సీడ్‌కు విటిడ్సాన్ చేతిలో వరుస గేముల్లో ఓడిపోయాడు.

## టీమిండియా కొత్త కోచ్ గౌతమ్!



**ఢిల్లీ:** టీమిండియాకు కొత్త హెచ్ కోచ్‌గా మాజీ ప్లేయర్ గౌతమ్ గంభీర్‌ను నియమించే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ 17వ సీజన్ ముగిసిన తర్వాత హెడ్ కోచ్ నియామకంపై గంభీర్‌తో చర్చించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వచ్చే నెల 1వ తేదీ నుండి నిర్వహించనున్న టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ తదుపరి ప్రస్తుత టీమిండియా హెచ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం ముగియనుంది. దీంతో రాహుల్ స్థానాన్ని గౌతమ్‌తో భర్తీ చేయాలని క్రికెట్ కంట్రోల్ బోర్డు భావిస్తోంది. కాగా ప్రస్తుతం ముగింపు దశకు చేరుకుంటున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మెంటార్‌గా వ్యవహరిస్తున్న గౌతమ్ జట్టును విజయపథంలో నడిపిస్తున్నాడు.

దీంతో టీమ్ ఇండియా హెడ్ కోచ్ బాధ్యతలు అప్పగించి అతడి అనుభవానిన వాడుకోవాలనే ఆలోచన క్రికెట్ బోర్డు చేస్తోంది. మరోపక్క రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం జూన్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవలే ఈ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. కోచ్ పదవికి 60 ఏళ్ల లోపు వయస్సు, కనీసం 30 టెస్టులు/ 50 వన్డేలు ఆడాల్సి ఉంది, లేదా టెస్టులు ఆడుతున్న జట్టుకు కనీసం రెండేళ్ల పాటు హెచ్ కోచ్‌గా వ్యవహించి ఉండాలి. లేదంటే ఐపీఎల్ జట్టు, ఇంటర్నేషనల్ లీగ్ జట్టు, ఫస్ట్ క్లాస్ టీమ్, నేషనల్ ఏ జుట్టు ఏదైనా ఒక దానికి కనీసం మూడేళ్ల పాటు హెచ్ కోచ్‌గా పనిచేసి ఉండాలని నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో పలువురు ఇప్పటికే పలువురు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నారు.

కాగా కొత్త కోచ్ పదవీ కాలం జూలై 1 నుండి 2027 డిసెంబరు 31 వరకూ కొనసాగనుంది. 2027లో జరిగే వన్డే ప్రపంచ కప్ టోర్నీ ముగిసే వరకూ ఈ పదవిలో ఉంటాడు. ఈ ఏడాది చివరిలో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్, ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025 కోసం భారత్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. అలాగే వచ్చే ఏడాది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు భారత్ పోటీలో ఉంది. ఈ కీలక సిరీస్‌లు ప్రధాన కోచ్ పర్యవేక్షించాల్సి ఉంటుంది.

## వచ్చే ఐపిఎల్ తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్య ఔట్



**ఢిల్లీ:** వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజను 18లో తొలి మ్యాచ్‌కు సంబంధించి ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్ హార్ధిక్ పాండ్య దూరం కానున్నాడు. ప్రస్తుత ఐపీఎల్-2024 టోర్నీ చివరి దశకు చేరుకుంటున్న తరుణంలో స్లో ఓవర్ రేట్ మెయింటెన్ చేసినందుకు గాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ అడ్వైజరీ కమిటీ షాక్ ఇచ్చింది. అతడికి భారీ జరిమానాతో పాటు, ఓ మ్యాచ్‌లో పాల్గొనకుండా నిషేధం విధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌కు, ముంబై ఇండియన్స్‌కు మధ్య జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా హార్ధిక్‌పై వేటు వేసింది. అతడికి 30 లక్ష రూపాయలు జరిమానా విధించడంతో పాటు, ఒక మ్యాచ్ ఆడకుండా నిషేధించింది. ఇదే సీజన్‌లో మూడోసారి హార్దిక్ పాండ్య ఈ తప్పిదం చేసిన కారణంగా నిషేధం విధించినట్లు కమిటీ వెల్లడించింది. ఈ మ్యాచ్‌లో కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించినందుకు హార్ధిక్‌పై 30 లక్షల రూపాయలు చొప్పున ఫైన్ విధిస్తూ, ఒక మ్యాచ్‌లో ఆడకుండా నిషేధిస్తున్నాం అని అడ్వైజరీ కమిటీ స్పష్టం చేసింది. అతడితో పాటు, ఇంపాక్ట్ ప్లేయర్ రోహిత్ శర్మతో కలిసి జట్టులోని ప్లేయర్లందరికీ 12లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత ఏది తక్కువైతే అది జరిమానా వేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ప్రస్తుత సీజన్‌లో ముంబై జర్నీ ముగిసింది. లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడిన ముంబై కేవలం 4 విజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. దీంతో 2025 సీజన్‌లోనే ముంబై ఇండియన్స్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బరిలోకి దిగుతుంది. నిషేధం కారణంగా ఇందులో ముంబై ఇండియన్స్ జట్టు ఆడే తొలి మ్యాచ్‌లో కెప్టెన్ హార్దిక్ ఆడే అవకాశాన్ని కోల్పోయాడు. కాగా ఈ ఇండియన్ ప్రీమియల్ లీగ్ 17వ సీజన్‌లోనే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ కూడా స్లో ఓవర్ రేట్ కారణంగా ఇప్పటికే ఒక మ్యాచ్ నిషేధం ఎదుర్కొన్నాడు.


## స్పెషల్ ట్రేడింగ్‌లో లాభాల్లో ముగిసిన సూచీలు..

**ముంబై, మే 18:** శనివారం సెలవు దినం అయినప్పటికీ, దేశీయ స్టాక్ మార్కెట్లలో రెండు సెషన్లలో ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ నిర్వహించబడింది. కొన్ని షరతులతో కొనసాగిన ట్రేడింగ్‌లో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ గరిష్టానికి చేరింది. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రెండో సెషన్ ట్రేడింగ్ ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచి 89 పాయింట్లు పెరిగి 74వేల పాయింట్ల మార్క్‌కు పైన స్థిరపడింది. ఇక మరో కీలక సూచి నిఫ్టీ 35.9 పాయింట్లు పెరిగి 22,502 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీబ్యాంకు సూచి 89 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 224 పాయింట్లు పెరుగుదలతో శనివారం స్పెషల్ లైవ్ ట్రేడింగ్ సెషన్ ముగించాయి. ఈ క్రమంలో ఎఫ్‌ఎంసిజి కంపెనీల షేర్లలో కోలాహలం కొనసాగడంతో మార్కెట్లను ముందుకు నడిపించాయి. ఎన్ఎస్ఇలో నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, హిందాల్కో, ఒఎన్‌జిసి, టిసిఎస్, గ్రాసిమ్ ఇండియా, ఎల్‌టి, బ్రిటానియా, ఎస్‌బిఐ, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, దివీస్ ల్యాబ్, భారతీఎయిర్‌టెల్, విప్రో, బజాజ్ ఆటో, బజాజ్ ఫిన్ సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా కంపెనీల షేర్లు తమ ప్రయాణాన్ని లాభాల్లో ముగించాయి. ఇదే క్రమంలో జెఎస్‌డబ్ల్యూ స్టీల్,



మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌టిఐఎమ్, మారుతి సుజుకి, ఐషర్ మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోల్ ఇండియా, కోటాక్‌మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాకన్స్యూమర్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## ఐసిఐసిఐ మాజీ చైర్మన్ నారాయణన్ వఘుల్ మృతి



**చెన్నై, మే 18:** ప్రఖ్యాత భారతీయ బ్యాంకర్, ఐసిఐసిఐ బ్యాంకు మాజీ చైర్మన్ నారాయణన్‌వఘుల్ (88 యేళ్లు) శనివారం చెన్నైలో కన్నుమూసినట్లు ఆయన కుటుంబ సభ్యులు ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు రోజుల క్రితం ఇంట్లో పడిపోవడంతో అపస్మారక స్థితిలోకి ఉన్న ఆయన్ను అపోలో ఆసుపత్రిలో చేర్చారు. అప్పటి నుంచి వెంటిలేటర్‌సపోర్ట్‌తో చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితి విషమించడంతో శనివారం మధ్యాహ్నం 12:38 గంటలకు ఆయన మృతి చెందారు. 88యేళ్ల వయసు కలిగిన వఘుల్‌కు భార్య, ఇద్దరు పిల్లలు న్నారు. ఐసిఐసిఐ బ్యాంకును స్థాపించడంలో నారాయణన్ ప్రసిద్ధి చెందారు. ఆయన ఈ బ్యాంక్‌కి 24యేళ్లపాటు చైర్మన్‌గా, సిఇఒగా సేవలందించారు. నారాయణన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మొదట కెరీర్‌ను ప్రారంభించారు. ఆతర్వాత 44యేళ్ల వయసులో 1981లో బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్‌గా నియమితులై పబ్లిక్ సెక్టార్ బ్యాంకుకి అతి పిన్న వయస్కుడైన చైర్మన్‌గా గుర్తింపుపొందాడు. 1984వరకు ఆయన అదే పదవిలో ఉన్నారు. నారాయణన్ వఘుల్ ప్రతిభ గురించి ప్రధాని రాజీవ్ గాంధీకి తెలియడంతో, ఆయన్ను 1985లో ఐసిఐసిఐ లిమిటెడ్‌లో చైర్మన్, సిఇఒగా తీసుకున్నారు. 2009వరకు అక్కడే ఉన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ అయిన ఐసిఐసిఐ సెక్యూరిటీస్‌ను స్థాపించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1991లో ఆర్థిక సరళీకరణ సమయంలో నారాయణన్ అనేక ఆర్థిక సమ్మేళనాలు ఉద్భవించేలా చేశారు. ఆయన 1991లో బిజినెస్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్నారు. నారాయణన్ భారతీయ బ్యాంకింగ్‌లో కొత్త శకానికి పునాది వేశారు. 2006లో ఎకనామిక్ టైమ్స్ ద్వారా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను అందుకున్నారు. వాణిజ్యం, పరిశ్రమలకు చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2009లోపద్మభూషణ్‌తో సత్కరించింది.

## వాణిజ్యం

## ఆర్‌బిఐని గడువు కోరిన 'హిందూజా'!



**ముంబై, మే 18:** అప్పులఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీ కంపెనీ రిలయన్స్ కేపిటల్ కొనుగోలుదారు హిందూజా గ్రూప్ కంపెనీ దక్కించుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడానికి మరింత సమయంలో పడుతోంది. వాస్తవానికి దీనిపై రిలయన్స్ కేపిటల్ అడ్మినిస్ట్రేటర్ ఆర్‌బిఐని సంప్రదించారు. హిందూజా గ్రూప్ కంపెనీకి ఆస్తులను బదలీ చేయడానికి 10 రోజుల సమయం కోరారు. వాస్తవానికి రిలయన్స్ కేపిటల్‌ఆస్తులను హిందూజా గ్రూప్ కంపెనీ ఏషియా ఎంటర్‌ప్రైజెస్‌కు బదలీ చేసేం దుకు గడువు పూర్తయింది. అయితే అనుకున్న దాని కంటే ప్రక్రియ ఆలస్యం అవడంతో ప్రస్తుతం రిలయన్స్ కేపిటల్ అడ్మినిస్ట్రేషన్ మే 27 వరకు ఆర్‌బిఐ నుంచి గడువు పొడిగింపును కోరింది. ఎన్‌సిఎల్‌టి ఆర్డర్‌ప్రకారం హిందూజా గ్రూప్‌కంపెనీ కోసం రిజల్యూషన్ ప్లాన్‌ను అమలు చేయడానికి గడువు మే 27గా ఉంది. ముంబై బెంచ్ ఫిబ్రవరి 27న రిజల్యూషన్ ప్లాన్‌ను ఆమోదిస్తూ, మే 27లోగా రిజల్యూషన్ ప్లాన్‌ను అమలు చేయాలని ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్‌ను ఆదేశించింది. ఈ డీల్ కింద రూ.9,650 కోట్ల పరిష్కార ప్రణాళికను ట్రిబ్యునల్ ఆమోదించిన విషయం విదితమే. ఇటీవల ఇండస్ ఇండ్ ప్రతినిధి మాట్లాడుతూ కొనుగోలును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. మే 27, 2024 నాటికి ఎన్‌సిఎల్‌టి గడువులోగా దీన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఐఆర్‌డిఎఐ ఆమోదం పొందిన 48గంటల్లో బిడ్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా డీల్‌ను పూర్తి చేస్తామని ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ చైర్మన్ అశోక్ హిందూజా గతంలో చెప్పారు.

## డబ్బు విత్‌డ్రా రూల్స్ మార్చిన ఇపిఎఫ్ఒ



**న్యూఢిల్లీ, మే 18:** ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యంలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా పిఎఫ్ చెల్లిస్తుంటారు. అయితే కొన్ని అత్యవసర, అనుకోని సమయాల్లో ఈ మొత్తాన్ని తిరిగి విత్‌డ్రా చేసుకునేందుకు వెసులుబాటు కల్పించబడుతుంది. దీనికి సంబంధించిన కీలక నిబంధనల్లో మార్పులు చేయబడ్డాయి. వాస్తవానికి పిఎఫ్ అనేది పదవీ విరమణ సమయంలో తీసుకునే మొత్తం. కానీ ప్రస్తుత కాలంలో చాలా మంది తమ అవసరాలకు అనుగుణంగా మధ్యలోనే పిఎఫ్ విత్‌డ్రా చేసేస్తున్నారు. ఈ క్రమంలో మానవ ప్రమేయం వల్ల అనేక సార్లు చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయి. దీనిని పరిష్కరించేందుకు ఇపిఎఫ్ఒ తాజాగా ఆటో సెటిల్‌మెంట్ పద్ధతిని ప్రవేశపెడుతోంది. ప్రజల పిఎఫ్ సొమ్ము విత్‌డ్రావల్ అభ్యర్థనలను సులభతరం చేసే ప్రక్రియను కొన్ని నెలల క్రితం ప్రారంభించగా ప్రస్తుతం అది అమల్లోకి వచ్చింది. ఎడ్యుకేషన్, వివాహం క్లెయిమ్‌ల కోసం రూల్ 68కె కింద ఆటోసెటిల్‌మెంట్ సౌకర్యం అందించబడింది. ఇదే క్రమంలో రూల్ 68బి కింద గృహ కొనుగోలుకు క్లెయిమ్‌లను ఆటోమేట్ చేసినట్లు ఇపిఎఫ్ఒ మే 13న విడుదల చేసిన సర్క్యులర్ ద్వారా తన సభ్యులకు వెల్లడించింది. అలాగే వైద్య చికిత్స కోసం పిఎఫ్ మొత్తాన్ని ముందస్తుగా పొందేందుకు రూల్ 68జె కింద ఇచ్చే మొత్తాన్ని ఏప్రిల్ 16, 2024న జారీ చేసిన సర్క్యులర్ ద్వారా పెంచారు. పైన పేర్కొన్న నాలుగు అవసరాలకు మానవ ప్రమేయం లేకుండా రూ.లక్ష వరకు సభ్యులు ఆటో-సెటిల్‌మెంట్ కింద డబ్బు విత్ డ్రా చేసుకునేందుకు అనుమతించబడ్డారు. పిఎఫ్ సభ్యులు రూల్ 68జె కింద అనారోగ్య చికిత్స కోసం ఇపిఎఫ్‌ఖాతా నుంచి కొంతభాగాన్ని ఉపసంహరించుకోవచ్చు. అలాగే తన కుటుంబసభ్యులు చికిత్సకోసం తీసుకునేందుకు అనుమతి ఉంటుంది. అలాగే రూల్68కె కింద పిఎఫ్ ఖాతాదారుడు తన కుమార్తె లేదా కుమారుడు, సోదరి లేదా సోదరుని వివాహానికి డబ్బువిత్‌డ్రా చేయవచ్చు. పిల్లల ఉన్నత విద్యకు కూడా దీని కింద పిఎఫ్ సొమ్ము ఉపసంహరణకు అనుమతి ఉంది. ఇక చివరిగా రూల్ 68బి కింద ఇంటి కొనుగోలు లేదా నిర్మాణం కోసం డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి అనుమతిస్తుంది. అలాగే ఇంటి రెనోవేషన్, మార్పులు చేర్పులకు కూడా పిఎఫ్ సొమ్మును అడ్వాన్స్ రూపంలో ఉపసంహరించుకోవచ్చు.

## శ్రీలంకలో ఫోన్‌పే సేవలు..



**ముంబై, మే 18:** భారత దేశంలో డిజిటల్ చెల్లింపుల విభాగంలో పురోగతి ప్రపంచ దేశాలను కూడా ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్ల మంది ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందిసునతన్న యుపిఐ వ్యవస్థ ఇతర దేశాలకు కూడా విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా శ్రీలంకలో భారత ఫిన్‌టెక్ దిగ్గజం ఫోన్‌పే తన సేవలను అందించడానికి రంగం సిద్ధం చేసుకుంది. దేశంలోని టాప్ యుపిఐ చెల్లింపు ఆటగాళ్లలో ఒకరుగా ఉన్న ఫోన్ పే ప్రస్తుతం తన సేవలను పొరుగున ఉన్న శ్రీలంకకు కూడా విస్తరిస్తోంది. ఈక్రమంలో భాగంగా ఫోన్‌పే లంకకు చెందిన లంకపే సంస్థతో బాగస్వామ్యం కుదుర్చుకుంది. దీంతో దేశీయ స్టార్టప్ కంపెనీ తన వ్యాపారాన్ని ద్వీపదేశంలోనూ ప్రారంభించింది. ఇకపై భారతీయ పర్యాటకులు శ్రీలంకను సందర్శించే టప్పుడు సులభంగా లంకపే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి చెల్లింపులు చేయవచ్చని కంపెనీ వెల్లడించింది. ఈ చెల్లింపు గందరగోళాల నుంచి ప్రజలకు సహాయం చేయడానికి ఫోన్ పే ఇప్పుడు డబ్బు బదలీని సులభతరం చేసింది. ఇక్కడ ఎవరైనా వ్యక్తి ఫోన్ పే యాప్ ద్వారా లంకపే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి, చెల్లింపు చేసినప్పుడు వారినుంచిమొత్తం డబ్బు భారతీయ కరెన్సీలో డెబిట్ చేయబడుతుంది. అలాగే ట్రాన్సాక్షన్ సమయంలోనే మారకం రేటు కూడా మీకు చూపబడుతుంది. ఇది భారతీయ ప్రయాణికులకు ఉపయుక్తంగా ఉంటుందని లంకపే సిఇఒ సన్నా డి సిల్వా సంతోషం వ్యక్తం చేశారు. భారత దేశంలో 2016లో ప్రవేశపెట్టబడిన ఫోన్ పే యాప్ ప్రస్తుతం 520 మిలియన్ల మంది వినియోగదారులను కలిగి ఉంది. అలాగే 38 మిలియన్ల మంది వ్యాపారులు ఉన్నారు. ఈ డిజిటల్ చెల్లింపు సంస్థ ద్వారా ప్రస్తుతం దాదాపు రోజుకు 230 మిలియన్ల లావాదేవీలు జరుగుతాయి.

## అమెజాన్ ఉద్యోగులకు ఎంతో కష్టం!



**వాషింగ్టన్, మే 18:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్‌లో కిందిస్థాయి ఉద్యోగులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఓ అధ్యయనం వెల్లడించింది. అమెజాన్ వేతనాలను గంటకు 15 డాలర్లకు పెంచిన ఐదు సంవత్సరాల తర్వాత, పరిశోధకులు చేసిన సర్వేలో సగంమంది వేర్‌హౌస్ వర్కర్లు తాము తిండికి, వసతికి కూడా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అమెరికాలో అమెజాన్ ఉద్యోగులు పరిస్థితి మెరుగుపడిందా, తిండితింటున్నారా, ఆకలితో ఉంటున్నారా, అదె, ఇతర చెల్లింపులు చేయగలుగుతున్నారా వంటి అంశాలతో వారి ఆర్థిక శ్రేయస్సుపై ఒక సర్వే నిర్వహించింది. ఇందులో 53 శాతం మంది తాము గడచిన మూడు నెలల్లో తిండికి కూడా కష్టాలు పడినట్లు నివేదించారు. ఇంది అద్దెలు, ఇతర చెల్లింపులకు అవస్థలు పడినట్లు 48శాతం మంది పేర్కొన్నారు. సియాటిల్‌కు చెందిన వాల్ మార్ట్ తర్వాత అమెరికాలో రెండవఅతిపెద్ద ప్రైవేట్ కంపెనీ అమెజాన్. యుఎస్ వేర్ హౌసింగ్‌పరిశ్రమ వర్క్ ఫోర్స్‌లో అమెజాన్ 29 శాతం వాటాను కలిగి ఉందని పరిశోధకుల అంచనా. అమెజాన్ వేర్‌హౌస్‌లలో పనిచేసే ఉద్యోగులను సోషల్ మీడియా ప్రకటనల ద్వారా 98 ప్రశ్నలతో కూడిన ఆన్‌లైన్ సర్వే చేసింది అధ్యయన బృందం. యుఎస్ వ్యాప్తంగా 42 రాష్ట్రాల్లోని మొత్తం 1,484 మందికార్మికుల నుంచి స్పందనలను క్రోడీకరించి నివేదికను విడుదల చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14